www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI

ఆదివారం | 5-5-2024 | Guntur | Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru | గుంటూరు సిటీ

తీరం.. పేకాట కేంద్రం

- పర్యాటకంగా అభివృద్ధిని మరిచారు
- మడ అడవులను చెరపట్టేసిన ఘనులు
- కాల్వల్లో పూడిక తియ్యలేని దద్దమ్మ ప్రభుత్వం
- రేపల్లె వారాహి విజయభేరి యాత్రలో పవన్‌కల్యాణ్



రేపల్లెలో పవన్ ర్యాలీ



రేపల్లె సభకు హాజరైన జన సందోహం



కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ..

సైకోను తరిమికొట్టాలి

: అనగాని సత్యప్రసాద్

రాష్ట్రంలో సైకో పాలనను తరిమి కొట్టాలని ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ తెలిపారు. ఒక్క ఛాన్స్ అంటే అధికారం ఇస్తే ఐదేళ్లలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారన్నారు. జగన్‌రెడ్డి పాలనలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. ప్రజలను రక్షించేందుకు, భావితరాల భవిష్యత్ కోసం కూటమి ఏర్పడిందన్నారు. మరోమారు జగన్ అధికారంలోకి వస్తే రాష్ట్రాన్నిసర్వనాశనం చేస్తారనే ఉద్దేశంతో ఓట్లు చీలకుండా ఎన్డీయేని అధికారంలోకి తీసుకువచ్చేందుకు పవన్‌కల్యాణ్ ముందుకు వచ్చారన్నారు. రైతులకు సాగునీరు అందించకపోగా గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. వర్షాలతో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించిన దాఖలాలు లేవన్నారు. ఇసుక, మట్టి, భూదందాలు, నాసిరకం మద్యంతో ప్రజలను దోచుకున్నారన్నారు. రాష్ట్రానికి గంజాయి హబ్‌గా మార్చేసిన ఘనత జగన్‌దేనన్నారు. సంక్షేమ పథకాల పేరుతో ప్రజలకు రూ.100 ఇచ్చి రూ.1000 దోచుకుతింటున్నారన్నారు.

రేపల్లె, మే 4: సుదూర సముద్ర తీరం.. ఆహ్లాదకరమైన వాతావరణం.. పర్యాటకంగా అభివృద్ధి చెయాల్సిన ప్రాంతం. కానీ వైసీపీ నాయకులు తీరాన్ని పేకాట క్లబ్‌లకు కేరాఫ్‌గా మార్చారు. పర్యాటకంగా అభివృద్ధి చేయడాన్ని జగన్ ప్రభుత్వం విస్మరించగా స్థానిక నాయకులు పేకాటకు కేంద్రంగా చేసేశారు. పేకాటను ఆదాయ వనరుగా మార్చుకున్నారు.. అని జనసేన అధినేత పవన్‌కల్యాణ్ ఆరోపించారు. వారాహి విజయభేరి యాత్రలో భాగంగా పవన్‌కల్యాణ్ శనివారం రేపల్లెలో పర్యటించారు. కూటమి లోక్ సభ, అసెంబ్లీ అభ్యర్థులు తెన్నేటి కృష్ణప్రసాద్, అనగాని సత్యప్రసాద్‌ల తరఫున ప్రచారం చేశారు. తొలుత శనివారం మధ్యాహ్నం హెలికాప్టర్‌లో వచ్చిన పవన్ కల్యాణ్‌కు టీడీపీ, జనసేన నేతలు ఘనంగా స్వాగతం పలికారు. వారాహి బస్సులోనే భోజనం చేసిన అనంతరం ఎన్టీఆర్ సర్కిల్ వరకు జరిగిన రోడ్ షోలో పాల్గొన్నారు. వేల సంఖ్యలో జనసైనికులు, టీడీపీ, బీజేపీ శ్రేణులు వెంట రాగా మహిళలు హారతుల మధ్య పవన్ రోడ్‌షో జరిగింది. పవన్ పర్యటనతో రేపల్లె వీధులు జనసంద్రాన్ని తలపించాయి. మార్గమధ్యలో తాగునీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని 13వవార్డు ప్రజలు, ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా విధులు నిర్వహిస్తున్నా జీతాలు లేవని అంగన్ వాడీలు పవన్‌కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లగా ప్రజా ప్రభుత్వంలో సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఎన్టీఆర్ సర్కిల్ లో జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఐదేళ్ల నుంచి సాగునీటి కాల్వల్లో కనీసం పూడిక తీయలేని దద్దమ్మ ప్రభుత్వం గా వైసీపీ నిలిచిందన్నారు. దీంతో లక్షల ఎకరాల్లో సాగు ప్రశ్నార్థకం మారినా పాలకులకు చీమకుట్టినట్లుగా కూడా లేదన్నారు. పాలకుల నిర్లక్ష్యం కారణంగా రేపల్లె పరిధిలోనే లక్షన్నర ఎకరాలు సాగుకు నోచుకోకుండా పోయాయన్నారు. నిజాంపట్నం పోర్టు అభివృద్ధి చేస్తే ఎంతోమందికి ఉపాధి దొరికేదని కానీ ప్రభుత్వం తాత్సారం చేసిందన్నారు. సూర్యలంక తీరంలో 95 చదరపు కిలోమీటర్ల పరిధిలో విస్తరించి రక్షణగా ఉన్న మడ అడవులపై కన్నేసిన వైసీపీ నేతలు వాటిని కూడా చెరపట్టేశారన్నారు. జగన్‌కు చెట్లు అంటే గిట్టదని పచ్చని చెట్లు నరికేయడం వీరికి అలవాటేనన్నారు. ఇసుక, మట్టిని దోచేయడంలో ఇక్కడి ప్రజాప్రతినిధులు అన్ని హద్దులను చెరిపేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

కూటమితోనే రాష్ట్రాభివృద్ధి : తెన్నేటి కృష్ణప్రసాద్

రాష్ట్రాభివృద్ధి జరగాలంటే టీడీపీ కూటమితోనే సాధ్యమని టీడీపీ బాపట్ల లోక్‌సభ అభ్యర్థి టి.కృష్ణప్రసాద్ తెలిపారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం ఎంతో నష్టపోయిందన్నారు. అభివృద్ధే ఊసే లేదన్నారు.పవన్ త్యాగం వృథా పోదని తెలిపారు. ప్రజలు కూటమిని గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.

ఆదర్శ నాయకుడితోనే బాగు : అంబటి రాయుడు

ఈ రాష్ట్రాన్ని బాగు చెయ్యాలంటే ఆదర్శనాయకుడు అవసరమని క్రికెటర్ అంబటి రాయుడు తెలిపారు. క్రికెట్‌లో ఎమ్మెస్ ధోనీకి ఉన్నంత క్రేజ్ ఏపీలో పవన్‌కల్యాణ్ ఉందన్నారు. మంది బలాన్ని పవన్‌కు రాజకీయబలంగా మార్చాలన్నారు. రియల్ హీరో పవన్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పంతాని మురళీధరరావు, రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త మత్తి భాస్కరరావు పాల్గొన్నారు.



గులకరాయికే పెద్ద డ్రామా.. మరి బాలుడ్ని తగలపెట్టారుగా..

చిన్న గులకరాయి పడితేనే పెద్ద డ్రామా చేశావే.. అలాంటిది ముక్కుపచ్చలారని బాలుడిపై పెట్రోలు పోసి అమానుషంగా తగలబెట్టారే.. అది తలచుకుంటేనే బాధేస్తోంది. వైసీపీ మూకల నుంచి అక్కను కాపాడుకునేందుకు యత్నించిన రేపల్లె ప్రాంతానికి చెందిన బాలుడు అమర్నాథ్ గౌడ్ బలయ్యాడు. నిండునూరేళ్లు బతకాల్సిన బిడ్డను చంపేశారు. దీనికి కారణం ఎవరు జగన్. లా అండ్ ఆర్డర్ వైఫల్యమే కదా. రేపల్లె రైల్వే స్టేషన్‌లో ఓ నిరుపేద మహిళపై అఘాయిత్యం జరిగినప్పుడు ఒకట్రెండు రేప్‌లు జరుగుతాయని హోంమంత్రి వనిత బాధ్యత లేకుండా మాట్లాడారు. అప్పుడే కఠిన చర్యలు తీసుకుని ఉంటే అమర్నాథ్‌గౌడ్ హత్య జరిగి ఉండేదా. బాలుడి ప్రాణానికి ఎంపీ రూ.10 లక్షలు ఖరీదు కట్టబోగా తల్లిదండ్రులు ఛీకొట్టారు. పోలీసులను తొత్తులుగా మార్చుకుని ఆ వ్యవస్థను నిర్వీర్యం చేయడం వల్లే నేరస్తులకు భయం లేకుండా పోయింది.



ఉద్యోగుల ఓటుతో.. బంతాట

- ఒక్కో జిల్లాలో ఒక్కో విధంగా..
- కలెక్టర్‌లు చెప్పేతేదీ ఒకటి.. ఆర్డర్ కాపీలో మరోటి
- ఏ తేదీన ఎక్కడికివెళ్లాలో తెలియని సందిగ్ధంలో ఉద్యోగులు
- ఇతర జిల్లాల ఉద్యోగ ఓటర్లకు మరింత అయోమయం
- మా ఓట్లు గల్లంతు చేసేందుకు కుట్రలు జరుగుతున్నాయంటూ ఆరోపణ

ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్ ఎక్కడ ఉంటుందో! చివరకు ఎక్కడికి చేరుతుందో? అంతా గందరగోళం. ఓటు వేయడానికి ఒక్కో జిల్లాలో ఒక్కో నిబంధన. కలెక్టర్‌లు చెప్పేది ఒకటైతే, ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగుల ఆర్డర్ కాపీలో ఉంది మరోటి. దేనిని అనుసరించాలో! తెలియని అయోమయం. ఎన్నికల సంఘం ఒకే నిబంధన ఎందుకు తీసుకురాలేకపోయింది? ఒకవేళ ఎన్నికల సంఘం కచ్చితమైన ఆదేశాలున్నా అధికారులే పొరపాటు పడ్డారా? లేక కావాలనే గందరగోళాన్ని సృష్టించారా? ఉద్యోగ సంఘాలు ఆరోపిస్తున్నట్టు వారి వ్యతిరేక ఓటును పడనివ్వకుండా చేసేందుకు ప్రభుత్వం కుట్ర పన్నిందా? దీనికి జిల్లా కేంద్రాల్లోని ఎన్నికల అధికారులు సహకరిస్తున్నారా? ఇవన్నీ ప్రస్తుతం ఎన్నికల విధులకు హాజరు కాబోయే ఉద్యోగులు వ్యక్తం చేస్తున్న సందేహాలు.



తెనాలి, గుంటూరు మే 4 (ఆంధ్రజ్యోతి): పోస్టల్ బ్యాలెట్‌లో గందరగోళం మధ్య తమ ఓటుకు భద్రత లేకుండా పోతుందని పోలింగ్ విధులకు హాజరయ్యే ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో పోస్టల్ బ్యాలెట్ ఓటు కోసం ఫారం-12ను పూర్తిచేసి పంపితే ఓటు పోస్టులో వచ్చేది. లేదా తనకు ఓటు ఉన్న నియోజకవర్గంలోని ఎన్నికల అధికారి దగ్గర తనకు వేసిన ఎన్నికల విధులకు సంబంధించిన ఆర్డర్ కాపీ, ఫారం - 12, ఓటర్, ఆధార్ కార్డు చూపి ఓటు వేసేవాళ్లు. కానీ ఇప్పుడు ఉద్యోగుల ఓటు విషయంలో ఒక్కో జిల్లాలో ఒక్కో విధంగా ఆదేశాలు అమలవుతుండటంతో ఉద్యోగులు అయోమయానికి గురవుతున్నారు. ఈ నెల 5న ఎన్నికల విధులకు వెళ్లే పీవోలు, ఏపీవోలకు శిక్షణా తరగతులు జరుగుతుండటంతో వారు తరగతులకు ఎక్కడ హాజరైతే అక్కడే వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని మొదట ఆదేశాలిచ్చారు. అయితే ఓపీఓలకు శిక్షణ ఉండదు కనుక వారికి అక్కడికి వెళ్లి ఓటు వేసే అవకాశం లేదు. దీంతో వారి ఓటు విషయంలో మరో గందగోళ పరిస్థితి ఏర్పడింది. ఇతర జిల్లాల్లో ఓటు ఉన్నవారి పరిస్థితి బంతాటగానే మిగిలింది. పోస్టల్ బ్యాలెట్ విషయంలో పల్నాడు, గుంటూరు జిల్లాల్లో ఒక విధానం ఉంటే, బాపట్ల జిల్లాలో మరో విధానం, ప్రకాశం జిల్లాలో ఇంకో పద్ధతి ఉంది. ఒక ఉద్యోగి పనిచేస్తున్న జిల్లా, ఓటు ఉన్న జిల్లా రెండూ ఒకటే ఉన్న ఉద్యోగులు వారి ఓటు ఆ జిల్లాలోని ఏ నియోజకవర్గంలో ఉంటే ఆ నియోజకవర్గంలోని ఫెసిలిటేషన్ సెంటర్‌లోనే 5న వెయ్యాలని సూచన. పల్నాడు, గుంటూరు జిల్లాల్లో పనిచేస్తూ, ఓటు ఇతర జిల్లాల్లో ఉంటే, వారు 6వ తేదీన హక్కును వినియోగించుకోవాలని సూచించారు. అయితే వారు ఫారం - 12ను ఏ రిటర్నింగ్ అధికారి దగ్గర పూర్తిచేసి ఇచ్చారో, అక్కడే ఓటు వెయ్యాలి. అంటే ఒక ఉద్యోగి చిలకలూరిపేటలో పనిచేస్తూ, నరసరావుపేటలో నివాసం ఉంటే, ఆ ఓటు ప్రకాశం జిల్లాలో ఉందనుకుంటే, అతను ఫారం 12ను చిలకలూరిపేటలో ఇస్తే అక్కడ, నరసరావుపేటలోని ఆర్‌వోకు ఇస్తే ఆయన నరసరావుపేటలో, లేక ప్రకాశం జిల్లాలో ఇస్తే అక్కడే ఓటు వెయ్యాలనే నిబంధన పెట్టారు. అయితే వీరిలో కొందరికి వచ్చిన ఆర్డర్ కాపీల్లో మాత్రం 7న ఫలానా సెంటర్‌లో ఫెసిలిటేషన్ కేంద్రానికి వచ్చి ఓటు వినియోగించుకోవాలని మరో సూచన చేశారు. మరోపక్క బాపట్ల జిల్లాలో పనిచేసే ఉద్యోగి, గుంటూరు జిల్లాలో నివాసం ఉంటూ, ఫారం 12ను నియోజకవర్గ కేంద్రంలోని ఆర్‌వోకు ఇస్తే, ఓటు మాత్రం కేవలం బాపట్ల జిల్లా కేంద్రానికి మాత్రమే వెళ్లి వెయ్యాల్సిన పరిస్థితి. ఇక్కడా ఓటుకు భద్రత లేకపోగా, ఉద్యోగులకు ఓటు వేయడం ఒక ప్రహసనమే. ఒకవేళ గుంటూరు జిల్లాలో ఓటు ఉంటే అక్కడే ఫారం 12ను ఇచ్చేస్తే బాపట్ల ఎన్నికల అధికారి ఆదేశాల ప్రకారం బాపట్ల జిల్లా కేంద్రంలో వెయ్యాలో? లేక గుంటూరు జిల్లా అధికారి ఆదేశాల ప్రకారం ఓటు ఉన్న కేంద్రంలో వెయ్యాలో తెలియని గందరగోళం.

ఎందుకీ గందరగోళం..

ఇంతటి గందరగోళానికి ఎన్నికల అధికారులు ఎందుకు సిద్ధపడ్డారో అర్థంకావటం లేదనేది ఉద్యోగ సంఘాల ఆవేదన. ఎన్నికల సంఘం కూడా ఏదో ఒక ప్రామాణికాన్ని పరిగణనలోకి తీసుకుంటే బాగుండేదని, ఉద్యోగి పనిచేసే కేంద్రాన్ని కానీ, ఓటు ఉన్న కేంద్రాన్ని కానీ, పరిగణనలోకి తీసుకుని బ్యాలెట్ ఓటు విషయంలో ఆదేశాలు జారీచేసి ఉంటే ఇటువంటి పరిస్థితి వచ్చేది కాదని, జిల్లాకో నిబంధన ఎప్పుడూ చూడలేదని, ఇప్పటికైనా ఎన్నికల సంఘం స్పందించి ఈ గందరగోళానికి తెరదించాలని వారు కోరుతున్నారు. లేని పక్షంలో ఉద్యోగుల ఓట్లు చెల్లాచెదురవటం ఖాయమని, మా ఓటుకు విలువ లేకుండా పోతుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఆ ఓట్లు పదిలమా! చెల్లాచెదురయ్యేనా?

బ్యాలెట్ ఓటు వినియోగం విషయంలో జిల్లాకో నిబంధన పెట్టటంతో అసలు ఓటు పదిలమేనా అంటూ ఉద్యోగులు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. ఉదాహరణకు బాపట్ల జిల్లాలో ఇతర నియోజకవర్గాలు, ఇతర జిల్లాలకు చెందిన ఉద్యోగులు ఎన్నికల విధుల్లో 100 మంది ఉన్నారనుకుందాం. గుంటూరు, పల్నాడు జిల్లాల్లోనూ ఇతర ప్రాంతాలవారు ఉన్నారనుకుంటే, వారు పోస్టల్ బ్యాలెట్ పాత పద్ధతి ప్రకారం వేస్తే, వారికి ఓటున్న నియోజకవర్గంలోనే వేసేవారు కనుక ఓటర్ల జాబితాలో వారి ఓటు దగ్గర పి.బి(పోస్టల్ బ్యాలెట్) అని గుర్తుపెట్టేవారు. దీనివల్ల వారి ఓటు హక్కును వినియోగించుకున్నారనే నిర్ధారణతోపాటు, వారి ఓటును మరొకరు దొంగ ఓటుగా వేసే అవకాశం కూడా ఉండదు. అయితే ఇప్పుడు బాపట్ల జిల్లాను ఉదాహరణగా తీసుకుంటే.. వేమూరు నియోజకవర్గంలో పనిచేసే ఉద్యోగి తన ఓటు పల్నాడు జిల్లాలో ఉందనుకుంటే, తన పోస్టల్ బ్యాలెట్ కోసం ఫారం 12ను వేమూరులో ఇచ్చి, ఓటు మాత్రం బాపట్లలో వెయ్యాలి. ఇక్కడి నుంచి వారి ఫారం బాపట్ల చేరడం, బాపట్లలో ఓటు ఉన్న నియోజకవర్గ కచ్చితమైన బ్యాలెట్ పేపర్ సిద్ధం చేయడం గందరగోళమే. అయితే, ఆ బ్యాలెట్ ఓటును మళ్లీ అతడి నియోజకవర్గ కేంద్రానికి పంపాలి. ఆ ఉద్యోగి పేరు, సీరియల్ నంబర్‌ను కచ్చితంగా పంపితేనే అక్కడి ఓటర్ లిస్టులో పి.బి అని నమోదు చేసుకోగలుగుతారు. అది జరగకపోతే, ఆ ఓటును మరొకరు వేసే ప్రమాదం ఉంది. లేక ఆ ఉద్యోగే అటు పోస్టల్ బ్యాలెట్ ద్వారా, ప్రత్యక్ష విధానంలో రెండుసార్లు ఓటు వేసే పరిస్థితి ఏర్పడవచ్చు. మరోపక్క ఒక ఆర్‌వో నుంచి మరో ఆర్‌వోకు దరఖాస్తు వెళ్లడం, అక్కడి నుంచి బ్యాలెట్ ఓటు కచ్చితంగా చేరుతుందన్న నమ్మకంలేదు. ఒకవేళ చేరినా, దానిని వినియోగించుకున్న ఉద్యోగి ఓటుగా పదిలంగా అదే నియోజకవర్గానికి చేరేలోపు ఈ మధ్యలో ఏ పొరపాటు జరిగినా ఆ ఓటు గల్లంతయినట్టే.

మా ఓటు గల్లంతవదని గ్యారెంటీ ఏదీ?

బ్యాలెట్ ఓటు విషయంలో కుట్ర జరుగుతోందని, ఉద్యోగులంతా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్నామనే భావనతో మా ఓట్లను గల్లంతు చేసేందుకు కుట్రలు చేస్తున్నారనేది ఉద్యోగులు, ఉద్యోగ సంఘాలు చేస్తున్న ఆరోపణ. అధికారులు తీసుకున్న నిర్ణయాలూ ఉద్యోగులు చేస్తున్న ఆరోపణలను నిజమనుకునేందుకు ఆధారంగా నిలుస్తున్నాయి. ఒక ఉద్యోగి తన ఓటు హక్కు పొందటం కోసం ఫారం - 12 ను పూర్తిచేసి ఆర్‌ఓకు ఇవ్వాలి. వీరిలో సొంత జిల్లాల వారు ఉండవచ్చు, ఇతర జిల్లాల వారూ ఉండొచ్చు. కానీ బ్యాలెట్ ఓటు కోసం దరఖాస్తు చేసుకున్నామనే ఆధారం మాత్ర ఏ ఉద్యోగి దగ్గరా లేదు. దీనికి కారణం.. ఫారం - 12 ఇచ్చిన వారికి ఎటువంటి రసీదు కానీ, మరే ఇతర ఆధారం చూపే పత్రం కానీ ఇవ్వలేదు. ఇంతటి సాంకేతిక ఉన్న రోజుల్లో కనీసం ఎస్.ఎం.ఎస్‌కూడా రాని పరిస్థితి. అంటే తాము ఫారం - 12 పూర్తిచేసి ఇచ్చాక బ్యాలెట్ ఓటు రాకపోతే ఎవరినీ అడిగేందుకు వారి దగ్గర ఆధారమే ఉండదు. ఒకవేళ బ్యాలెట్ ఓటు వచ్చినా దానిని ఆర్‌ఓకు తమ ఓటు హక్కును వినియోగించుకుని బ్యాలెట్‌ను అందించినా, రేపటి రోజున పొరపాటున తన ఓటు గల్లంతయితే అడిగేందుకూ అవకాశం లేదనేది వారు వ్యక్తం చేస్తున్న సందేహం. దీనిలో ఏది జరిగినా మా ఓటుకు విలువే లేని దారుణ పరిస్థితి ఉందని, ఇటువంటి నిర్ణయాన్ని ఎందుకు తీసుకున్నారనేది అర్థంకాకుండా ఉందంటున్నారు ఉద్యోగులు.

వైసీపీకి అనుకూలంగా..

ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్‌పై గుంటూరు జిల్లాలో అయోమయ పరిస్థితి నెలకొన్నది. ఆదివారం నుంచి జిల్లా వ్యాప్తంగా ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లోని ఫెసిలిటేషన్ సెంటర్లలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రారంభం కానుండగా శనివారం రాత్రికి కూడా ఏ నియోజకవర్గంలో ఎంతమంది ఓటర్లు ఉన్నారనే దానిపై స్పష్టత రాలేదు. మరోవైపు ఇతర నియోజకవర్గాలు/ జిల్లాల్లో ఓట్లు ఉండి ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు ఆయా నియోజకవర్గాల నుంచి పోస్టల్ బ్యాలెట్‌లు తెప్పించారో, లేదో కూడా తెలియకుండా ఉన్నది. వైసీపీకి అనుకూలంగా ఉన్న కొందరు అధికారులు తమని ఓటు వేయకుండా చేయడమే లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. శనివారం రాత్రికి గుంటూరు పశ్చిమలో 5,470, తూర్పులో 2,350, పొన్నూరులో 2,412, తాడికొండలో 1560 పోస్టల్ బ్యాలెట్ ఓటర్లున్నట్లు ఆయా నియోజకవర్గాల అధికారుల ద్వారా తెలిసింది. మంగళగిరి, తెనాలి, ప్రత్తిపాడులో ఎంతమంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేయబోతున్నారనే దానిపై సరైన సమాచారం అటు ఆర్‌వో కార్యాలయాలు, ఇటు కలెక్టరేట్ హెచ్ సెక్షన్ లోనూ అందుబాటులో లేదు. తమ ఓట్లు వేరే నియోజకవర్గంలో ఉన్నాయని అక్కడి నుంచి పోస్టల్ బ్యాలెట్ తెప్పించారా అని ఉద్యోగులు ప్రశ్నిస్తే తమకు తెలియదని చెప్పడంపైనా అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

పండుటాకులపై పగ

- జగన్ ఓట్లాటలో పావులైన వృద్ధులు
- దురాలోచనతోనే బ్యాంకుల్లో పింఛన్ జమ
- ఎండల్లో బ్యాంకుల చుట్టూ తిరిగి అల్లాడుతున్న వృద్ధులు
- జీరో బ్యాలెన్స్‌తో ఎడాపెడా కోతలు.. చేతికొస్తోంది సగమే
- ఖాతాల్లో జమపై సమాచారం చెప్పని సచివాలయ సిబ్బంది
- బ్యాంకుల చుట్టూ తిప్పుకుంటున్నారని వృద్ధుల ఆవేదన

గుంటూరు సిటీ, వినుకొండటౌన్, మే 4: మండే ఎండలు.. సాధారణ వ్యక్తులే జంకుతున్నారు. అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావద్దని ప్రభుత్వమే ప్రజలకు అధికారికంగా సూచిస్తోంది. అయితే సామాజిక పింఛన్లు అందుకునే వృద్ధుల విషయంలో దీనిని మరిచిపోయింది. జగన్ కుటిల రాజకీయ స్వార్థం కోసం, మే ఎండల్లో మలమల మాడుతూ వృద్ధులు పెన్షన్ల కోసం బ్యాంకుల చుట్టూ ప్రదక్షణలు చెయ్యాల్సి వస్తోంది. జగన్ ఓట్లాటలో వృద్ధులు పావులుగా మారి అల్లాడిపోతున్నారు. ఎప్పటిలాగానే ఇంటింటికి సిబ్బందిని పంపి పింఛన్లు ఇప్పించ వచ్చు. అందుకు సచివాలయ ఉద్యోగులు సరిపోకపోతే ఇతర సిబ్బందిని వాడవచ్చు. ఆ రీతిగా వృద్ధులకు జగన్ మేలు చేస్తానంటే చంద్రబాబు, పవన్ అడ్డుపడేది కూడా ఏమీ ఉండదు. కానీ ఈ విషయాన్ని ఎన్నికల వేళ రాజకీయం చేయాలనే దురాలోచనతో ఉన్న జగన్‌కు, ఆయన ప్రభుత్వంలోని అధికారులు పింఛన్లను బ్యాంకుల్లో జమ డ్రామాకు తెర లేపారని లబ్ధిదారులతో పాటు వివిధ వర్గాల ప్రజలు విమర్శిస్తున్నారు.

ఉమ్మడి గుంటూరు జిల్లాలో సామాజిక పింఛన్లు అందుకునే వారు 5,83387 మంది ఉండగా వీరిలో అత్యధికులు వృద్ధులు, దివ్యాంగులే. వారిలో కూడా అత్యధికంగా గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారున్నారు. పింఛన్ బ్యాంకుల్లో జమతో గ్రామీణులు ఎక్కువగా ఇబ్బంది పడుతున్నారు. ఎవరెవరికి బ్యాంకులో పింఛన్ జమ చేస్తున్నారో ఆ విషయం తెలియజేయాలని కలెక్టర్లు సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. అయితే క్షేత్రస్థాయిలో అది జరగలేదు. రెండు రోజులు గడిచినా ఇంటి వద్దకు వచ్చి పింఛన్ పంపిణీకి సచివాలయ సిబ్బంది రాకపోవడంతో పలువురు శనివారం సచివాలయాల బాట పట్టారు. సచివాలయ సిబ్బంది వృద్ధులన్న కనికరం కూడా చూపలేదన్న విమర్శలు వచ్చాయి. ఎండలోనే పెన్షన్ కోసం వృద్ధులు పడిగాపులు పడుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని పలువురు ఆవేదన వ్యక్త చేస్తున్నారు.

బ్యాంకుల వద్ద పడిగాపులు

లబ్ధిదారులు పెన్షన్లు పడ్డాయో లేదో తెలుసుకునేందుకు బ్యాంకులకు వేలాదిమంది రావడంతో రద్దీ నెలకొంది. రోజంతా నిరీక్షించాల్సి వచ్చింది. గంటల కొద్దీ క్యూలో నిలబడి తర్వాత కానీ కొందరికి ఖాతాల్లో పింఛన్లు జమ కాలేదన్న విషయం తెలిసింది. సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యంతో వృద్ధులకు చుక్కలు చూపించారు. శనివారం వరకు కూడా చాలామందికి పెన్షన్లు ఎక్కడ జమయ్యాయో తెలియరాలేదు. 99 శాతం పంపిణీ చేసినట్లు అధికారులు చెబుతున్నారే కానీ వాస్తవంగా 40 శాతం మందికి కూడా పెన్షన్ లబ్ధిదారుల చేతికి అందిన దాఖలాలు లేవు. ఇక నగదు జమ చేసినా చాలామంది ఖాతాల నుంచి నిర్వహణ చార్జీల పేరుతో బ్యాంకర్లు నగదు మినహాయించుకున్నారు. ఒక్కొక్కరి నుంచి రూ.1500 వరకు మినహాయించడంతో లబ్ధిదారులకు సగం పింఛనే చేతికి అందింది. మండల, పట్టణ ప్రాంతాల్లోని బ్యాంకుల వద్దకు గ్రామాల నుంచి ఎన్నో వ్యయప్రాసలకు ఓర్చి లబ్ధిదారులు రావాల్సి వచ్చింది. ఎండలోనే రాకపోకలు, బ్యాంకుల వద్ద పడిగాపులతో వృద్ధులు నీరసించి అస్వస్థతకు గురైన వృద్ధులు ఎందరో ఉన్నారు.



పెన్షన్ కోసం బ్యాంకు వద్ద పడిగాపులు కాస్తున్న దృశ్యం

మూడు బ్యాంకులు తిరిగాను

- మర్రి లక్ష్మమ్మ, నలబోతవారిపాలెం, కర్లపాలెం మండలం



నాకు ఏ బ్యాంకులో పింఛను పడిందో ఎవరూ చెప్పలేదు. మూడు బ్యాంకులకు తిరిగాను. ఎక్కడికి వెళ్లినా సరైన సమాచారం ఇవ్వలేదు. నాకు చదువు రాదు. సహాయం కోసం ఓ బాబుని తీసుకుని వచ్చా. అయినా ప్రయోజనం లేదు. ప్రభుత్వం ఇంటికి తీసుకు వచ్చి పింఛన్ అందజేస్తే బాగుండేది.

ఖాతాలో నగదు జమకాలేదు

- బొమ్మిరెడ్డి కృష్ణ, దాచేపల్లి



బ్యాంకు ఖాతాలో పింఛన్ నగదు జమకాలేదు. ఖాతాలో వేసినట్లు అధికారులు చెప్పారు. తీరా బ్యాంకుకు వెళ్లాక నెంబర్ లింక్ అవ్వలేదని చెప్పారు. సచివాలయ సిబ్బంది ఇళ్లకు తెచ్చి ఇస్తే ఈ బాధలు ఉండవు కాదు. ఎందుకు ఇంత ఇబ్బంది పెడుతున్నారు.

నరకయాతన పడుతున్నా

- ఏల్చూరి సుబ్బులు, గుంటూరు.



పెన్షన్ కోసం నరకయాతన పడుతున్నా. బ్యాంకుకి రావాలంటే ఆటోకి రూ.100 ఇవ్వాలి. ఒక రోజులో ఫించన్ ఇవ్వకుంటే మళ్లీ రావాలి. అప్పుడు అధిక మొత్తంలో చార్జీలకే ఖర్చు అవుతుంది. పొద్దున వచ్చా. మధ్యాహ్నం అయినా పెన్షన్ ఇవ్వలేదు. చాలా ఇబ్బంది పడుతున్నా.

తప్పదు.. తీసుకోవాల్సిందే..!

- పోస్టల్ బ్యాలెట్ ఓటర్లకు వైసీపీ నేతల హుకుం
- ఓటుకు రూ.5వేల చొప్పున అందజేత ? ● వద్దన్నా బెదిరించి ఇస్తున్న వైనం

మాచర్ల టౌన్, మే 4 : మాచర్ల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో ఆదివారం నుంచి మూడు రోజులపాటు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ జరుగనుంది. మాచర్ల నియోజకవర్గంలోని 5 మండలాల నుంచి సుమారు 2146 మంది ఓటర్లు ఎన్నికల విధులకు వెళ్తున్నారు. దీంతో అధికార వైసీపీ నేతలు ముందుగానే పోస్టల్ ఓటింగ్ వినియోగించుకునే వారి వివరాలను సేకరించారు. అనంతరం తమ మార్కు బెదిరింపు చర్యలకు దిగారు. కొంత మంది నేతలు ఇళ్లకెళ్లి నోట్ల కవర్లు ఇచ్చి ఓట్లు వేయాల్సిందేనని ఒత్తిడి చేస్తున్నారు. డబ్బులు తీసుకోవడానికి కొందరు నిరాకరించగా, అధికార పార్టీ నేతల నుంచి బెదిరింపులు రావడంతో వారు తీసుకోక తప్పలేదు. ఈ విధంగా ఓటుకు రూ.5 వేల చొప్పున అందజేసి సుమారు 1600 పోస్టల్ ఓట్లు కొనుగోలు చేసినట్లు విశ్వసనీయ సమాచారం.

నేడు 'నీట్' పరీక్ష

- ఏర్పాట్లు పూర్తిచేసిన ఎన్టీఏ ● నిమిషం అలస్యమైనా నో ఎంట్రీ

గుంటూరు(విద్య),మే 4: వైద్య కళాశాలల్లో ప్రవేశం కోసం నేషనల్ టెస్టింగ్ ఏజన్సీ జాతీయస్థాయిలో నిర్వహించే నేడు నిర్వహించే నేషనల్ ఎలిజిబులిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్(నీట్) పరీక్షకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. గుంటూరు నగరంలో ఏడు కేంద్రాలు, పొన్నూరులో ఒక కేంద్రంలో ఏర్పాట్లను ఎన్టీఏ ప్రతినిధులు శనివారం పరిశీలించారు. వేసవినేపథ్యంలో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించడంతోపాటు, ప్రథమ చికిత్సకు ఏర్పాట్లుచేయాలని కేంద్రాల ఇన్‌చార్జీలకు సూచించారు. పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5.20 గంటల వరకు నిర్వహిస్తారు. మధ్యాహ్నం 1.30 వరకే విద్యార్థులను కేంద్రాల్లోకి అనుమతిస్తారు. నిర్ధేశించిన సమయం తర్వాత ఒక్క నిమిషం అలస్యమైనా అనుమతించమని స్పష్టం చేశారు. నీట్ పరీక్షకు ఉమ్మడి జిల్లా నుంచి 4,089 మంది విద్యార్థులు హాజరుకానున్నారు.

నీట్ కేంద్రీలివే... గుంటూరు నగరంలోని జేకేసీ కళాశాల, చౌడవరంలోని ఆర్వీఆర్ అండ్ జేసీ ఇంజినీరింగ్ కళాశాల, జేకేసీ కళాశాల రోడ్డులోని కేఎల్‌పీ స్కూల్, మోతడకలోని చలపతి ఇంజినీరింగ్ కళాశాల, విద్యానగర్‌లోని లిటిల్ ఫ్లవర్ స్కూల్, బ్రాడీపేటలోని బీహెచ్ డిగ్రీ కళాశాల, శ్యామలానగర్‌లోని శ్రీవేంకటేశ్వర బాలకుటీర్, పొన్నూరులోని నాట్కో స్కూల్లో పరీక్షా కేంద్రాలను ఎన్‌టిఏ ఏర్పాటు చేసింది. పరీక్షకు హాజరయ్యే విద్యార్థిని విద్యార్థులు హాల్ టికెట్, రెండు పెన్నులు, పారదర్శకత ఉన్న వాటర్ బాటిల్ మాత్రమే కేంద్రాల్లోకి అనుమతిస్తారు. సాధారణ వస్త్రాలను ధరించి, ఎటువంటి ఆభరణాలు లేకుండా హాజరుకావాలి. చేతికి వాచీ, ఉంగరాలు, చెవి దిద్దులు, ముక్కుపుడక సహా ఎటువంటి ఆభరణాలు, ఎలక్ట్రానిక్ సామగ్రి వెంట తీసుకురాకూడదని ఎన్టీఏ నిబంధనల్లో పేర్కొన్నారు.

వైసీపీ ప్రచారంలో ఆర్టీసీ కండక్టర్..

గుంటూరు, మే4: తెలంగాణ రాష్ట్రం, మిర్యాలగూడ డిపో ఆర్టీసీ కండక్టర్‌గా పనిచేస్తున్న బెల్లంకొండ రాంబాబు గురజాల నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి తరపున ప్రచారంలో పాల్గొంటున్నాడు. అక్కడ డ్యూటీ లేని రోజు ఇక్కడకు వచ్చి కాసు మహేష్‌రెడ్డితో పాటు ఎన్నికల ప్రచారంలో ఉంటున్నాడు. ఈ విషయంపై విచారణ చేపట్టి ఆయనపై చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.



ఎమ్మెల్యే కాసుతో రాంబాబు



నిలిచిపోయిన ప్రాజెక్టును చూపిస్తున్న పెమ్మసాని, నజీర్, రామాంజనేయులు, మాధవి

వైసీపీతోనే గుంటూరుకు తాగునీటి శాపం

- రూ.122 కోట్ల తాగునీటి ప్రాజెక్టును నిర్వీర్యం చేశారు
- డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్

గుంటూరు(కార్పొరేషన్), మే 4: గుంటూరు నగరానికి తాగునీరు లేకుండా చేసిన ఘనత వైసీపీకి చెందుతుందని, ఆ పార్టీ నాయకులు గడిచిన ఐదేళ్లుగా తాగునీటి గురించి పట్టించుకోలేదని గుంటూరు పార్లమెంట్ టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. శనివారం గోరంట్ల కొండపైన నిర్మిస్తున్న తాగునీటి పథకం పనులను టీడీపీ అభ్యర్థులు బీ.రామాంజనేయులు, గళ్లా మాధవి, నజీర్ అహ్మద్‌తో కలిసి ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా కొండపైనే ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ పెమ్మసాని మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వం గుంటూరు గోరంట్ల కొండపైన సమగ్ర తాగునీటి పథకం నిర్మించేందుకు రూ.122 కోట్లతో పనులు చేపట్టిందని అన్నారు. 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఈ తాగునీటి పథకం గురించి పట్టించుకోలేదు. దీంతో గుంటూరు నగర ప్రజలకు తాగునీటి సమస్య అధికమైంది. సీఎం జగన్‌కు గుంటూరు నగర ప్రజల ఉసురు తగులుతుందని ఆయన ఆరోపించారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే గుంటూరు నగరంలోని అన్ని ప్రాంతాలతో పాటు శివారు ప్రాంతాలకు, విలీన గ్రామాలకు కూడా గ్రావిటీ ద్వారా తాగునీరు అందించవచ్చని తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే ఈ ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తామని, గుంటూరు నగర ప్రజలకు తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని డాక్టర్ పెమ్మసాని పేర్కొన్నారు. గుంటూరు నగరంలో కొందరు ట్యాంకర్ల యజమానులతో సిండికేట్ అయి ప్రజలకు అందాల్సిన తాగునీరు అమ్ముకుంటున్నారని ఆరోపించారు.

విలీన గ్రామాలను సర్వనాశనం చేశారు ...

2012లో నగరంలో కలిసిన విలీన గ్రామాలను వైసీపీ ప్రభుత్వం సర్వనాశనం చేసిందని ప్రత్తిపాడు టీడీపీ అభ్యర్థి బీ.రామాంజనేయులు తెలిపారు. 2014లో టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు ఈ ప్రాజెక్టు చేపట్టిందన్నారు. 2019 తర్వాత ఈ ప్రాజెక్టు పనులు నిలిచిపోయాయన్నారు. కాంట్రాక్టర్‌కు బిల్లు చెల్లించలేదని, దీంతో ఈ ప్రాజెక్టు వదిలేసి వెళ్ళిపోయారు అని అన్నారు. దీనిపై చర్చించేందుకు తాము సిద్ధమని సవాల్ విసిరారు.

తాగునీటి కొరతకు వైసీపీయే కారణం...

గుంటూరు నగరంలో తాగునీటి కొరత ఏర్పడటానికి ప్రధాన కారణం వైసీపీ ప్రభుత్వమేనని, నగరపాలక సంస్థ కౌన్సిల్ కూడా ఎటువంటి చర్యలు తీసుకోలేదని గుంటూరు తూర్పు టీడీపీ అభ్యర్థిని గళ్లా మాధవి ఆరోపించారు. టీడీపీ హయంలో జరిగిన పనులే తప్ప, వైసీపీ అధికారంలోకి వచ్చాక గత ఐదేళ్లలో ఒక్క అభివృద్ధి పని కూడా జరగలేదన్నారు. నగరంలో నెలకొన్న నీటి సమస్య ప్రధాన కారణం వైసీపీ ప్రభుత్వమేనని ఆమె ఆరోపించారు.

వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదు..

వైసీపీ ప్రభుత్వం నగరంలో ప్రజలకు కావలసినటువంటి కనీస మౌలిక సదుపాయాలను పట్టించుకోలేదని తూర్పు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి నసీర్ అహ్మద్ ఆరోపించారు. తూర్పు నియోజకవర్గం పరిధిలో అనేక రిజర్వాయర్లు అధ్వానంగా ఉన్నాయన్నారు. అనేక పర్యాయాలు మున్సిపల్ అధికారులకు చుట్టూ తిరుగుతూ వినతిపత్రాలు ఇచ్చినప్పటికీ ఏచర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ఫలితంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. నగరపాలక సంస్థను అవినీతికి కేంద్రంగా మార్చారని ఆయన ఆరోపించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీకి రాష్ట్ర షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ రాజీనామా

- టీడీపీలో చేరుతున్నట్టు షేక్ మస్తాన్ ప్రకటన

క్రోసూరు, మే4: మండల కేంద్రం క్రోసూరులో వైసీపీకి గట్టి షాక్ తగిలింది. ఇంత కాలం వైసీపీకి గట్టి నాయకుడిగా ఉన్న రాష్ట్ర షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ మస్తాన్ శనివారం సాయంత్రం తన అనుచరులతో వైసీపీకి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు. ఆదివారం తన అనుచర వర్గంతో పెదకూరపాడు టీడీపీ కూటమి అభ్యర్థి భాష్యం ప్రవీణ్ సమక్షంలో టీడీపీలో చేరుతున్నట్టు ఆయన చెప్పారు. ఐదేళ్ల కాలంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను నియోజకవర్గంలో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అణగ దొక్కటమే ధ్యేయంగా పని చేశారన్నారు. అనేక సందర్భాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు నియోజక వర్గంలో తీరని అన్యాయం చేశారన్నారు. క్రోసూరు మార్కెట్ యార్డు చైర్మన్ పదవి బీసీలకు రిజర్వ్ అయినా ఎమ్మెల్యే తన పలుకుబడితో ఓసీలకు అనుకూలంగా మార్చారన్నారు. నియోజక వర్గంలో ఎనిమిది సొసైటీ అధ్యక్ష పదవులు ఉండగా ఒక్కదానిలో కూడా బీసీలకు అవకాశం కల్పించలేదన్నారు. క్రోసూరు సర్పంచ్ పదవి బీసీ రిజర్వ్ కావటానికి అవకాశం ఉన్నప్పటికీ కేవలం తన మీద కక్షతో ఎస్టీకి మార్పించారని మస్తాన్ అన్నారు. ఇంతకాలం సహించామని, ఇక ముందు పార్టీలో ఇమడ లేకపోతున్నామని, అందుకే రాజీనామా చేసి బయటకు వస్తున్నట్టు తెలిపారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో రాష్ట్రానికి చంద్రబాబు, ఎంపీగా లావు శ్రీ కృష్ణ దేవరాయలు, ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ నాయకత్వం ఎంతో అవసరమని భావించి టీడీపీలో చేరుతున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో క్రోసూరు మోడల్ స్కూల్ చైర్మన్ రాచమంటి హనుమంతరావు, వైసీపీ మైనార్టీ నాయకులు షేక్ కరిముల్లా, షేక్ రహీం తదితరులు పాల్గొన్నారు. పెరికపాడు వైసీపీ నేత బయ్యవరపు మస్తాన్‌రావు, క్రోసూరుకు చెందిన వైసీపీ బీసీ నేతలు గంజన బోయిన శ్రీనివాసరావు కూడా వైసీపీకి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు.



కొత్తపాలెంలో గ్రామస్థులతో మాట్లాడుతున్న ఎస్పీ బిందు మాధవ్

ధైర్యంగా ఓటు హక్కుని వినియోగించుకోండి

- పల్నాడు జిల్లా ఎస్పీ బిందు మాధవ్
- సమస్యాత్మక గ్రామాల్లో పోలింగు బూత్‌ల పరిశీలన

మాచవరం, మే 4: ఈ నెల 13న జరగనున్న ఎన్నికల్లో మీ ఓటును మీరు ధైర్యంగా వేసుకోవాలని పల్నాడుజిల్లా ఎస్పీ బిందుమాధవ్ ఓటర్లకు సూచించారు. శనివారం మాచవరం మండలంలోని పిన్నెల్లి, తురకపాలెం, కొత్తపాలెం, మోర్జంపాడు, పిల్లుట్ల, మల్లవోలు, కొత్తగణేశునిపాడు గ్రామాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లను ఆయన పరిశీలించారు. అనంతరం కొత్తపాలెం గ్రామంలో ఓటర్లతో ఆయన మాట్లాడారు. ఓటర్లు ఎవరైనా సరే ఎవరిని రెచ్చగొట్టే విధంగా వ్యవహరించవద్దని, అలా జరిగితే మాకు ఫిర్యాదు చేయాలే తప్ప మీరు చర్యలు తీసుకోకూడదని సూచించారు. ముఖ్యంగా పోలీస్ వారి సూచనలు, సలహాలు పాటిస్తూ సహకరించాలని తెలిపారు. ఊరు, జనం శాశ్వతమని, పార్టీల కోసం మీరు మీరు గొడవలు పడవద్దని సూచించారు. మీ గ్రామాల్లో ఎక్కడైనా రిగ్గింగ్ జరిగితే ఆ సమయంలో సీ విజిల్ యాప్‌కు సమాచారం చేరవేయాలని, వెంటనే సమీపంలో వున్న సిబ్బంది అక్కడకు చేరుకొని పరిస్థితిని గమనించి పోలింగ్ ఆపివేసి తిరిగి ప్రశాంతంగా వున్న సమయంలో పోలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. స్థానిక పోలీసు అధికారులకు కూడా సూచనలు, సలహాలు అందజేశారు.

గుంటూరు మీదగా ప్రత్యేక రైళ్లు

గుంటూరు, మే 4 (ఆంధ్రజ్యోతి): ప్రయాణీకుల రద్దీ దృష్ట్యా గుంటూరు మీదగా నాలుగు ప్రత్యేక రైలు సర్వీసులను నడపనున్నట్లు డీఆర్ఎం ఎం రామకృష్ణ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 9వ తేదీన నెంబరు. 07510 తిరుపతి - సికింద్రాబాద్, ఈ నెల 10న నెంబరు 07027 సికింద్రాబాద్ బరంపురం, ఈ నెల 11న నెంబరు. 07028 బరంపురం - సికింద్రాబాద్, 12న నెంబరు. 07059 సికింద్రాబాద్ -తిరుపతి రైళ్లు గుంటూరు మీదగా ప్రయాణిస్తాయని చెప్పారు.

10, 16, 22 తేదీల్లో నాలుగు రైళ్ల రద్దు

కాజీపేట - గూడురు మధ్యన మూడో రైలుమార్గం నిర్మాణ పనుల కారణంగా ఈ నెల 10, 16, 22 తేదీల్లో నెంబరు. 12705 గుంటూరు - సికింద్రాబాద్, నెంబరు. 12706 సికింద్రాబాద్ - గుంటూరు, నెంబరు. 17201 గుంటూరు - సికింద్రాబాద్, నెంబరు. 17202 సికింద్రాబాద్ -గుంటూరు రైళ్లను రద్దు చేసినట్లు డీఆర్ఎం ఎం రామకృష్ణ తెలిపారు.

కూటమికి ప్రజల మద్దతు పెరుగుతోంది

- నరసరావుపేట పార్లమెంట్ కూటమి అభ్యర్థి శ్రీకృష్ణదేవరాయలు




ఎన్నికల ప్రచారంలో శ్రీకృష్ణదేవరాయలు, అరవిందబాబు

నరసరావుపేట టౌన్, మే 4 : ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో టీడీపీ కూటమికి ప్రజలు పెద్ద ఎత్తున మద్దతిస్తున్నారని ఎంపీ లావు శ్రీకృష్ణదేవ రాయలు అన్నారు. శనివారం నరసరావు పేటలోని 6. 7, 8, 9 వార్డులలో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చదలవాడ అరవిందబాబు, జనసేన రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ జిలానీ, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నల్లపాటి రామచంద్రప్రసాదు, రాష్ట్ర బులియన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు కపిలవాయి విజయకుమార్ తదితరులతో కలసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ ప్రజలను, క్యాడర్‌ను వదిలిస్తే ఎలా ఉంటుందో ఇప్పుడు వైసీపీ నేతలకు అర్థం అయి ఉంటుందన్నారు. నరసరావుపేటలో అరవిందబాబు మంచి మెజారిటీతో గెలుస్తాడన్నారు. డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ టీడీపీలోకి వచ్చిన వారిని భయపెట్టి మళ్లీ వారి పార్టీలోకి చేర్చుకోవడం మంచిదికాదన్నారు. రాబోయే ప్రభుత్వం టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వమేనని, పల్నాడులో ఏడు అసెంబ్లీ స్థానాలు గెలవబోతున్నామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఆయా వార్డులలోని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని టీడీపీ నేతలు ఘనస్వాగతం పలికారు.

సీఎస్, డీజీపీని బదిలీ చేస్తేనే నిష్పాక్షిక ఎన్నికలు

- ప్రత్తిపాటి పుల్లారావు ● 40 వైసీపీ కుటుంబాలు టీడీపీలో చేరిక



టీడీపీ లో చేరిన బొప్పూడికి చెందిన కుటుంబాలు

చిలకలూరిపేట,మే4: సీఎస్, డీజీపీలను బదిలీచేయకుండా నిష్పాక్షిక ఎన్నికలు అసాధ్యమని మాజీ మంత్రి ప్రత్తిపాడు పుల్లారావు ఆందోళన వ్యక్తంచేశారు. చిలకలూరిపేట 17వ వార్డుకు చెందిన 20 ఎస్సీ కుటుంబాలు, బొప్పూడి నుంచి 20 కుటుంబాలు శనివారం వైసీపీని వీడి టీడీపీలో చేరాయి. వారందరికీ ప్రత్తిపాటి టీడీపీ కండువాలుకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికార వైసీపీ అరాచకాలు, ఆగడాలపై రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముకేష్‌కుమార్ మీనా తక్షణం మౌనం వీడి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీఈఓ ఇంకా ప్రేక్షకపాత్రకే పరిమితమైతే తక్షణం కేంద్ర ఎన్నికల సంఘం జోక్యం చేసుకుని సీఎస్, డీజీపీలను తప్పించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా అధికార పార్టీ రాజకీయ హింసపై ఎన్నికల సంఘం ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని, ఎస్పీ, డీఎస్పీ, సీఐ, ఎస్ఐ స్థాయి అధికారులను బాధ్యుల్ని చేయాలని ఆయన సూచించారు. పింఛన్ల పంపిణీలో వైసీపీ శవ రాజకీయాలు, ఎంతో మంది అవ్వాతాతల మరణాలకూ వైసీపీ కుట్రలే కారణమని ఆరోపించారు.

విధ్వంసకారుడు కాదు.. విజనరీ కావాలి

- 1600 రోజుకు చేరుకున్న నిరసనలు



వెంకటపాలెంలో నినాదాలు చేస్తున్న మహిళలు, రైతులు

తుళ్లూరు, మే4: మూడు రాజధానులని రాష్ట్ర ప్రజల జీవితాలను సీఎం జగన్‌రెడ్డి నాశనం చేశాడని రాజధాని అమరావతి నిర్మాణానికి 33వేల ఎకరాలు త్యాగంచేసిన రైతులు అన్నారు. బిల్డ్ అమరావతి సేవ్ ఆంధ్రప్రదేశ్ అంటూ రైతులు, రైతుకూలీలు, మహిళలు ధర్నా శిబిరాలు, ఇళ్ల వద్ద నుంచి చేస్తున్న ఆందోళనలు నిరసన దీక్షలు శనివారం నాటికి 1600 రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా పలువురు మహిళలు, రైతులు మాట్లాడారు. వైసీపీకి ఓటు వేస్తే ల్యాండు టైటిలింగ్ యాక్టు తీసుకొచ్చి జనం ఆస్తులపై హక్కు లేకుండా చేస్తారన్నారు. విజనరికి ఓటు వేసి విధ్వంసకారి జగన్‌రెడ్డి ఇంటికి పంపాలన్నారు. మూడు రాజధానులని ఐదేళ్ల నుంచి రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన పార్టీకి ఓటు వేస్తారా.. లేక విభజన రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన టీడీపీకి ఓటు వేస్తారో ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. సంపద సృష్టించి సంక్షేమం, అభివృద్ధిని సమర్థంగా అమలు చేసే విజనరికి ఓటు వేయాలన్నారు. అమరావతి వెలుగు కార్యక్రమం కొనసాగింది. రాజధాని 29 గ్రామాల్లో రైతుల నిరసనలు, ఆందోళనలు కొనసాగుతున్నాయి.

హజ్ యాత్రికులకు రేపు వ్యాక్సినేషన్

గుంటూరు (మెడికల్) మే 4: గుంటూరు, బాపట్ల జిల్లాల నుంచి హజ్ యాత్రకు వెళ్లే యాత్రికుల కోసం ఈ నెల 6వ తేదీ ఉదయం 8 గంటల నుంచి గుంటూరు ప్రభుత్వ సమగ్రాస్పత్రి శుశ్రుతహాల్లో ప్రత్యేక వైద్య పరీక్షల, వ్యాక్సినేషన్ కార్యక్రమం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కే.విజయలక్ష్మీ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ రెండు జిల్లాల నుంచి హజ్ యాత్రకు వెడుతున్న మొత్తం 240 మందికి ఈ వైద్య శిబిరంలో పోలియో, మెదడువాపు, ఇన్‌ఫ్లూయెంజా నివారణ వ్యాక్సిన్లు ఇస్తారని ఆమె తెలిపారు. యాత్రికులు ఈ శిబిరానికి హాజరై వ్యాక్సినేషన్ చేయించుకోవాలని ఆమె కోరారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.4.60 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	144, 153,164
చికెన్ విత్ స్కిన్	280.00
చికెన్ స్కిన్ లెస్	290.00

గుంటూరు సిటీ వార్తలు

◆ గుంటూరు తూర్పు ◆ పశ్చిమ



టీడీపీలో చేరిన మైనార్టీ నేతలతో గల్లా మాధవి

ఓటుతోనే ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోగలం

● పశ్చిమ నియోజకవర్గ కూటమి అభ్యర్థి గల్లా మాధవి

గుంటూరు, మే 4 (ఆంధ్రజ్యోతి) : డబ్బులు, కులాన్ని అడ్డుపెట్టుకొని అక్రమంగా గెలవాలని చూస్తున్న జగన్ రెడ్డికి బుద్ధి చెప్పాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ- బీజేపీ- జనసేన ఉమ్మడి అభ్యర్థి గల్లా మాధవి పిలుపునిచ్చారు. గుంటూరు 42వ డివిజన్ ఎస్‌వీఎన్ కాలనీలో శనివారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించి, స్థానికులతో సమావేశమయ్యారు. ఈసారి ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకొని ఏపీలో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని, ఓటు వేసే ముందు ఓకే క్షణం ఆలోచించి ఓటు వేయాలని, లేకపోతే రాష్ట్రం చాలా నష్టపోతుందని తెలిపారు. గత 5 సంవత్సరాల్లో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందని, అన్ని వర్గాలు నష్టపోయాయని మాధవి గుర్తు చేసారు. రాష్ట్రంలో స్వర్ణయుగం చూడాలంటే టీడీపీని గెలిపించాలని మాధవి కోరారు. కార్యక్రమంలో లంకా ఉదయ్, వేములపల్లి శ్రీరామ్ ప్రసాద్, పెమ్మసాని రవి, నిమ్మల శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

పశ్చిమ మైనారిటీల కోసం ప్రత్యేక డిక్లరేషన్

గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ముస్లింల ఉన్నతే లక్ష్యంగా పని చేస్తానని గళ్ళా మాధవి హామీ ఇచ్చారు. గుంటూరు 20వ డివిజన్ నల్లచెరువులో శనివారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం 19వ డివిజన్ నల్లచెరువులో పర్యటించి ఓటర్లను కలుసుకొని తెలుగుదేశం పార్టీని గెలిపించాలని, సుదీర్ఘ కాలంగా తిష్టవేసిన స్థానిక సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం లోకేష్ బాబు సమక్షంలో టీడీపీలో చేరిన వైసీపీ నేత టెంట్‌హౌస్ బాబు, ఆయన అనుచరులు శనివారం గళ్లా మాధవి సమక్షంలో టీడీపీలో చేరారు. వీరందరికి గళ్లా మాధవి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా గళ్లా మాధవి మాట్లాడుతూ మైనారిటీలకు అండగా ఉంటానని, నియోజకవర్గంలో ముస్లిం మైనారిటీల సంక్షేమం కోసం తాను సొంత మేనిఫెస్టో రూపొందించుకున్నానని చెప్పారు.

గుంటూరు పశ్చిమలో టీడీపీలోకి చేరికలు

గుంటూరు శ్రీనివాసపేటలో మిర్చి యార్డు వైస్ చైర్మన్ ఎస్ఎం సుభానితో పాటు 100 మంది టీడీపీలో చేరారు. వీరందరికి గళ్లా మాధవి, మల్లెల రాజేష్ నాయుడు కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. 32 డివిజన్‌కు చెందిన వైసీపీ నేత కోటితో పాటు 50 మంది టీడీపీలో చేరారు.

నల్లకుంటలో మాధవి ప్రచారం

గుంటూరు 28, 29వ డివిజన్‌లోని నల్లకుంటలో గళ్లా మాధవి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీసీ నాయకుడు కుమ్మర క్రాంతి ప్రచారంలో పాల్గొని ప్రసంగించారు. గుంటూరు పశ్చిమలో వలస పక్షులకు స్థానం లేదని, బీసీలంద రూ గళ్లా మాధవి వెంటే వున్నారని, ఆమెను గెలిపించుకుంటామని అన్నారు. గళ్లా మాధవి మాట్లాడుతూ ఐదేళ్ల వైసీపీ పాలనలో 300 మందికి పైగా బీసీలు దాడులకు గురయ్యారన్నారు. పలువురు బీసీ సోదరులు హత్యకు గురయ్యారని, అందుకే బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం తెచ్చి వారికి అండగా నిలుస్తామని చెప్పారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక బీసీలకు 50 ఏళ్లకే పింఛన్ ఇస్తామని హామీ ఇచ్చారు.



పార్టీలో చేరిన మహిళలతో గల్లా మాధవి

ఎన్‌డీఏ కూటమి విజయంతోనే అభివృద్ధి, సంక్షేమం

● టీడీపీ నేత తాడిశెట్టి మురళీమోహన్

గుంటూరు, మే 4: రానున్న ఎన్నికల్లో ఎన్‌డీఏ కూటమి విజయం సాధిస్తేనే రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం సాధ్యమవుతుందని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి, ప్రత్తిపాడు నియోజకవర్గ ఎన్నికల కో ఆర్డినేటర్ తాడిశెట్టి మురళీ మోహన్ స్పష్టం చేశారు. గుంటూరు పట్టాభిపురంలోని తాడిశెట్టి కార్యాలయంలో స్వర్ణభారతి నగర్‌కు చెందిన వైసీపీ నేతలు తమ అనుచరగణంతో తాడిశెట్టి మురళి మోహన్ సమక్షంలో టీడీపీలో చేరారు. వారందరికి పార్టీ కండువాలు కప్పి ఆయన సాదరంగా ఆహ్వానించారు. అనంతరం మురళీ విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు ప్రతి ఒక్కరూ కంకణ బద్దులై సిద్ధంగా ఉన్నారన్నారు. ఒక్క ఛాన్స్ అని నమ్మబలికి అన్ని వర్గాల ప్రజలకు ప్రత్యక్షపరోక్షంగా నరకం చూపి రాక్షస ఆనందాన్ని పొందిన వైసీపీ నేతలకు తగిన గుణపాఠం చెప్పే సమయం ఆసన్నమైందన్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలో టీడీపీ కూటమి అభ్యర్థి రామాంజనేయులుని భారీ మెజార్టీతో గెలిపించి, రికార్డు సృష్టించాలని మురళీ మోహన్ తెలిపారు. టీడీపీలో చేరిన వారిలో వైసీపీ జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి టీ నరసింహారావు, వైసీపీ జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మంగా, పి కోటి, వెంకటేశ్వర్లు, అర్.గోపి, పులి శ్రీను, రాంబాబు, రవి, జోగి తదితరులు ఉన్నారు.



తాడిశెట్టి మురళీ సమక్షంలో టీడీపీలో చేరిన కార్యకర్తలు

సినీ, రాజకీయ రంగాల్లో తనదైన ముద్ర వేసుకున్న దాసరి

గుంటూరు, మే 4: సినీ, రాజకీయ రంగాల్లో దాసరి నారాయణరావు తనదైన ముద్ర వేసుకున్నారని సినీ దర్శకులు, రచయిత కె.జయకుమార్ అన్నారు. అరండల్‌పేటలోని అవగావాన సంస్థ కార్యాలయంలో శనివారం దర్శక దిగ్గజం దాసరి నారాయణ రావు జయంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 44 ఏళ్ళ పాటు చిత్ర పరిశ్రమలో కొనసాగిన దాసరి ఎంతో మందికి సినీ జీవితాన్ని ప్రసాదించటంతో పాటు చిత్ర పరిశ్రమలో కొనసాగారన్నారు. తెలుగు చలన చిత్ర పరిశ్రమలో ఆయన ఓ ధృవ తార లాంటి వారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి, అమరాచారి, బిళ్లా అశోక్, చంద్రయ్య, సాయిబాబు, రాజశేఖర్, సంపత్ తదితరులున్నారు.

గునపాలకు కూడా భయపడని గుండె ఇది

● గుంటూరు పార్లమెంటు అభ్యర్థి పెమ్మసాని
● ప్రచార రథంపై గులకరాళ్లు విసిరిన అగంతకులు
● అగంతకులకు పెమ్మసాని హెచ్చరికలు

గుంటూరు, మే 4(ఆంధ్రజ్యోతి): 'యథా నాయక.. తథా కార్యకర్త అన్నట్లు ఉంది ఈ వైసీపీ కార్యకర్తల వ్యవహారం. మా మీద గులకరాళ్ల విసిరితే ఏమొస్తుంది బ్రదర్! మీ జగన్ లాగా గులకరాయి వ్యవహారాలు మీరూ మొదలు పెట్టారా? గులకరాయి కాదు గునపాలు ఎదురొచ్చినా భయపడే గుండె కాదు ఇది.. అని గుంటూరు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. ఎన్నికల పర్యటనలో భాగంగా ఆయన నగరంలోని తూర్పు నియోజకవర్గంలో శనివారం ప్రచారం నిర్వహించారు. అసెంబ్లీ అభ్యర్థి మోహమ్మద్ నజీర్‌తో కలిసి వెంకటాద్రిపేట, నెహ్రూనగర్, మోతిలాల్ నగర్, ఇజ్రాయిల్ పేట, గాంధీనగర్, పాత గుంటూరు, వినోబా నగర్, పొన్నూరు రోడ్, లాంచెస్టర్ రోడ్లు, సంగడిగుంట, లాలాపేట, గుంటూరువారితోట, ఓల్డ్ క్లబ్ రోడ్, కొత్తపేట, శనక్కాయల ఫ్యాక్టరీ తదితర ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. ఎండ తీవ్రతను సైతం లెక్కచేయని ప్రజలు కూటమి నాయకులకు స్వాగతం పలికారు.

రోడ్ షోలో భాగంగా ప్రజలను కలుస్తూ, వారి సమస్యలను పెమ్మసాని అడిగి తెలుసుకు న్నారు. ఈ క్రమంలో శనివారం సాయంత్రం పెమ్మసాని వాహనంపై కొందరు అగంతకులు గులకరాళ్లు విసిరారు. దాంతో పెమ్మసాని వారికి హెచ్చరికలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను వైఎస్ఆర్ కొడుకును, నాకు ఒక్కసారి అవకాశం ఇవ్వండి అని రాష్ట్రమంతా పర్యటన చేసిన జగన్‌ను నమ్మి ఏపీ ప్రజలు ఓటు వేశారన్నారు. కూల్చివేతలతో పాలన ప్రారంభించిన జగన్ లాంటి నాయకున్ని చరిత్రలో తాను ఎప్పుడూ చూడలేదన్నారు. వైసీపీ ప్రభుత్వానికి ఎంతసేపు కక్ష సాధింపు చర్యలే తప్ప వేరే పని లేదన్నారు. ఎప్పుడూ వినని కొత్త, వింత బ్రాండ్లతో మద్యం సీసాలను మార్కెట్లోకి వదిలి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నాడని విమర్శించారు. పరిపాలన చేయమని 151 సీట్లు ఇస్తే ఈ జగన్ ఇంట్లో పడుకొని నిద్రపోతూ, మెలకువ వచ్చినపుడల్లా పన్నులు పెంచి ప్రజలపై భారం



గుంటూరు తూర్పులో రోడ్ షో నిర్వహిస్తున్న పెమ్మసాని, నసీర్

మోపుతుంటారన్నారు. 2019కి ముందు, తర్వాత ఉన్న కరెంటు బిల్లులు, బస్ ఛార్జీలు, పెట్రోల్, డీజిల్ ధరలు, తదితరాలను ప్రజలు ఒక్కసారి గుర్తు చేసుకోవాలని కోరారు. పట్టాలు లేని వారికి ఇళ్ల పట్టాలను, ఇల్లు లేని వారికి టిట్కో నివాసాలు అందించేలా కృషి చేస్తానన్నారు.

పారిశ్రామికవేత్తల డొనేషన్లు అవినాశ్ పాలు

● గుంటూరు పార్లమెంటు అభ్యర్థి పెమ్మసాని ఆరోపణ

గుంటూరు, మే 4(ఆంధ్రజ్యోతి): కరోనా సమయంలో పరిశ్రమాధిపతులు ఇచ్చిన రూ.240 కోట్లు అవినాశ్‌రెడ్డి పరమయ్యాయని గుంటూరు పార్లమెంటు టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ ఆరోపించారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో అసెంబ్లీ కూటమి అభ్యర్థి మొహమ్మద్ నసీర్‌తో కలిసి శనివారం ఆయన ప్రచారంలో మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో పరిశ్రమాధిపతులు ఇచ్చిన డొనేషన్లు ఎంపీ అవినాశ్‌రెడ్డికి సీఎం జగన్మోహన్‌రెడ్డి ఇప్పించారని విమర్శించారు. అది వాస్తవం కాదని చెప్పే ధైర్యం జగన్మోహన్ రెడ్డికి ఉందా అని ఆయన సవాల్ చేశారు. పేద ప్రజల కోసం పారిశ్రామికవేత్తలు డొనేషన్లు ఇవ్వగా అవినాష్‌రెడ్డి ద్వారా బినామీలకు జగన్ రెడ్డి పంచారన్నారు. ఆ డొనేషన్ల లెక్కలు మొత్తం తమ దగ్గర ఉన్నాయని, తాము అధికారంలోకి వచ్చాక వాటిని ప్రజలకు వివరిస్తామని అన్నారు.

నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న వైసీపీ నాయకులు

● టీడీపీ కార్యకర్తలపై పోలీసుల వేధింపులు
● హోమ్ ఓటర్ల బాక్సులకు సీల్ లేకుండా తాళం
● కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన డాక్టర్ పెమ్మసాని, రామాంజనేయులు

గుంటూరు(కార్పొరేషన్), మే 4 : ప్రతిపాడు నియోజకవర్గంలో వైసీపీ నాయకులు నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని, అందుకు ఎన్నికల సిబ్బంది, పోలీసులు సహకరిస్తున్నారని, ప్రతిపాడు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి ఆంజనేయులు ఆరోపించారు. గుంటూరు ఎంపీ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్‌తో కలిసి వెళ్లి శనివారం కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డికి రామాంజనే యులు ఫిర్యాదు చేశారు. ఆయన కలెక్టరేట్ వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 85 సంవత్సరాలు నిండిన హోమ్ ఓటర్ల బ్యాలెట్ బాక్సలకు సంబంధించి సీల్ వేయకుండా, కేవలం తాళం మాత్రం వేశారని తెలిపారు. ఆ విధంగా తాళం వేస్తే మరలా తీసి ఆ ఓట్లను ఏ విధంగానైనా మార్చవచ్చు అన్న అనుమానాన్ని ఆయన వ్యక్తం చేశారు. అదేవిధంగా తన నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులపై పోలీసుల వేధింపులు ఎక్కువయ్యాయన్నారు. పార్టీకి సంబంధించిన కరపత్రాలను తీసుకెళ్తున్నప్పటికీ వాహనాలను తనిఖీ చేసి సీజ్ చేస్తున్నారన్నారు. కరపత్రాలు ఎన్నికల ఖర్చులో చూపించడం జరిగిందని, అలాంటప్పుడు మా పార్టీ కార్యకర్తల



కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డికి ఫిర్యాదు చేస్తున్న డాక్టర్ పెమ్మసాని, రామాంజనేయులు తదితరులు

వాహనాలను ఎందుకు సీజ్ చేస్తున్నారని ప్రశ్నించారు. ముట్లూరు గ్రామానికి చెందిన ఎంపీటీసీ కారును సీజ్ చేశారని, స్క్వాడ్ అధికారి రమాదేవి ఒక నక్సలైట్‌గా చూస్తున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చామన్నారు. వీటన్నిటిపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. ఎంపీ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ అధికారులు ఈ విధంగా వ్యవహరిస్తే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. బ్యాలెట్ బాక్సులకు సీల్ వేయాల్సిందేనని, తాళాలు వేస్తే కుదరదన్నారు. పార్టీ కార్యకర్తల కార్లను సీజ్ చేయొద్దని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామన్నారు.

లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించిన అందరికి పెన్షన్లు మంజూరు చేయాలి

గుంటూరు(విద్య), మే 4 : ఈ ఏడాది మార్చి, ఏప్రిల్ నెలల్లో లైఫ్ సర్టిఫికెట్లు ఉప ఖజానా కార్యాలయంలో స్వయంగా అందజేసిన పెన్షనర్లకు వేలిముద్రలు పడలేదని సాంకేతిక కారణంతో సీఎఫ్ఎంఎస్‌లో అప్లోడ్ చేయుటకు నిరాకరించారని లైఫ్ సర్టిఫికెట్లు అందజేసిన వారందరికి పెన్షన్లు మంజూరు చేయాలని ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర శాఖ అధ్యక్షుడు శాస్త్రి, ట్రెజరర్ నాగరాజు, ఆర్గనైజింగ్ కార్యదర్శులు లవకుమార్, నారాయణరావు, సుబ్బారావు తదితరులు విజ్ఞప్తి చేశారు. సాంకేతిక కారణాలు చూపి పెన్షన్ నిలిపివేయడం సరికాదన్నారు. ఈ మేరకు విజయవాడలోని ట్రెజరీ శాఖ సంచాలకులు ఎన్.మోహనరావుకు సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు. లైఫ్ సర్టిఫికెట్లు ఇచ్చిన వారందరికీ ఏప్రిల్ నెల పెన్షన్ విడుదలకు అనుమతి మంజూరు చేస్తూ ట్రెజరీ శాఖకు ఆదేశాలు ఇచ్చి బిల్లులు సీఎఫ్ఎంఎస్‌కు పంపడానికి ఆయన సుముఖత వ్యక్తం చేశారని పేర్కొన్నారు.

పోలీస్ కుటుంబసభ్యులకు చెక్కుల అందజేత

గుంటూరు, మే 4: ఇటీవల కాలంలో పోలీసు డిపార్టుమెంట్‌లో పని చేస్తూ అనారోగ్యం కారణంగా మరణించిన పోలీసు కుటుంబసభ్యులకు సుమారు రూ.3 లక్షల 75 వేల రూపాయల చెక్కులను ముగ్గురు కుటుంబ సభ్యులకు అడ్మిన్ అడిషనల్ ఎస్పీ జీవీ రమణమూర్తి అందజేశారు. గుం టూరు ఆర్మ్‌డ్ రిజర్వ్ హెడ్ క్వార్టర్‌లో పనిచేస్తూ అనారోగ్యంతో బాధపడు తూ మార్చి 27న ప్రసాద్‌రావు మృతి చెందారు. ఆయన సతీమణి రమ్య కృష్ణకి రూ.లక్ష చేయూత చెక్కును, విడోఫండ్ 50వేలు, ఫ్లాగ్ ఫండ్ 25 వేలు గల చెక్కులను అందించారు. అలాగే కే శివశంకర్ రావు పెదకాకాని పీఎస్‌లో పనిచేస్తూ గత ఏడాది నవంబరు 17న గుండెపోటుతో మరణిం చారు. ఈ సందర్భంగా లక్ష రూపాయల చేయూత చెక్కును మరణించిన ఏఎస్ఐ కుమార్తె కే జ్యోతికి అందించారు. సీహెచ్ శ్రీనివాసరావు జిల్లా పోలీస్ ఆఫీసు నందు డీసీఆర్బీలో పనిచేస్తూ గత జనవరి 16న గుండె పోటుతో మరణించారు. జిల్లా అడ్మిన్ అడిషనల్ ఎస్పీ జీవీ రమణమూర్తి చేతుల మీదుగా లక్ష రూపాయలు గల అడిషనల్ కార్పస్ ఫండ్ చెక్కును కానిస్టేబుల్ సతీమణి పద్మజాకి అందజేశారు. ఈ కార్యక్రమంలో గుంటూ రు డీపీవో ఏవో వెంకటేశ్వరావు, పి.సెక్షన్ సూపరింటెండెంట్ రమాదేవి, హసేన్ ఇతర ముఖ్యఅధికారులు పాల్గొన్నారు.



చెక్కులు అందుకున్న బాధిత కుటుంబసభ్యులతో అదనపు ఎస్పీ రమణ మూర్తి

అలరించిన శాస్త్రీయ సంగీత కచేరి

గుంటూరు(తూర్పు), మే 4 : స్థానిక లక్ష్మీపురం శ్రీ త్యాగరాజ సాంస్కృతిక సంఘం మాసోత్సవాల్లో భాగంగా శ్రీ త్యాగరాజ స్వామి కళావేదికగా కార్యదర్శి వల్లూరి కృష్ణ కిషోర్ ఆధ్వర్యంలో శ్రీ త్యాగరాజ స్వామి 257వ జయంతి సందర్భంగా శనివారం బ్రహ్మశ్రీ డాక్టర్ తాడేపల్లి లోకనాథ శర్మ, తెనాలి వారి శాస్త్రీయ సంగీత గాత్రకచేరీ వీనుల విందుగా జరిగింది. వీరికి వయోలిన్‌పై గాయత్రీ వరేణ్య, విశాఖపట్నం, మృదంగంపై పెరవలి జయభాస్కర్, హైదరాబాద్ వారు చక్కటి వాయిద్య సహకారాన్ని అందించారు. కళాకారులను ఉపాధ్యక్షులు ఎస్.గిరిజాశంకర్, కోశాధికారి రవీంద్రనాథ్ కార్యదర్శి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.



కచేరిలో పాల్గొన్న కళాకారులు

వైసీపీ ప్రభుత్వ పాలనతో తిరోగమనంలో అభివృద్ధి

గుంటూరు, మే 4: వైసీపీ ప్రభుత్వ పాలనతో రాష్ట్రంలో అభివృద్ధి జరగకపోగా తిరుగమనంలోకి వెళ్ళిందని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ తూర్పు నియోజకవర్గ అభ్యర్థి షేక్ మస్తాన్‌వలి విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఆయన పొన్నూరు రోడ్డులోని ఆలీనగర్, బ్రహ్మానందరెడ్డి స్టేడియం ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రత్తయ్య, రామకృష్ణ, షేక్ మౌలాలి పలువురు నాయకులున్నారు. పశ్చిమ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ రాచకొండ జాన్‌బాబు విస్తృత ప్రచారం చేస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం అరండల్‌పేట, పొట్టి శ్రీరాములునగర్, భారత్‌పేట, కొండయ్య కాలనీ ప్రాంతాల్లో ఇంటింటికి పర్యటించి కాంగ్రెస్ సంక్షేమ పథకాల కరపత్రాలను అందించారు.

ఆకట్టుకున్న శ్రీకృష్ణార్జునయుద్ధం నాటకం

గుంటూరు(తూర్పు), మే 4: స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం అన్నమయ్య కళావేదికపై ఈశ్వర వరప్రసాద పరిషత్తు సహకారంతో శ్రీ లక్ష్మీనరసింహ నాట్యమండలి ధర్మపురి ఆధ్వర్యంలో చిలకమర్తి లక్ష్మీనరసింహం పంతులు రచన, డాక్టర్ సంగనభట్ల నరసయ్య దర్శకత్వంలో శ్రీ కృష్ణార్జున యుద్ధం పౌరాణిక పద్య నాటక ప్రదర్శన ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నది. శ్రీకృష్ణుడిగా డాక్టర్ నరసయ్య, అర్జునుడిగా నరహరి శర్మ, గయుడు, సాచ్చకిగా బొజ్జ రాజగోపాల్ శర్మ, నారదుడిగా సంగనభట్ల రామకృష్ణ య్య వారి పాత్రలకు న్యాయం చేశారు. పుడమి గ్రూపు ముత్తవరపు సురేష్, ప్రముఖ రంగస్థల, సినీ నటులు దర్శకుడు వైయస్ కృష్ణేశ్వ రరావు ముఖ్య అతిథులుగా పాల్గొని పాత్రదారులను, సాంకేతిక నిపుణులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో దేవస్థానం పాలకమండలి అధ్యక్షుడు సీహెచ్ మస్తానయ్య, సాహితవేత్త మోదుగుల రవికృష్ణ, సెట్లం చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఎదురెదురు ద్విచక్ర వాహనాలు ఢీ

● ఒకరు మృతి.. మరొకరికి తీవ్ర గాయాలు

గుంటూరు, మే 4 : ఈస్ట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఏటుకూరు బైపాస్ వివాహ కన్వెన్షన్స్ ఎదురుగా రెండు బైకులు ఢీకొనడంతో ఒకరు మృతి చెందారు. ఈ ఘటనలో నల్లచెరువు ఏడోలైనుకు చెందిన వంగపల్లి బాల చంద్రశేఖర్‌రావు(26) మృతి చెందాడు. శనివారం రాత్రి చంద్రశేఖర్‌రావు ద్విచక్రవాహనంపై జాతీయ రహదారి నుంచి నగరంలోకి వస్తున్నాడు. అదే సమయంలో సంగడిగుంట ఎల్ఆర్ కాలనీకి చెందిన మల్లె బాలయ్య ద్విచక్ర వాహనానికి బంక్‌లో పెట్రోల్ కొట్టించుకుని జాతీయ రహదారి మీదకు వెళ్ళేందుకు రాంగ్‌రూట్‌లో వెళుతుండగా రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఇరువురిని జీజీహెచ్‌కు తరలించగా చంద్రశేఖర్‌రావు జీజీహెచ్‌కు వచ్చే సరికే మృతి చెందాడు. మృతుడు చంద్రశేఖర్ రావు డిగ్రీ వరకు చదువుకుని ప్రస్తుతం ఖాళీగా ఉంటున్నాడు. గాయపడ్డ బాలయ్యకు ప్రాణాపాయం తప్పింది. ఈస్ట్ ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

గొప్ప పోరాటయోధుడు టిప్పుసుల్తాన్

● టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాడిశెట్టి

గుంటూరు(తూర్పు), మే 4 : బ్రిటీష్ వారితో పోరాడి కదనరంగంలోనే కన్నుమూసిన గొప్పపోరాట యోధుడు టిప్పుసుల్తాన్ అని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాడిశెట్టి మురళిమోహన్ కొనియాడారు. ముస్లిం హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ప్రముఖ చరిత్రకారులు సయ్యద్ నజీర్ అహమద్ రచించిన మైసూరు పులి టిప్పుసుల్తాన్ పుస్తక ఆంగ్ల అనువాదాన్ని శనివారం పట్టాభిపురంలో ఆయన కార్యాలయంలో తాడిశెట్టి మురళిమోహన్ ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముస్లిం హక్కుల పోరాట సమితి అధ్యక్షులు షేక్ ఖాజావలీ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా తాడిశెట్టి మురళి మాట్లాడుతూ బ్రిటీషర్లను దేశం నుంచి తరిమికొట్టడానికి టిప్పు సుల్తాన్ దీర్ఘకాలంగా పోరాడారని గుర్తుచేశారు. అంతేగాక టిప్పుసుల్తాన్ అన్ని మతాలను సమానంగా గౌరవించారని, ఆయన మంత్రివర్గంలో ఎక్కువ శాతం హిందువులు ఉండేవారని వివరించారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు షేక్ బాషా, షేక్ షాకీర్, షేక్ యాసిన్, టీడీపీ సీనియర్ నాయకులు పాలవర్తి రాము పాల్గొన్నారు.

మాయాబజార్ కార్మికులకు తోడుగా ఉంటాం

● తూర్పు నియోజకవర్గ కూటమి అభ్యర్థి నసీర్

గుంటూరు, మే 4 (ఆంధ్రజ్యోతి): మాయాబజార్ కార్మికులకు అన్ని విధాలా తోడుగా వుంటానని గుంటూరు తూర్పు నియోజకవర్గ కూటమి అభ్యర్థి మొహమ్మద్ నసీర్ భరోసా ఇచ్చారు. మాయాబజార్లో కూటమికు మద్దతుగా ఏర్పాటు చేసిన బేరింగ్ అసోసియేషన్ ఆత్మీయ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే నంబూరు సుభాని, మాజీ డిప్యూటీ మేయర్ గౌస్, హాజీ షౌకత్, కార్పొరేటర్ మీరావలి, చిస్టీలతో కలిసి ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో నసీర్ మాట్లాడుతూ మాయాబజార్ బేరింగ్ వర్కర్లకు ఎప్పుడు తోడుగా ఉంటానని చెప్పారు. గత ఐదు సంవత్సరాలుగా పనులు లేక ప్రతి ఒక్క కార్మికుడు, వ్యాపారి ఆర్థికంగా నష్టపోయారన్నారు, జగన్మోహన్ రెడ్డి రాక్షస పాలన వల్ల వ్యాపార వ్యవస్థలన్నీ అతలాకుతలమై పోయాయన్నారు. స్థానిక ఎమ్మెల్యే ముస్తఫా తూర్పు నియోజకవర్గానికి, మాయాబజార్ కార్మికులకు చేసిందేమీ లేదన్నారు. గత ఎమ్మెల్యేలు గుంటూరుకు తమ వంతుగా ఏదో ఒకటి చేశారు కానీ ఎమ్మెల్యే ముస్తఫా 10 సంవత్సరాలుగా చేసిందేమీ లేదన్నారు. ఈ విషయం అర్థమయ్యే ఆయన కూతురిని రంగంలోకి దించి ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నాడన్నారు. పది సంవత్సరాలుగా గుంటూరు యువతను నాశనం చేస్తూ గుంటూరును గంజాయి హబ్‌గా మార్చేశారని ఆరోపించారు. వక్ఫ్‌బోర్డు ఆస్తుల్ని కూడా తన అల్లుడికి కట్ట పెట్టడానికి ప్రయత్నించారన్నారు. చాలాకాలంగా ఒక్క రూపాయి కూడా ఫీజు వసూలు చేయకుండా పేద పిల్లలను తీర్చిదిద్దేందుకు నడుపుతున్న అంజుమన్ స్కూల్‌ను తన తమ్ముడుకి కట్టబెట్టి ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరు రానున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్థులైన తనను, పెమ్మసాని చంద్రశేఖర్‌ను సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపియాలని కోరారు. ఈ కార్యక్రమంలో డేగల ప్రభాకర్, వనమా నరేంద్ర, చిట్టాబత్తిన చిట్టిబాబు, వేములకొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



బేరింగ్ వర్కర్ల సమావేశంలో మాట్లాడుతున్న నసీర్

కూటమి గెలుపునకు సైనికుల్లా పనిచేయాలి: నసీర్

ఎన్డీఏ కూటమి అభ్యర్థుల గెలుపునకు ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాలని నసీర్ కోరారు. ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్‌తో కలిసి శనివారం ఆయన రోడ్‌షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ పాలనలో జగన్‌రెడ్డి పేదలను పేదలుగానే వుంచుతూ తాను ఆస్తులు పోగేసుకున్నాడని అన్నారు. సంక్షేమ పథకాలకు కోతలు పెడుతూ ఆ సొమ్మును ఆయన బినామీలకు తరలించుకున్నాడన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు అందిస్తామన్నారు.

అధికారులు అప్రమత్తంగా విధులు నిర్వహించాలి

● కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

గుంటూరు(కార్పొరేషన్), మే 4 : ఎన్నికల ప్రక్రియ సజావుగా జరగడంలో ఈవీఎంల కమిషనింగ్‌కి అత్యంత ప్రధానమైన పాత్ర ఉంటుందని, విధులు కేటాయించబడిన అధికారులు అప్రమత్తంగా విధులు నిర్వహించాలని గుంటూరు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. శనివారం గుంటూరు తూర్పు నియోజకవర్గ పరిధిలోని ఈవిఎంల కమిషనింగ్ సెంటర్ అయిన ఏసీ కాలేజిని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కీర్తి చేకూరి, అసిస్టెంట్ కలెక్టర్ పవార్ స్వప్నిల్ జగన్నాద్, ఐటి నోడల్ అధికారి రఘులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తొలుత ఒక్కో ఈవిఎం కమిషనింగ్‌కు ఎంత సమయం పడుతుంది, ఎంతమంది సిబ్బంది కేటాయించింది తదితర వివరాలను రిటర్నింగ్ అధికారి కీర్తి చేకూరిని అడిగి తెలుసుకొని, మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో ఈవిఎంల కమిషనింగ్ కీలకమని ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా విధులు నిర్వహించాలన్నారు. కమిషనింగ్ చేసిన వాటిని మాక్ పోల్ చేయాలన్నారు. కమిషనింగ్‌లో సమస్య ఎదురైనా వెంటనే టెక్నికల్ సిబ్బంది, మాస్టర్ ట్రైనర్ల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అనంతరం ఎన్నికల ముందు రోజు తూర్పు నియోజకవర్గ పోలింగ్ అధికారులకు ఏసీ కాలేజిలోనే ఈవీఎంలు, ఇతర పోలింగ్ సామగ్రి డిస్ట్రిబ్యూషన్ జరుగుతుందని, డిస్ట్రిబ్యూషన్‌కు సెక్టార్ అధికారుల వారిగా బాధ్యతలు కేటాయించాలని రిటర్నింగ్ అధికారికి సూచించారు.



ఏసీ కళాశాలలో ఈవీఎంల కమిషనింగ్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, పక్కన కమిషనర్ కీర్తి చేకూరి

ప్రచారానికి నిర్ణీత గడువు లోపు అనుమతులు : కలెక్టర్

గుంటూరు, మే 4 (ఆంధ్రజ్యోతి): ప్రింట్, ఎలక్ట్రానిక్ మాధ్యమాల ద్వారా వివిధ రాజకీయ పార్టీలు ప్రచారం చేసుకునేందుకు ప్రీ సర్టిఫికేషన్ కోసం దరఖాస్తు చేసుకున్న వాటిని పరిశీలించి నిర్ణీత గడువులోపు అనుమతులు జారీ చేయాలని జిల్లా కలెక్టర్, మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ చైర్మన్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. కలెక్టర్ ఛాంబర్‌లో శనివారం ఎంసిఎంసి కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రీ సర్టిఫికేషన్‌లు నిర్ణీత సమయంలో పరిశీలించి జారీ చేయాలని కోరారు. పత్రికలలో వచ్చే చెల్లింపు వార్తలపై పరిశీలించి సంబంధిత రిటర్నింగ్ అధికారులకు పంపేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సోషల్ మీడియాలో వచ్చే రాజకీయ ప్రచార కార్యక్రమాలను పరిశీలించాలన్నారు. ఏదైనా అవాస్తవ వార్తలు సోషల్ మీడియాలో వచ్చినట్లయితే వాటిపై తగు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ పవార్ స్వప్నిల్ జగన్నాథ్, కమిటీ సభ్యులు సాంబశివరావు, రమేష్ చంద్ర, రవి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

జూలై 25 నుంచి అంతర్జాతీయ సదస్సు

గుంటూరు(విద్య), మే 4 : యువ నిపుణుల ఆలోచనలతో రూపొందించే నూతన ఆవిష్కరణల కోసం ఆర్వీఆర్ అండ్ జేసీ ఆధ్వర్యంలో జూలై 25 నుంచి 27వ తేదీ వరకు అంతర్జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు కళాశాల కార్యదర్శి రాయపాటి గోపాలకృష్ణ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భారతదేశంలో నిర్వహించే తొలి అంతర్జాతీయ సదస్సు నిర్వహణకు అమెరికాలోని ప్రధాన కార్యాలయం నుంచి తమ కళాశాల ఐఈఈఈ, ఐఈఎస్, స్టూడెంట్ చాప్టర్ కు బాధ్యతలను కేటాయిస్తూ నిధులు అందజేయడం జరిగిందని తెలిపారు. హైదరాబాద్‌లోని బేగంపేటలో గల ప్లాజా హోటల్‌లో జరగనున్నట్లు తెలిపారు. సదస్సుకు సంబంధించి ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ కోసం https://syp.ieee-ies.org అనే వెబ్‌సైట్‌ను ఆవిష్కరించారు. 'గ్రీన్ ఎనర్జీ టెక్నాలజీస్, అవకాశాలు, సవాళ్లు, పరిష్కారాలు' అనే ప్రధాన అంశంపై అంతర్జాతీయ సదస్సు జరగనుందని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్, అకడమిక్ అండ్ ఆర్ అండ్ డి డైరెక్టర్ డాక్టర్ కె.రవీంద్ర, కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్ అండ్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ ఎన్వీ శ్రీనివాసరావు, కార్యక్రమ నిర్వహణ కమిటీ చైర్‌పర్సన్ డాక్టర్ పి. త్రిపుర, ఐఈఎస్ స్టూడెంట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



పోస్టర్స్ ఆవిష్కరిస్తున్న రాయపాటి గోపాలకృష్ణ తదితరులు

- బెదిరించి, భయపెట్టి మద్యాన్ని కాజేస్తున్న వైసీపీ నేతలు
- ఒక్కో షాపు నుంచి రోజుకు 20 కేసుల మద్యం డిమాండ్
- ఇస్తేనే ఉద్యోగాలు.. లేకుంటే కష్టమే
- ఇప్పటికే ఇంటి దారి పట్టిన పలువురు ఉద్యోగులు
- చూసీ చూడనట్లు వదిలేస్తున్న సెబ్ అధికారులు
- పట్టుకున్నా.. ప్రతిపక్షాల వారైతేనే కేసులు

మద్యంపై.. పెత్తనం



● గుంటూరు డిపో పరిధిలోని ఒక మద్యంషాపులో పనిచేస్తున్న సూపర్‌వైజర్ ఇటీవల తన ఉద్యోగానికి రాజీనామా చేశాడు. ఏమిటా అని ఆరా తీయగా అధికారపార్టీ నేతల ఒత్తిడి భరించలేక అతడు రాజీనామా చేసినట్లు తెలుస్తోంది. ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైననాటి నుంచి రోజుకు 15- 20 కేసుల మద్యం ఇవ్వాలని డిమాండ్ చేస్తుండడంతో తాను ఇవ్వలేక, వారి బెదిరింపులు తట్టుకోలేక ఉద్యోగానికి రాజీనామా చేసేశాడు.

● పెదకూరపాడు నియోజకవర్గంలో ఇటీవల ఒక షాపు సూపర్‌వైజర్ మద్యం కేసులు తరలిస్తూ సెబ్ అధికారులకు దొరికిపోయాడు. అతడు అధికార పక్షానికి మద్యం సరఫరా చేస్తుండడంతో వారు చూసీ చూడనట్లు వదిలేశారు. పట్టపగలు రెడ్ హ్యాండెడ్‌గా దొరికి పోవడంతో కేసు పెట్టక తప్పని పరిస్థితి ఏర్పడడంతో ఆ ఉద్యోగికి బదులు వేరొకరిపై కేసు నమోదు చేశారు. దొరికిన సమయంలో లభించిన వాహనం స్థానే వేరొక డొక్కు వాహనాన్ని చూపించి స్వాధీనం చేసుకున్నారు.

- ఇవి ఉమ్మడి గుంటూరు జిల్లాలో జరిగిన రెండు వేరువేరు ఘటనలు. మద్యం షాపులపై అధికారపార్టీనేత ఒత్తిళ్లు.. అధికార పార్టీకి సహకరిస్తున్న అధికారుల వైఖరికి ఈ రెండు ఘటనలు అద్దంపడుతున్నాయి.

గుంటూరు, మే 4(ఆంధ్రజ్యోతి): ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ మద్యానికి డిమాండ్ పెరుగుతోంది. ఆ డిమాండుకు సరిపడా మద్యాన్ని స్వాధీనం చేసుకునేందుకు దూకుడుగా వ్యవహరిస్తోంది. జిల్లాలో వున్న మద్యం షాపుల్లో లభించే మద్యాన్ని తమకే దక్కేలా ఉద్యోగులపై ఒత్తిడి చేస్తోంది. ఒక్కో షాపు నుంచి రోజుకు 15 నుంచి 20 కేసుల మద్యాన్ని తమకు ఇవ్వాలని డిమాండ్ చేస్తోంది. అలా ఇవ్వనివారిని అధికారపార్టీ నేతలు తీవ్రంగా బెదిరిస్తున్నారు... భయపెడుతున్నారు. అవసరమైతే ఉద్యోగులను అదుపులోకి తీసుకుని(కొన్ని చోట్ల కిడ్నాప్ చేసి) హెచ్చరిస్తున్నారు. దీంతో ఉద్యోగులు చేసేదేమీ లేక అధికారపార్టీకి సెరండర్ అయిపోయి మద్యం సరఫరా చేస్తున్నారు.

అధికంగా అమ్మరాదని ఎక్సైజ్ శాఖ ఆదేశాలు

ఇదిలా వుండగా ఎన్నికల సమయంలో ఎక్కువ మద్యం అమ్మకూడదని ఎక్సైజ్ అధికారులు ఆదేశాలు జారీ చేస్తున్నారు. రోజువారీ అమ్మకాల కంటే అదనంగా 10 శాతానికి మించి అమ్మకాలు జరగకూడదని చెబుతున్నారు. అంతకు మించి అమ్మకాలు జరిగితే జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎదుట హాజరై వివరణ ఇచ్చుకోవాలని ఆదేశాలు జారీ చేస్తున్నారు. ఒకరికి ఒక సీసాకు మించి మద్యం మాత్రమే ఇవ్వాలని ఆ ఆదేశాల్లో పేర్కొన్నారు. అయితే ఈ ఆదేశాలన్నీ ప్రతిపక్షాలకు మద్యం సరఫరా విషయంలోనే అని తెలుస్తోంది. అధికారపక్షం విషయంలో ఎక్సైజ్ శాఖ, ఎస్ఈబీ అధికారులు చూసీ చూడనట్లే వ్యవహరిస్తున్నట్లు జరుగుతున్న ఘటనలు చెబుతున్నాయి. జిల్లాస్థాయిలో ఎక్సైజ్ అధికారులను తమకు అనుకూలంగా వుండేవారినే నియమించుకున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వ సలహాదారు, వైసీపీ కీలక నేతకు అత్యంత సమీప బంధువు ఒకరిని గుంటూరు జిల్లాలో మద్యం సరఫరాకు సంబంధించిన జిల్లా అధికారిగా నియమించడం ఆ వాదనకు బలం చేకూరుస్తోంది. అయితే అధికార పార్టీ మద్యం డిమాండు అత్యధికంగా వుంటోంది. ఏ చిన్న సభ, సమావేశం పెట్టినా ఒక్కో షాపు నుంచి 20 కేసుల మద్యం ఇవ్వాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఆ డిమాండు ఎక్సైజ్ శాఖ జారీ చేసిన ఆదేశాలకంటే ఎక్కువగా ఉండడంతో ఉద్యోగులు మద్యం ఇవ్వలేక పోతున్నారు. అలా ఇవ్వలేని ఉద్యోగులపై వైసీపీ తీవ్రస్థాయిలో బెదరింపులకు పాల్పడుతోంది.

ఇంటికి సరఫరా చేస్తే రూ.20 అదనం

ఎన్నికల సమయాన్ని ఆసరా చేసుకుని సెబ్ అధికారులు షాపు ఉద్యోగులను దండుకుంటున్నారు. ఒక్కో షాపు నుంచి నెలకు రూ.10వేలు వసూలు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ అదనపు సొమ్మును సంపాదించేందుకు షాపు ఉద్యోగులు అడ్డదారి తొక్కాల్సి వస్తోంది. అధికారపార్టీ కోరిన విధంగా షాపు దగ్గరే మద్యం ఇస్తే.. సీసాకు రూ.10 అదనంగా ఇస్తారు. అదే మద్యం కేసులు నేరుగా వారు కోరిన చోటకి వెళ్లి డెలివరీ చేస్తే సీసాకు రూ.20 ఇస్తున్నారు. దీంతో చాలామంది షాపు ఉద్యోగులు వారే నేరుగా మద్యం సరఫరా చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇదిలా వుండగా ప్రతిపక్ష పార్టీ నేతల నుంచి కూడా మద్యం డిమాండు విపరీతంగా పెరుగుతోంది. దీంతో కొంతమంది వారికి కూడా మద్యం సరఫరా చేసి సొమ్ము చేసుకుంటున్నారు. ఇలా మద్యం సరఫరా చేస్తూ ఇటీవల కాలంలో అనేకమంది ఎస్ఈబీ అధికారుల కంటపడినా వారిని చూసీచూడనట్లు వదిలేస్తున్నారు. ప్రతిపక్షాలకు మద్యం సరఫరా చేస్తుంటే మాత్రం కేసులు పెడుతున్నారని, అధికార పక్షానికి సంబంధించినవారైతే కేసులు పెట్టకుండా వదిలేస్తున్నారని ఉద్యోగులు వాపోతున్నారు. ఈ పరిస్థితుల్లో తాము ఏం చేయాలో తెలియక అనేకమంది ఉద్యోగాలకు గుడ్‌బై చెబుతున్నారు.

సెంట్రల్ ఎక్స్ఛేంజీలు ఏమిటో?

- పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియపై అనుమానాలు
- సీలు తీయడం.. బ్యాలెట్ల పరస్పర మార్పులపై ఆందోళన

గుంటూరు, మే 4(ఆంధ్రజ్యోతి): పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియలో ఎన్నికల సంఘం తెచ్చిన సెంట్రల్ ఎక్స్ఛేంజీలు అందరిని భయాందోళనకు గురి చేస్తున్నాయి. ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్‌ని ఫెసిలిటేషన్ సెంటర్‌లోని బాక్సుల్లో వేసిన తర్వాత ఏ రోజుకు ఆ రోజు వాటిని నియోజకవర్గాల వారీగా వేరు చేయనుండటమే. ఇందుకోసం బాక్సు సీలు తప్పక తెరవాల్సిన పరిస్థితి. అంతేకాకుండా వాటిని ఈ నెల 10న జరిగే మూడో సెంట్రల్ ఎక్స్ఛేంజీలో జిల్లాల వారీగా పరస్పరం బదిలీ చేసుకోవాల్సి ఉంటుంది. ఈ క్రమంలో ఎక్కడ చిన్న పొరపాటు జరిగినా ఓటు సంబంధిత నియోజకవర్గం ఆర్‌వో కార్యాలయానికి చేరే అవకాశం ఉండదు. గతంలో ఉద్యోగికి ఎక్కడ పోస్టల్ బ్యాలెట్ ఓటు ఉంటుందో అక్కడికి వెళ్లి వేసేవారు. దాంతో బ్యాలెట్ బాక్సుని గడువు ముగియగానే ఏజంట్ల సమక్షంలో సీలువేసి స్ట్రాంగ్ రూంకు తరలించేవారు. ఓట్ల లెక్కింపు రోజున ఆర్‌వో టేబుల్ వద్ద మొదట వీటినే లెక్కించేవారు. ఈ దఫా ఎన్నికల సంఘం సెంట్రల్ ఎక్స్ఛేంజీ విధానాలను అమల్లోకి తెచ్చింది. దీనిపై ఉద్యోగులు అనుమానం వ్యక్తంచేస్తుండగా, అభ్యర్థులను గందరగోళంలో పడేస్తున్నది. పోస్టల్‌బ్యాలెట్ ఆదివారం నుంచి ప్రారంభంకానుంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే రెండు సెంట్రల్ ఎక్స్ఛేంజీలు పూర్తికావాలి. దాని ప్రకారం ఉద్యోగుల ఓటు ఎక్కడైతే ఉందో అక్కడి పోస్టల్‌బ్యాలెట్‌లు ఇప్పటికే తెప్పించి ఆదివారం ఓటింగ్ సందర్భంగా వాటిని వారికి అందజేయాలి. అయితే ఈ ప్రక్రియ అసంపూర్తిగా జరిగినట్లు ఉద్యోగసంఘాల నాయకులు చెబుతున్నారు. అంగన్‌వాడీలు, సచివాలయాల సిబ్బంది, కాంట్రాక్టు ఉద్యోగులకు రెండురోజుల క్రితం ఎన్నికల డ్యూటీలు వేశారు. అయితే వారినుంచి ఎలాంటి ఫారం -12లు తీసుకోలేదు. అలాంటప్పుడు వారు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోలేని పరిస్థితి. పోలింగ్ రోజున ఓటువేయడానికి వెళితే డ్యూటీకి హాజరుకావడం ఆలస్యమౌతుంది. కాగా ఏ రోజుకు ఆ రోజు నియోజకవర్గాల వారీగా పోస్టల్ బ్యాలెట్‌లను బాక్సు సీలు తెరిచి వేరు చేస్తామని అధికారులు చెబుతున్నారు.

టీడీపీతోనే మహిళాభ్యుదయం

● నారా బ్రాహ్మణి






మంగళగిరిలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న బ్రాహ్మణి

మంగళగిరి, మే 4: మహిళల ప్రగతికి తెలుగు రాష్ట్రాల్లో పునాదులు వేసిన పార్టీ తెలుగుదేశం మాత్రమేనని నారా బ్రాహ్మణి అన్నారు. స్థానిక వైష్ణవి కళ్యాణమండపంలో శనివారం రాత్రి స్త్రీశక్తి, మహిళామిత్ర, డ్వాక్రా గ్రూపు సభ్యులతో నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. ఒకప్పుడు ఇంటింటి ఆడవాళ్లుగా మిగిలిపోయిన మహిళలను రాజకీయంగాను, సామాజికంగాను అన్ని రంగాలలో స్వర్గీయ ఎన్టీఆర్ ప్రోత్సహించారని చెప్పారు. మహిళాభ్యుదయం అనేది ఎన్టీఆర్‌తోనే ఆరంభమైందన్నారు. మహిళలకు ఆస్తిహక్కు, రాజకీయాలలో తొమ్మిదిశాతం రిజర్వేషన్లతోపాటు మహిళల అభ్యున్నతికోసం తిరుపతిలో ప్రత్యేకంగా పద్మావతి విశ్వవిద్యాలయాన్ని స్థాపించారని గుర్తుచేశారు. ఎన్టీఆర్ బాటలోనే చంద్రబాబు కూడ మహిళలను ప్రోత్సహిస్తూ వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేశారన్నారు. మహిళలకు స్థానిక సంస్థలు, కళాశాలలు, ఉద్యోగాలలో 33శాతం రిజర్వేషన్లను అమలుచేశారన్నారు. డ్వాక్రా గ్రూపుల ఏర్పాటుతో మహిళల ఆర్థికాభివృద్ధికి గట్టి పునాదులను వేసిన ఘనత చంద్రబాబుదన్నారు. తగిన ప్రోత్సాహాన్ని అందిస్తే ఏ రంగంలోనైనా మహిళలు అద్భుతాలను సృష్టించడం ఖాయమన్నారు. ప్రస్తుతం లోకేశ్ కూడ మంగళగిరి నియోజకవర్గంలో మహిళలను మహాశక్తి మణులుగా తీర్చిదిద్దడానికి అనేక పథకాలతో వారిని వెన్నుతట్టి ప్రోత్సహిస్తున్నారని చెప్పారు. లోకేశ్ సేవలను మంగళగిరి నియోజకవర్గ మహిళలు పూర్తిగా వినియోగించుకోవాలని ఆమె కోరారు. స్కిల్ డెవలప్‌మెంట్‌తో లక్షలాది మంది యువతకు శిక్షణను ఇప్పించి వారి ఉపాధి కల్పించిన చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేయడం చాలా దారుణమని బ్రాహ్మణి తన ఆవేదనను వ్యక్తం చేశారు. అరచేతిని అడ్డుపెట్టి సూర్యుడిని అడ్డుకోలేనట్టే అక్రమ అరెస్టుతో అభివృద్ధికి కేరాఫ్‌గా నిలిచే చంద్రబాబును ఆపలేరన్నారు. ఐదేళ్ల పాలనలో అన్నింటా విఫలమై రాష్ట్రాన్ని అన్ని రంగాలలో వెనక్కు తీసుకువెళ్లారన్నారు. నిత్యావసర ధరలు పెంచి పేద మధ్యతరగతి ప్రజల నడ్డి విరిచారన్నారు. రాష్ట్రాన్ని డ్రగ్స్ కేంద్రంగా మార్చి యువత భవిష్యత్తును అంధకారంలోకి నెట్టివేశారన్నారు. జే ట్యాక్స్ బెదిరింపులు తట్టుకోలేక పారిశ్రామికవేత్తలు రాష్ట్రాన్ని వీడి పారిపోయారన్నారు. ఒక్క పరిశ్రమనుకూడ తీసుకురాలేని ఈ నాయకుల ను మళ్లీ భరించగలగడం ఎవరికీ సాధ్యం కాదన్నారు.

చంద్రబాబు మహిళా పక్షపాతియని, మహిళల కోసమే ఆయన మహాశక్తి అనే కార్యక్రమాన్ని తీసుకువచ్చారని బ్రాహ్మణి చెప్పుకొచ్చారు. ఆడబిడ్డ నిధి కింద మహిళలకు నేరుగా వారి వారి ఖాతాల్లోకి సొమ్ములను జమ చేయాలనే నిర్ణయం గతంలో ఏ రాజకీయపార్టీ.. ఏ ప్రభుత్వం తీసుకురాలేదన్నారు. మొదటిసారిగా చంద్రబాబుప్రభుత్వం ఈ ప్రణాళికను రచించిందన్నారు. తల్లికి వందనం పథకంతో తన కుటుంబంలో ఎంతమంది పిల్లలు వుంటే అంతమంది చదువుకునేందుకు వారందరికి డబ్బులను జమచేసే విధంగా ప్రజాప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందన్నారు. దీపం పథకం కింద ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించాలని చంద్రబాబు నిర్ణయించి వాటికి సూపర్ సిక్స్ పథకాలుగా మేనిఫెస్టోలో చేర్చారని బ్రాహ్మణి వివరించారు.

పచ్చని పల్నాడు.. నా కల

- పల్నాడును సిరుల మాగాణిగా మారుస్తా
- వరికపూడిశెల పూర్తి చేసి 1.2 లక్షల ఎకరాలకు సాగునీరు
- గోదావరి జలాలు తీసుకురావడం ద్వారా 9 లక్షల ఎకరాల సాగు స్థిరీకరణ
- వాటర్ గ్రిడ్ ద్వారా ఇంటింటికీ తాగునీరు
- ప్రాజెక్టు పనులు మధ్యలో ఆగకుండా ఉండాలంటే నేను గెలిచి తీరాలి
- వరికపూడిశెల అనుమతులు కోసం కాళ్లకు బలపం కట్టుకొని తిరిగా
- పల్నాడు ప్రజల కళ్లలో ఆనందం చూడటం కోసం శ్రమిస్తా
- నా గెలుపు పల్నాడు ప్రజల గెలుపు
- నరసరావుపేట టీడీపీ ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు



గుంటూరు(ఆంధ్రజ్యోతి), మే 4: పల్నాడును రత్నాల సీమగా మార్చటమే నా లక్ష్యం. బీడు భూములకు సాగునీరు అందించి సిరుల మాగాణిగా మార్చాలన్నదే నా సంకల్పం. నేను అబద్ధాలు చెప్పలేను. బూతులు మాట్లాడలేను. కేవలం అభివృద్ధి మాత్రమే చెయ్యగలను. గడప గడపకు వెళ్లి ప్రజల అవసరాలు ఏమిటో తెలుసుకొని వాటిని పరిష్కరించగలను. దశాబ్దాలుగా పేపర్లు, వాగ్దానాలకు మాత్రమే పరిమితమైన వరికపూడిశెల పూర్తయితే పై పల్నాడులో చాలా వరకు బీడుగా ఉన్న భూమి సాగులోకి వస్తుంది. గోదావరి జలాలు ఎత్తిపోతల ద్వారా తీసుకు వస్తే 9 లక్షల ఎకరాల సాగు స్థిరీకరణ జరిగి పల్లవ నాటి సీమ సిరుల మాగాణి అవుతుంది. అదే నా కల.. అదే నా లక్ష్యం అని' నరసరావుపేట తెలుగుదేశం పార్టీ ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణ దేవరాయలు అంటున్నారు. ఎన్నికల ప్రచార వేళ ఆయన 'ఆంధ్రజ్యోతి' తో ప్రత్యేకంగా మాట్లాడారు. ధర్మాన్ని మనం రక్షిస్తే ధర్మం మనల్ని రక్షిస్తుందని చెబుతున్న లావు శ్రీకృష్ణ దేవరాయలు ఏమన్నారో ..ఆయన మాటల్లోనే..

ప్రశ్న : ఐదేళ్ల నరసరావుపేట జర్నీ ఎలా ఉంది?

లావు: నరసరావుపేట అంటేనే ఉద్దండుల కోట అని పేరు. మాజీ ముఖ్యమంత్రులు అక్కడ నుంచి ఎంపీలుగా పనిచేశారు. అటువంటి రాజకీయ ప్రాధాన్యం ఉన్న చోట సీటు దక్కటం నా పూర్వజన్మ సుకృతమే. ఇక్కడి ప్రజలు చాలా చైతన్య వంతులు. వారు మన ప్రతి మాట, నడత పరిశీలిస్తారు. నన్ను అక్కున చేర్చుకున్నారు. మొదటి ప్రయత్నంలోనే నన్ను పార్లమెంటుకు పంపిన అక్కడి ప్రజల రుణం తీర్చుకోవాలని సంకల్పం తీసుకున్నా. ఎన్నో అననుకూల పరిస్థితిలు ఉన్నప్పటికీ నిధుల కోసం కేంద్రపై ఎంతో ఒత్తిడి తీసుకువచ్చా. పార్లమెంట్‌లో మాట్లాడటానికి అవకాశం వచ్చినప్పుడల్లా ఇక్కడి సమస్యల గురించి ప్రస్తావించా. ప్రధానమంత్రిని కలిసిన ప్రతిసారి నా నియోజకవర్గానికి నిధులు కేటాయించమని అడుగుతూ వచ్చా.

ప్రశ్న : ఐదేళ్ల కాలంలో ఎన్ని నిధులు తీసుకువచ్చారు?

లావు: ఒక పార్లమెంటు సభ్యుడుగా నరసరావుపేటకు ఎన్ని నిధులు తీసుకురావాలో అన్ని తీసుకువచ్చా. రూ.3 వేల కోట్లతో జాతీయ రహదారుల నిర్మాణం, జలజీవన్ మిషన్ పనులు కోసం రూ.500 కోట్లు, పిడుగురాళ్ల మెడికల్ కళాశాల నిర్మాణానికి రూ.500 కోట్లు, వరికపూడిశెల నిర్మాణానికి రూ.340 కోట్లు, రూ.10.61 కోట్లతో నకరికల్లులో ఇండో-ఇజ్రాయెల్ ప్రాజెక్టు, మాచర్ల, రొంపిచర్లలో 2 కేంద్రీయ విద్యాలయాలు, రూ.120 కోట్లతో జేఎన్టీయూ నరసరావుపేట కళాశాలకు శాశ్వత భవనం, రూ.2 కోట్ల తో 86 గ్రామాల్లో 435 కిమీ మేర డొంకలు, పొలాలకు వెళ్లే రోడ్ల నిర్మాణం, గ్రామాల్లో 88 వాటర్ ప్లాంట్ల నిర్మాణం, పాఠశాలలు అభివృద్ధి కోసం ఎంపీ లాడ్స్ నుంచి నిధుల కేటాయింపు వంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాము.ఈ నిధులన్నీ కేంద్ర నుండి తెచ్చినవే.

ప్రశ్న : వరికపూడిశెల అనుమతి కోసం తిరిగినప్పుడు ఎదురైన అనుభవాలు

లావు: చిన్నతనం నుండి నాకు పట్టుదల ఎక్కువ. ఒక పని ప్రారంభిస్తే అది పూర్తయ్యే వరకు విశ్రమించేవాడిని కాదు. వరికపూడిశెల అనుమతుల విషయంలో ఆ మొండితనమే ఎంతో ఉపయోగపడింది. ఆ ప్రాజెక్టుకు అనుమతులు తీసుకురావడానికి కేంద్రమంత్రి కార్యాలయం చుట్టూ కాలికి బలపం కట్టుకొని తిరిగాను. ఎన్నో రోజులు శ్రమిస్తే తప్ప అనుమతులు మంజూరు కాలేదు. నిధుల కేటాయింపుకు కూడా అంతే పోరాటం చేయాల్సి వచ్చింది. నన్ను గెలిపించిన పల్నాడు ప్రజల కలలో ఆనందం చూడటానికి అంత శ్రమ అనుభవించా.

ప్రశ్న : ప్రచారం పర్వం ఎదురౌతున్న అనుభవాలు

లావు: ప్రచారానికి వెళ్తున్నప్పుడు ప్రతి గ్రామంలోనూ అన్ని వర్గాలకు చెందిన ప్రజలు నన్ను ఎంతో ఆదరిస్తున్నారు. వాళ్ళ ఇంటిలో ఒక బిడ్డలా భావిస్తున్నారు. మహిళలు గ్రామస్తులు పూలు, హారతులతో స్వాగతం పలుకుతున్నారు. వారి ఆదరాభిమానాలు చూస్తూ ఉంటే ఎంత సేవ చేసినా తక్కువే అనిపిస్తుంది. యువకులు, రైతుల నుంచి మంచి స్పందన లభిస్తోంది.

ప్రశ్న : గ్రామాల్లో మీరు ప్రత్యేకంగా గమనించిన పరిస్థితులు ఏమిటి

లావు: ఇది చాలా ముఖ్యమైన ప్రశ్న. నేను గ్రామాలకు వెళ్ళినప్పుడు యువత ప్రస్తుత పరిస్థితి చూస్తుంటే ఆవేదన కలుగుతుంది. ఎవరిని కదిలించినా పెద్ద పెద్ద చదువులు చదువుకున్నామని చెబుతున్నారు. కానీ అర్హతకు తగిన ఉద్యోగం, ఉపాధి అవకాశాలు దక్కటం లేదు. గడచిన ఐదేళ్ళ కాలంలో ఒక్క పరిశ్రమ రాష్ట్రానికి రాలేదు. ఉద్యోగాల కోసం వృద్ధులైన తల్లిదండ్రులను వదిలిపెట్టి సుదూర ప్రాంతానికి వెళ్ల వలసి వస్తుందని ఆవేదన చెందుతున్నారు. గడచిన ఐదేళ్ళ పాలన వల్ల ఒక తరం బాగా నష్టపోయిందని చెబుతుంటే గుండె తరుక్కు పోతుంది.

ప్రశ్న : టీడీపీ మ్యానిఫెస్టో పై...

లావు: రానున్న ఐదేళ్ళలో రాష్ట్ర దశ, దిశ మార్చే విధంగా టీడీపీ మ్యానిఫెస్టో ఉంది. ముఖ్యంగా మహిళలు, యువకులు, రైతులకు ఎన్నో ప్రయోజనాలు చేకూరనున్నాయి. అమరావతి కల సాకారం అయితే యువతకు మంచి ఉద్యోగాలు మన రాష్ట్రంలో నే వస్తాయి. అనేక పరిశ్రమలు ఇక్కడకు వలస రావటం వల్ల రాష్ట్రం నుంచి వలసలు వెళ్లే పరిస్థితి తప్పుతుంది.

ప్రశ్న : పార్టీ వీడిన తర్వాత అటువైపు నుంచి మీ మీద వచ్చిన విమర్శలకు సమాధానం

లావు: నేను ఎటువంటి వాడినో వైసీపీలో ఉన్న నేతలు అందరికీ తెలుసు. ఏదో మాట్లాడాలని చేసే విమర్శలకు కాలమే సమాధానం చెబుతుంది. విమర్శకు ప్రతి విమర్శ సమాధానం కాదన్నది నా అభిప్రాయం. నేను ధర్మ మార్గాన్ని ఎంచుకున్నాను ఆ మార్గమే నన్ను రక్షిస్తుంది. వ్యక్తిగత విమర్శలకు చేసే స్థాయికి వేనాడు నేను దిగజారి పోను. నా వ్యక్తిత్వం నచ్చిన వైసీపీ నాయకులు కార్యకర్తలు ఈనాటికి నాకు మద్దతుగానే ఉన్నారు. ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత విమర్శలు చేసినవారు బాధపడాల్సిన సందర్భం వస్తుంది.

ప్రశ్న : రానున్న ఐదేళ్ళలో మీరు ఇచ్చే హామీ

లావు: నేను ఒకే విషయాన్ని నరసరావుపేట పార్లమెంటు ప్రజలకు చెప్పాలనుకుంటున్నాను. ఎంతో కష్టపడి వరికపూడిశెల ప్రాజెక్టు నిర్మాణానికి అనుమతులు నిధులు తీసుకువచ్చాను. ఆ పనులు ముందుకు సాగి సకాలంలో పూర్తి కావాలంటే నాలాంటివారు ప్రతినిత్యం దాని వెంట పడుతూ ఉండాలి. రూ.500 కోట్లతో పిడుగురాళ్ల సమీపంలో నిర్మించబడుతున్న మెడికల్ కాలేజీ పరిస్థితి కూడా అదే. నకరికల్లు సమీపంలో తలపెట్టిన ఇండో- ఇజ్రాయిల్ ప్రాజెక్టు, కేంద్రీయ విద్యాలయాల నిర్మాణాలు, లాజిస్టిక్ హబ్ ఏర్పాటు, పీఎం శ్రీ యోజన పథకం ద్వారా ప్రతి మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాల ఏర్పాటు జరగాలంటే నా గెలుపు ఎంతో ఆవశ్యకం. పల్నాడు ప్రాంత ప్రజలు నన్ను గెలిపించి వారు గెలుస్తారని నేను బలంగా నమ్ముతున్నా.

ఓటేసిన శతాధిక వృద్ధురాలు



ఓటు హక్కు వినియోగించుకుంటున్న 104 ఏళ్ల వృద్ధురాలు ఇందిరాదేవి

పొన్నూరుటౌన్, మే4: హోం ఓటింగ్‌లో భాగంగా శనివారం శతాధిక వృద్ధురాలు ఓటు హక్కు వినియోగించుకున్నారు. గుంటూరు జిల్లా పొన్నూరు మండలం, చింతలపూడి గ్రామానికి చెందిన 104 ఏళ్ల ధూళిపాళ్ళ ఇందిరాదేవి శనివారం హోం ఓటింగ్‌లో భాగంగా ఓటు వేశారు. గతేడాది పొన్నూరు నుంచి బాపట్ల వైపు వెళుతున్న టీడీపీ అధినేత చంద్రబాబును చూసేందుకు ఇందిరాదేవి కుటుంబ సభ్యుల సహకారంతో వీల్‌చైర్ పై వచ్చి రహదారి పక్కనే వేచివున్నారు. ఆ సమయంలో చంద్రబాబు కాన్వాయి ఆపించి వృద్ధురాలి వద్దకు రావటమే కాకుండా ఆరోగ్యం గురించి వాకబు చేశారు. స్వయంగా ఆమె ఆశీస్సులు అందుకున్నారు. రానున్న ఎన్నికలో ఓటు వేసే వరకు జీవించే ఉంటానని ఇందిరాదేవి చంద్రబాబుకు చెప్పారు. అయితే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో 104 ఏళ్ల ఇందిరాదేవి ఓటు హక్కు వినియోగించుకొని చంద్రబాబుకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నానని ఆనందం వ్యక్తం చేశారు.

పొన్నూరుకు నేడు పవన్‌కల్యాణ్

- యుద్ధ ప్రాతిపదికన హెలిప్యాడ్ నిర్మాణం
- జనసేనాని పర్యటనను అడ్డుకునే కుట్రపై ఆగ్రహం, ఫిర్యాదు

పొన్నూరు టౌన్, మే 4: పవన్‌కల్యాణ్ పొన్నూరు పర్యటనను అడ్డుకునే కుట్రలను ఛేదిస్తూ కూటమి నేతలు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. స్థానిక సజ్జా ఫంక్షన్ హాల్ ఎదురుగా పవన్‌కల్యాణ్ దిగేందుకు ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌ను శుక్రవారం అర్ధరాత్రి వైసీపీకి చెందిన వ్యక్తులు ఎక్స్‌కవేటర్‌తో ధ్వంసం చేశారు. దీనిపై శనివారం ఉదయం జనసేన, టీడీపీ శ్రేణులు నిరసన తెలిపాయి. ఈ క్రమంలో ఆదివారం పవన్ పర్యటనకు ఆటంకం కలగకుండా శరవేగంగా హెలిప్యాడ్‌ను యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించారు. హెలిప్యాడ్‌ను వైసీపీ నాయకులు ధ్వంసం చేసినా టీడీపీ అభ్యర్థి ధూళిపాళ్ల నరేంద్రకుమార్ ఆధ్వర్యంలో వేగవంతంగా పనులు చేపట్టారు. పవన్ పర్యటనకు అతికొద్ది సమయం ఉన్నప్పటికీ ఏర్పాట్లను పూర్తి చేసినట్లు నరేంద్ర తెలిపారు. ఏర్పాట్లను జనసేన జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు పర్యవేక్షించారు.

పవన్ పర్యటన సాగేదిలా..

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఉదయం 10 గంటలకు ప్రత్యేక హెలికాప్టర్‌లో సజ్జా ఫంక్షన్ హాల్ వద్దకు చేరుకుంటారు. అక్కడి నుంచి ప్రారంభమయ్యే రోడ్ షో ఐలాండ్ సెంటర్ వరకు చేరుకుంటుంది. ఆచార్య ఎన్జీరంగా విగ్రహ కూడలిలో బహిరంగ సభలో పవన్ కళ్యాణ్ ప్రసంగిస్తారు. పవన్ పర్యటన విజయవంతానికి టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు ఏర్పాట్లు చేశారు.

హెలిప్యాడ్ ధ్వంసంపై ఈసీకి ఫిర్యాదు

పవన్ పొన్నూరు పర్యటనను అడ్డుకునేలా హెలిప్యాడ్ ధ్వంసంపై టీడీపీ నేతలు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ముకేష్‌కుమార్‌మీనాకు శనివారం ఫిర్యాదు చేశారు. వైసీపీ అభ్యర్థి అంబటి మురళి సూచనల మేరకు ఆయన అనుచరులు హెలిప్యాడ్‌ను ధ్వంసం చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. హెలిప్యాడ్ ధ్వంసానికి పిడుగురాళ్లకు చెందిన వల్లెల శివశంకర్‌రెడ్డికి చెందిన ఎక్స్‌కవేటర్, ఓ లారీని ఉపయోగించారని తెలిపారు. వాటికి అనుమతులు కాని, లైసెన్స్ కానీ లేవన్నారు. రాజకీయ కుట్రకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని సీఈవోను టీడీపీ పొన్నూరు పరిశీలకులు మన్నవ సుబ్బారావు, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ ఏఎస్ రామకృష్ణ, బండారు వంశీ కృష్ణ తదితరులు కోరారు.



సీఈవో ముకేష్ కుమార్ మీనాకు ఫిర్యాదు అందజేస్తున్న టీడీపీ నాయకులు



పవన్ పర్యటన గురించి నరేంద్రకుమార్‌తో చర్చిస్తున్న గాదె వెంకటేశ్వరరావు తదితరులు

Format C-1

(for candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011
(Public Interest Foundation &Ors. Vs. Union of India &Anr.)

Name and address of candidate	:	**Lokesh Nara, S/o. Chandrababu Naidu Nara, R/o. D.No.3-781/1, Karakatta, Undavalli, Tadepalli Mandal, Guntur District.**
Name of political party	:	**Telugu Desam Party (Independent candidates should write "Independent" here)**
Name of Election	:	**A.P. Legislative Assembly - 2024**
*Name of Constituency	:	**87- Mangalagiri Assembly Constituency**

I, LOKESH NARA, a candidate for the above-mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases

Sl. No	NAME OF COURT	CASE NO. AND DATED	STATUS OF CASE(S)	SECTION(S) OF ACTS CONCERNED AND BRIEF DESCRIPTION OF OFFENCE(S)
1	NOT APPLICABLE	F.I.R. No.193/2023 dated 01.09.2023 of Nallajerla P.S.	Under Investigation	Sections 341, 427, 506, 109 r/w Section 34 of Indian Penal Code, 1860. Dishonest intention to create disturbances between two parties.
2	NOT APPLICABLE	F.I.R. No.32/2023 dated 23.02.2023 of Gajula Mandyam P.S.	Under Investigation	Sections 143, 353, 506, 188 r/w Section 149 of Indian Penal Code, 1860. Addressing speech to the gathered public by obstructing public official from performing legitimate duties and threatening with dire consequences.
3	NOT APPLICABLE	F.I.R. No.20/2023 dated 04.02.2023 of Palamaner P.S.	Under Investigation	Sections 341, 188, 290 r/w Section 34 of Indian Penal Code, 1860. Conducting public meeting without permission by using mike, sound system standing atop eicher vehicle on National Highway blocking entire road and movement of general public and free flow of traffic.
4	NOT APPLICABLE	F.I.R No.16/2023 dated 03.02.2023 of Bangarupalem Urban P.S.	Under Investigation	Sections 353, 290, 188, 341 r/w Section 34 of Indian Penal Code, 1860. Roaming in campaigning vehicles by keeping mike and loud speakers without having prior permission, causing annoyance and inconvenience to the general public by disobeying the orders of a public servant.
5	NOT APPLICABLE	F.I.R. No.16/2023 dated 11.02.2023 of S.R. Puram P.S.	Under Investigation	Sections 188, 341, 290 r/w Section 34 of Indian Penal Code, 1860. Conducting meeting without permission; violating orders of superior officers; causing obstruction to free flow of traffic and disturbing public peace.
6	NOT APPLICABLE	F.I.R. No.7/2023 dated 08.02.2023 of Narasingarayanipet P.S.	Case is PT	Sections 188, 341, 290 r/w Section 34 of India Penal Code, 1860. Conducting meeting without permission; violating orders of superior officers; causing obstruction to free flow of traffic and disturbing public peace.
7	NOT APPLICABLE	F.I.R. No.162/2022 dated 28.08.2022 of Amadalavalasa P.S.	Preventive arrest.	Section 151 of Code of Criminal Procedure, 1973 Preventive Arrest to avoid law and order problem in land disputes in Ullasapeta Village, Palasa Mandal.
8	NOT APPLICABLE	F.I.R. No.161/2022 dated 28.08.2022 of Amadalavalasa P.S.	The case is under investigation for examination of some more witnesses.	Sections 341, 188 r/w Section 34 of Indian Penal Code, 1860 Supported people in Ullasapeta Village, Palasa Mandal and involved in disputes and created law and order problem.
9	NOT APPLICABLE	F.I.R. No.75/2022, dated 17.04.2022 of Kalyanadurgam P.S.	Under Investigation	Section 153a r/w Section 34 of Indian Penal Code, 1860. Social media post in Twitter regarding the death of a girl child during the road show held by Minister for Women & Child Welfare Smt.K.V.Ushasri Charan and provoked public.
10	Hon'ble Court of the Special Judge for SPE & ACB Cases -cum-Additional Metropolitan SessionsJudge, Vijayawada	F.I.R. No.16/2022, dated 09.05.2022 of CID Police Station, A.P., Amaravathi, Mangalagiri	Chargesheet filed on 08.02.2024.	Sections 120(B), 420, 34, 35, 36, 37, 166, 167 and 217 of Indian Penal Code, 1860 and Section 13(2) r/w Section 13(1)(a) of Prevention of Corruption Act, 1988 . Conspiracy while designing the Master Plan for the AP Capital region and the capital city and the alignment of the Inner Ring Road and its connected arterial roads to cause wrongful gain to certain persons.
11	NOT APPLICABLE	F.I.R. No.665/2021, dated 09.09.2021 of Krishna Lanka P.S.	Under Investigation	Section 341, 186, 269 r/w. 34 of Indian Penal Code, 1860. Blocking National Highway at Varadhi Junction resulting in traffic congestion on the National Highway.
12	NOT APPLICABLE	F.I.R. No.651/2021, dated 20.10.2021 Mangalagiri Rural P.S.	Under Investigation	Sections 147, 148, 307, 332, 427, 323, 324, 342, r/w Section 149 of Indian Penal Code, 1860; Section 3(1)(r), 3(1)(s) of SC & ST Prevention of Atrocities Act, 1989. Caught hold of the complainant and questioned about the identity of the complainant.
13	NOT APPLICABLE	F.I.R. No.448/2021, dated 16.08.2021 of Old Guntur P.S.	Under Investigation	Sections 341, 353, 147 r/w Section 149, 120(B) of Indian Penal Code, 1860. Several persons belonging to Telugu Desam Party formed into unlawful assembly, standing on the road and obstructed free flow of traffic, gave slogans against Andhra Pradesh Government, resisted and obstructed duties of police.
14	NOT APPLICABLE	F.I.R. No.447/2021, dated 16.08.2021 of Old Guntur P.S.	Preventive Arrest (Closed)	Section 151 of the Code of Criminal Procedure, 1973. Preventive Arrest to control untoward incidents.
15	NOT APPLICABLE	F.I.R. No.111/2021, dated 30.04.2021 of D.Hirehal P.S.	Under Investigation	Sections 153(A), 505, 506 of Indian Penal Code, 1860. Tweet on social media platform twitter pointing out the failure of Rayadurgam MLA Kapu Ramachandra Reddy.
16	NOT APPLICABLE	F.I.R. No.511/2020, dated 30.05.2020, Nandigama P.S.	The involvement of A2 i.e., Nara Lokesh has not been established during investigation	Sections 188, 270 of Indian Penal Code, 1860 and Section 3 of Epidemic Diseases Act, 1897. Violated Covid-19 guidelines by not maintaining social /physical distance and shouting slogans.
17	NOT APPLICABLE	F.I.R. No.236/2020, dated 26.10.2020 of Akividu P.S.	Under Investigation	Section 279 of Indian Penal Code, 1860; Section 184 Motor Vehicle Act, 1988; Section 51(a) of Disaster Management Act, 2005 and Section 3 of Epidemic Diseases Act, 1897. Driving tractor in contravention to the provisions of Motor Vehicle Act, 1988 and without following social distancing norms issued during Covid-19 period.
18	I Additional Junior Civil Judge -cum- I Additional Metropolitan Magistrate, Vijayawada	C.C.No.1658/2021	Quashedvide Judgment dated 02.12.2022 in Crl.P.No.9552 of 2022.	Section 188 r/w Section 34 of Indian Penal Code, 1860 and Section 3 of Epidemic Diseases Act, 1897. Gathering and holding press meet in an area during Covid-19 period where public gatherings were prohibited.
19	NOT APPLICABLE	F.I.R.No.23/2020, dated 08.01.2020 of Patamata P.S.	Action Dropped on 08.01.2020	Section 151 of Code of Criminal Procedure, 1973. Preventive Arrest
20	NOT APPLICABLE	F.I.R.No.9/2020, dated 07.01.2020 of Krishna Lanka P.S.	Action Dropped on 07.01.2020	Section 151 of Code of Criminal Procedure, 1973. Preventive arrest to avoid any untoward incident and to prevent from committing any cognizable offence.
21	II ADDITIONAL JUDICIAL FIRST CLASS MAGISTRATE , GUDIVADA.	C.C.No.738 /2019	Name of Sri.Nara Lokesh was deleted after investigation and the case was acquitted on 14.08.2023	Section 153, 505 (2), 120b of Indian Penal Code, 1860. Social Media post by Unknown TDP activists criticizing C.M. Jagan Mohan Reddy and Minister for Water Resource K.Anil Kumar Yadav thereby causing anguish to the YSRCP party activists.

తరువాయి III వ పేజీలో

నేడు బ్రాహ్మణి పర్యటన

మంగళగిరి, మే 4: ఎన్నికల ప్రచారంలో భాగంగా నారా బ్రాహ్మణి ఆదివారం మంగళగిరి, తాడేపల్లి ప్రాంతాల్లో పర్యటించనున్నారు. ఉదయం 7 గంటలకు మంగళగిరి ఎయిమ్స్ మార్గంలోని ఎకో హిల్ పార్కులో వాకర్స్‌తో సమావేశమవుతారు. 7:30 గంటలకు ఉండవల్లి కరకట్ట వద్ద మత్స్యకార మహిళలతో భేటీ అవుతారు. సాయంత్రం 5:30 గంటలకు మంగళగిరి బైపాస్ రోడ్డులోని బోగి ఎస్టేట్స్‌లో వాకర్స్, మహిళలు, యువతతో సమావేశం నిర్వహిస్తారు. 6:15 గంటలకు ఎన్నారై ఆసుపత్రి వెనుక వైపు వైట్ ఫీల్డ్ అపార్ట్‌మెంట్ నివాసులతో సమావేశమవుతారు. అనంతరం రాత్రి 8 గంటలకు మంగళగిరి కుప్పురావుకాలనీలోని రామాలయంలో జరిగే అన్న సమారాధన కార్యక్రమంలో బ్రాహ్మణి పాల్గొంటారని పార్టీ వర్గాలు తెలిపాయి.

టీడీపీలో చేరిన వైసీపీ శ్రేణులు

మేడికొండూరు, మే4: మేడికొండూరుతో పాటు సిరిపురం, విశదల, పేరేచర్లకు చెందిన పలువురు వైసీపీ నాయకులు ఆపార్టీని వీడి శనివారం తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి నియోజకవర్గ కార్యాలయంలో టీడీపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి తెనాలి శ్రావణ్‌కుమార్ పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో పేరేచర్ల మాజీ సర్పంచ్ చిట్టినేని శ్యాంసుందరరావు, రామదాసు సుబ్రమణ్యం, మేడికొండూరు మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు మొక్కపాటి నాగమల్లేశ్వరరావు, నెలకుదిటి శ్రీహరి, విశదలకు చెందిన పోసాని రాంబాబు తదితరులతో పాటు ఆయా గ్రామాలకు చెందిన 30మంది నాయకులు, కార్యకర్తలు టీడీపీలో చేరారు. అంతేకాకుండా పేరేచర్లలోని ఏకలవ్య (ఎస్‌టి) సంఘం, రజక సంఘం సభ్యులు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మాజీ సభ్యుడు గుంటుపల్లి సాంబశివరావు, పాములపాటి శివన్నారాయణ, టీడీపీ సాంస్కృతిక విభాగం కార్యదర్శి డాక్టర్ చిట్టినేని లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన కల్పించాలి

● రేటూరు గ్రామ అధ్యక్షుడు ప్రేమ్‌చంద్



రేటూరులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న టీడీపీ నాయకులు

కాకుమాను, మే 4: టీడీపీ అధికారంలోకి వస్తే అమలు చేసే సూపర్ సిక్స్ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని గ్రామ పార్టీ అధ్యక్షుడు ప్రేమ్‌చంద్ అన్నారు. మండలపరిధిలోని రేటూరులో శనివారం రాత్రి గ్రామ పార్టీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో టీడీపీ కర పత్రాలను పంపిణీ చేశారు. ఈ నెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థులు పెమ్మసాని చంద్రశేఖర్, బూర్ల రామాంజనేయులకు ఓటు వేయాలని సూచించారు. ప్రతి కార్యకర్త ఈ వారం రోజులు పాటు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే సంక్షేమం, అభివృద్ధి

● సంపదను సృష్టించి సమర్థంగా పథకాల అమలు

● అనంతవరంలో ఇంటింటికి సూపర్‌సిక్స్ పథకాల ప్రచారం



అనంతవరంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న టీడీపీ శ్రేణులు

తుళ్లూరు, మే 4: పేదల కోసం సంక్షేమ పథకాలు పెట్టి సంపదను సృష్టించి సమర్థంగా అమలు చేసే నాయకుడు చంద్రబాబు నాయుడని టీడీపీ నేతలు అన్నారు. జగన్‌రెడ్డిలా అప్పులు చేసి అరకొరగా అమలు చేయడన్నారు. శనివారం అనంతవరంలో ఇంటింటికి తిరిగి సూపర్ సిక్స్ పథకాలను టీడీపీ నాయకులు, కార్యకర్తలు ప్రచారం చేశారు. ఎన్‌డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి తెనాలి శ్రావణ్‌కుమార్ ను, ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ అధ్యక్షుడు బండ్ల సూరిబాబు, గోరిజాల శ్రీనివాసరావు, మద్దినేని రాంబాబు, పోలు రామారావు, పోలు నర్సయ్య, టీడీపీ దళిత నేతలు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.


చింతలపూడి, ఈమనిలో ప్రచారం



ఈమనిలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న టీడీపీ, జనసేన నాయకులు, మహిళలు

దుగ్గిరాల, మే 4: రాష్ట్రాభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని జనసేన నియోజకవర్గ అధ్యక్షుడు చిల్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని ఈమని, చింతలపూడి గ్రామాల్లో శనివారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. రాష్ట్రంలో చంద్రబాబునాయుడు నాయకత్వంలో ఉమ్మడి అభ్యర్థులందరూ విజయం సాధించడం తథ్యమని చిల్లపల్లి తెలిపారు. ఎంపీ అభ్యర్థిగా డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, అసెంబ్లీ అభ్యర్థిగా నారా లోకేశ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ టీడీపీ, జనసేన నాయకులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఉమ్మడి మేనిఫెస్టోను వివరించారు. యువత, మహిళలు టీడీపీ, జనసేన జెండా లు చేత పట్టి స్వచ్ఛందంగా ప్రచారంలో పాల్గొన్నారు. మేనిఫెస్టో ప్రతులను ఇంటింటికీ తిరుగుతూ ప్రజలకు అందించారు. మండల అధ్యక్షురాలు కేసంనేని శ్రీఅనిత, జనసేన మండల అధ్యక్షుడు పసుపులేటి శ్రీనివాసరావు, ఎంపీటీసీ పసుపులేటి సాయిచైతన్య, సర్పంచ్ తాడిబోయిన రామకృష్ణ, యడ్ల సాయికృష్ణ, ఎద్దు మణికంఠ, సంకా లక్ష్మీనరసింహమూర్తి, పట్టిల శ్రీనివాసరావు, కట్టిపోగు వినోద్, కోలా వెంకటరమణాచారి, చిల్లా రామకృష్ణ, డీ. వెంకటేశ్వరరావు, తోట భూలక్ష్మి, సిరసాని రత్నాంజన్, కాజ భాస్కరరావు, రవితేజ, ఏ. పద్మావతి, కాసరనేని కృష్ణ, కాబోతు దేవదాసు, అంచే రవిచంద్, కాసరనేని కృష్ణ, పలువురు మహిళలు పాల్గొన్నారు.

చిర్రావూరులో కూటమి నేతల విస్తృత ప్రచారం



చిర్రావూరులో ప్రచారం నిర్వహిస్తున్న టీడీపీ, జనసేన నేతలు

తాడేపల్లి, మే 4: ఎంటీఎంసీ పరిధిలోని చిర్రావూరులో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి నేతలు, కార్యకర్తలు ఎమ్మెల్యేగా నారా లోకేశ్, ఎంపీగా పెమ్మసాని చంద్రశేఖర్‌లను గెలిపించాలని కోరుతూ విస్తృతంగా శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించి కరపత్రాలు పంపిణీ చేశారు. టీడీపీ కూటమితోనే అభివృద్ధి సాధ్యమని జగన్ జైలుకు వెళ్లడం ఖాయమని జగన్‌కు ఓటేస్తే ఉపయోగం లేదని వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో టీడీపీ చిర్రావూరు గ్రామ అధ్యక్షుడు వీరిశెట్టి శ్రీనివాస్, జనసేన అధ్యక్షుడు అంకం కాశీకృష్ణ, టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

టీడీపీ శ్రేణులను రెచ్చగొడుతున్న వైసీపీ మూకలు


మోతడక టీడీపీ కార్యాలయం వద్ద రెచ్చగొడుతున్న వైసీపీ మూకలు

తాడికొండ, మే 4: వైసీపీ మూకలు రెచ్చిపోతున్నారు. టీడీపీ కార్యాలయం వద్దకు వచ్చి టీడీపీ శ్రేణులను రెచ్చగొట్టే విధంగా నినాదాలు చేయటంతో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. శనివారం రాత్రి మోతడకలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేకతోటి సుచరిత ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించడానికి గ్రామానికి వచ్చారు. ఈ నేపథ్యంలో బైక్ ర్యాలీ చేస్తు కొంత మంది యువకులు ప్రధాన రహదారిలో ఇష్టానుసారంగా వాహనాలు నడిపారు. ఈ క్రమంలో ప్రధాన రోడ్డులో ఉన్న టీడీపీ కార్యాలయం వద్ద రెండు మూడు సార్లు వైసీపీ మూకలు అటూ ఇటూ తిరిగి సీఎం జగన్ అంటు రెచ్చగొట్టారు. దాదాపు పది మంది యువకులు బైక్‌లపై వైసీపీ జెండాలు పట్టుకొని ప్రధాన రహదారిలో హడావిడి చేశారు. కొందరు వైసీపీ యువకులు టీడీపీ కార్యాలయం ముందుకు వచ్చి పెద్ద ఎత్తున నినాదాలు చేయటంతో టీడీపీ శ్రేణులు ఒక్కసారిగా వారిపై విరుచుకుపడ్డారు. కొంత ఉద్రికత్త వాతావారణం ఏర్పడింది. ఒకవైపు గ్రామంలో హోం ఓటింగ్ జరుగుతుంది. హోం ఓటింగ్‌కు బందోబస్తుకు వచ్చిన పోలీసులు యువకులను అక్కడ నుంచి పంపటానికి ప్రయత్నం చేసిన వారు వెళ్లకుండా వివాదం చేయటానికి ప్రయత్నించారు.

● వైసీపీ ఎన్నికల ప్రచారంలో ఎన్నికల్ కోడ్ ఉల్లంఘన

మోతడక గ్రామంలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేకతోటి సుచరిత ఎన్నికల ప్రచారంలో ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించారు. వైసీపీ అల్లరి మూకలు వచ్చి టీడీపీ కార్యాలయం వద్ద ఉన్న టీడీపీ శ్రేణులను రెచ్చగొట్టారు. సీఎం జగన్, జై జగన్ అంటు పెద్ద పెద్దగా నినాదాలు చేశారు. ఒక పార్టీ వారు మరొక పార్టీ వారి వద్ద నినాదాలు చేయకూడదని ఎన్నికల సంఘం ప్రకటించింది. విచ్చలవిడి మద్యం, బిర్యాని, డబ్బును పంపిణీ చేశారు.

స్వర్ణాంధ్ర సాకారం కోసం బాబును మళ్లీ రప్పిద్దాం

● మాజీ ఎంపీపీ నర్రా బాలకృష్ణ



పమిడివారిపాలెంలో ప్రచారం నిర్వహిస్తున్న నర్రా బాలకృష్ణ

పెదనందిపాడు, మే 4: స్వర్ణాంధ్ర సాకారం కోసం బాబును మళ్లీ రప్పి ద్దామని మాజీ ఎంపీపీ నర్రా బాలకృష్ణ అన్నారు. మండలపరిధిలోని పమిడివారిపాలెం, కొప్పర్రు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం కార్యక్రమంలో భాగంగా బాబును మళ్లీ రప్పిద్దాం కార్యక్రమం నిర్వహించారు. గ్రామాల్లో స్థానిక నేతలతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ టీడీపీ సూపర్ సిక్స్ పథకాలు, మేనిఫెస్టో కరపత్రాలను అందజేసి ప్రజలకు వివరించారు. ఈ సందర్భం గా బాలకృష్ణ మాట్లాడుతూ టీడీపీ హయాంలో జరిగిన అభివృద్ధే తప్ప వైసీపీ పాలనలో ఒక్క శాతం కూడా పనులు ముందుకు సాగలేదన్నారు. కూటమి విజయంతోనే ప్రజలకు మేలు కలుగుతుందని, నవరత్నాలపై జగన్మోహన్‌రెడ్డి చెప్పిన గొప్ప మాటలన్నీ ఆచరణలో నీటి మూటలుగా మిగిలిపోయాయన్నారు. వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపి, కూటమి అభ్యర్థులకు పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల సర్పంచుల సంఘ అధ్యక్షుడు మాదినేని శౌరిబాబు, మాజీ జడ్పీటీసీ బత్తిని శారదా వేణు, సంగం డెయిరీ డైరెక్టర్ గొల్లపూడి శ్రీనివాసరావు, జిల్లా తెలుగుయువత ఉపాధ్యక్షుడు చాగంటి సత్యహర్ష, నాయకులు ప్రత్తిపాటి రవీంద్ర, కాండ్రు ప్రసాద్, కొమర్నేని రాకేష్, కొల్లా హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ దోపిడీ నుంచి రాష్ట్రాన్ని రక్షించుకుందాం

● జడ్పీటీసీ మాజీ సభ్యుడు సాంబశివరావు


పేరేచర్లలో డాక్టర్ పెమ్మసాని బంధువులతో కలసి ప్రచారం నిర్వహిస్తున్న కూటమి నాయకులు

మేడికొండూరు, మే 4: ఒక్క ఛాన్స్ అంటూ మోసపూరిత మాటలతో అధికారంలోకి వచ్చిన వైసీపీ దోపిడి నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన సమయం వచ్చిందని మాజీ జడ్పిటిసి సభ్యులు గుంటుపల్లి సాంబశివరావు విజ్ఞప్తి చేశారు. మండలంలోని పేరేచర్లలో గుంటూరు టిడిపి పార్లమెంట్ అభ్యర్ధి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ బంధువులతో కలసి కూటమి నాయకులు, కార్యకర్తలు శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో పాల్గొన్న గుంటుపల్లి మాట్లాడుతూ తెలుగుదేశం, జనసేన, బీజేపీ ప్రభుత్వం రాగానే భవిష్యత్తు గ్యారెంటీ, సూపర్ సిక్స్ పథకాల ద్వారా ఇంటింటికి సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు డాక్టర్ పెమ్మసాని బంధువులు ఇంటింటికి తిరుగుతూ ఉమ్మడి మేనిఫెస్టోలోని పథకాలను ఓటర్లకు వివరిస్తూ తాడికొండ నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి తెనాలి శ్రావణ్ కుమార్, గుంటూరు పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తదితరులను గెలిపించాలని కోరుతూ ప్రచారం చేశారు. ఈకార్యక్రమంలో మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు పాములపాటి శ్రీనివాస్, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

పెదనందిపాడు, మే 4: పెదనందిపాడు- పొన్నూరు రహదారిలో పుసులూరు గ్రామ సమీపంలో శనివారం రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు. స్థానికుల వివరాల మేరకు పల్నాడు జిల్లా శావల్యాపురానికి చెందిన లక్ష్మణ్ భార్య దీవెనలు ద్విచక్ర వాహనంపై గుంటూరు జిల్లా గోవాడకు శుభకార్యానికి వెళ్తుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో అదుపుతప్పి కింద పడ్డారు. లక్ష్మణ్ తలకు బలమైన గాయం కాగా, భార్య దీవెనకు కాలుకు గాయమవడంతో స్థానికులు 108 వాహనంలో గుంటూరు జీజీహెచ్‌కు తరలించారు. చికిత్స పొందుతూ లక్ష్మణ్ మృతి చెందాడు. ఎస్‌ఐ రాజ్‌కుమార్ సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి, అతడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

టీడీపీ రోడ్‌షోకు ప్రజల బ్రహ్మారథం

● వైష్ణవి కల్యాణ మండపం నుంచి గాలిగోపురం వరకు సాగిన రోడ్‌షో

● ఎన్నికల ప్రచారంలో ప్రధాన ఆకర్షణగా బ్రాహ్మణి

● తిరునాళ్లను తలపించిన పట్టణ వీధులు


మంగళగిరి మెయిన్‌బజారులో టీడీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్‌షోలో పాల్గొన్న ప్రజలు


రోడ్‌షోలో ప్రజలకు అభివాదం చేస్తున్న బ్రాహ్మణి

మంగళగిరి, మే 4: మంగళగిరిలో శనివారం రాత్రి తెలుగుదేశం పార్టీ నిర్వహించిన రోడ్‌షోకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన ఈ రోడ్‌షోలో టీడీపీ అభ్యర్థి నారా లోకేశ్ సతీమణి బ్రాహ్మణి ప్రధాన ఆకర్షణగా పాల్గొన్నారు. దీంతో టీడీపీ శ్రేణులతోపాటు పట్టణ ప్రజల్లో మంచి స్పందన లభించింది. రోడ్‌షోకు అడుగడుగున ప్రజలు నీరాజనాలు పలికారు. రోడ్‌షో ఆసాంతం అశేష జనవాహినితో సాగడంతో వీధులు మంగళగిరి తిరునాళ్లను తలపించాయి. మంగళగిరి నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం ఆరంభమైనప్పటి నుంచి తొలిసారిగా ఈ శనివారమే ఎన్నికల కోలాహలం కనిపించింది. స్థానిక గౌతమబుద్ధరోడ్డు వెంబడి ఉన్న వైష్ణవి కల్యాణ మండపం నుంచి ప్రారంభమైన ఈ రోడ్‌షో తెనాలిరోడ్డు, మిద్దెసెంటర్, మెయిన్‌బజారు మీదుగా గాలిగోపురం వరకు సాగింది. రోడ్‌షో అగ్రభాగాన బ్రాహ్మణి ప్రజలకు ముకుళిత హస్తాలతో నమస్కరిస్తూ.. అభివాదం చేస్తూ... విక్టర్ సింబల్ చూపుతూ ముందుకు సాగారు.

రోడ్‌షో గాలిగోపురం సెంటర్‌ను చేరుకున్న తరువాత బ్రాహ్మణి అక్కడి చిరువ్యాపారులతో కొద్దిసేపు సంభాషించి వారి జీవన స్థితిగతులను గురించి విచారించారు. నియోజకవర్గంలోని పేదల సంక్షేమం కోసం లోకేశ్ 29 రకాల సంక్షేమ పథకాలను అమలుచేస్తున్నారని.. వాటిని పేదలందరూ వినియోగించుకుని తమతమ జీవనోపాధిని మెరుగుపరుచుకోవాలని సూచించారు. అనంతరం ఓచిన్న టిఫిన్ బండి వద్ద ఆమె టిఫిన్ రుచి చూశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంగళగిరితో తనకు ఏదో తెలియని అనుబంధం ముడిపడి ఉందన్నారు. ఇక్కడికి వస్తే తన సొంతింటికి వచ్చిన అనుభూతి కలుగుతుందన్నారు. మంగళగిరి ప్రజలందరూ తనకు కుటుంబసభ్యులతో సమానమన్నారు. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మంగళగిరిలో అభివృద్ధిని పరుగులు పెట్టించడంలో తాను బాధ్యత తీసుకుంటానన్నారు. ఇపుడు రాష్ట్రం చాల క్లిష్ట పరిస్థితుల్లో ఉందన్నారు. అందుకే ప్రతిఒక్కరూ రాష్ట్రం బాగోగులను దృష్టిలో ఉంచుకుని బాగా ఆలోచించి ఓటెయ్యాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుమహిళా నాయకులు తమ్మిశెట్టి జానకీదేవి, ఆకుల జయసత్య, వింజమూరి ఆషాబాల, యలమంచిలి పద్మజ, ఆరుద్ర భూలక్ష్మి, మన్నెం అరుణకుమారి, ఊట్ల దుర్గామల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ అరాచకపాలనలో ప్రజలు విసిగిపోయారు

● తెనాలి శ్రావణ్‌కుమార్


ఫణిధరంలో ప్రచారం నిర్వహిస్తున్న తెనాలి శ్రావణ్‌కుమార్

తాడికొండ, మే 4: వైసీపీ అరాచక పాలనలో ప్రజలు విసిగిపోయారని ఎన్‌డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి తెనాలి శ్రావణ్‌కుమార్ తెలిపారు. శనివారం రాత్రి తాడికొండ మండలం పణిధరం, ముక్కామల గ్రామంలో టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కూటమి మేనిఫెస్టో, సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ రాజధాని నిర్మాణానికి 33 వేల ఎకరాల భూముల ఇచ్చిన రైతులకు దక్కింది లాఠీ, బూటుకాలి దెబ్బలు, కటకటాలు అన్నారు. 2024 ఎన్నికల్లో జగన్‌కు రాజధాని రైతులు సమాధికడతారన్నారు. రాష్ట్రం కోసం పవన్‌కల్యాణ్, చంద్రబాబు కలిసి పని చేస్తున్నారన్నారు. మార్పు అనేది మీచేతుల్లోనే ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో వైసీపీని ఈ ప్రాంతంలో కనుమరుగు చేయాలన్నారు. చరిత్ర గుర్తు పెట్టుకునే విధంగా మెజార్టీని ఇవ్వాలన్నారు. సూపర్ సిక్స్ పథకాలు ప్రజల్లోకి దూసుకువెళ్తున్నాయన్నారు. రాష్ట్రాభివృద్ధి కూటమి ప్రభుత్వం వస్తేనే సాధ్యం అవుతుందన్నారు. బీసీలపై దాడులు, దౌర్జన్యాల నుంచి రక్షణ కోసం ప్రత్యేక రక్షణ చట్టాన్ని తీసుకొస్తామన్నారు. చట్టసభల్లో బీసీలకు 33శాతం రిజర్వేషన్ కోసం తీర్మానం చేసి కేంద్రానికి పంపిస్తామని తెలిపారు. జనాభా ప్రాతిపదికన కార్పొరేషన్లు ఏర్పాటు చేసి నిధుల కేటాయింపులు జరుగుతాయన్నారు. స్వయం ఉపాధికి ఐదేళ్లలో రూ.10 వేల కోట్లు ఖర్చు చేస్తామన్నారు. చట్టబద్ధంగా కులగణన నిర్వహిస్తామన్నారు. శాశ్వత కుల ధ్రువీకరణ పత్రాలు, విద్యా పథకాలు తిరిగి తెస్తామన్నారు. బీసీ భవనాలు, కమ్యూనిటీహాళ్ల నిర్మాణాలను ఏడాదిలో పూర్తి చేసి అందజేస్తామన్నారు. ముక్కామలలో వైసీపీ నుంచి 10 మంది శ్రావణ్ కుమార్ సమక్షంలో టీడీపీ చేరారు. కార్య క్రమంలో జడ్పీటీసీ గుడిమెట్ల జ్యోతి, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ బేతపూడి విజయ్‌శేఖర్, డాక్టర్ నిమ్మల శేషయ్య, మాజీ సర్పంచ్ దివి శ్రీనివాసాచార్యులు, సర్పంచ్ వెంకటేశ్వర్లు, బీసీ సెల్ అధ్యక్షుడు నీలాల కృష్ణారావు, దామనబోయిన సాంబశివరావు, బైరబోయిన బాబురావు, నల్లిబోయిన వెంకటేశ్వరావు, కొలసాని ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

మంగళగిరి భవిష్యత్తు కోసం లోకేశ్‌ను గెలిపిద్దాం

● జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి చిల్లపల్లి శ్రీనివాసరావు


ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న చిల్లపల్లి శ్రీనివాసరావు

మంగళగిరి సిటీ, మే 4: మంగళగిరిని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దాలన్న నారా లోకేశ్ సంకల్పానికి ప్రజలంతా అండగా నిలిచి భారీ మెజార్టీతో గెలిపించాలని జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి చిల్లపల్లి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి మంగళగిరి అసెంబ్లీ అభ్యర్థి నారా లోకేశ్ విజయాన్ని కాంక్షిస్తూ శనివారం పట్టణంలోని 21, 22 వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి ఉమ్మడి మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిల్లపల్లి మాట్లాడుతూ వైసీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్ర అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందన్నారు. మంగళగిరిలో చేనేతల పరిస్థితి దారుణంగా తయారైందన్నారు. ఒక్కో మగ్గాల షెడ్డులో కేవలం ఇద్దరు, ముగ్గురు మాత్రమే పనిచేస్తున్నారని, మిగతా షెడ్లన్నీ కునారిల్లుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత పరిశ్రమ పూర్వవైభవం సంతరించుకోవాలన్నా, మంగళగిరి ప్రాంతం అభివృద్ధి చెందాలన్నా లోకేశ్‌కు ప్రజలంతా అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో జనసేన ఎంటీఎంసీ అధ్యక్షుడు మునగపాటి వెంకట మారుతీరావు, టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు పాల్గొన్నారు.

కూటమి విజయం కోసం అందరూ కృషి చేయాలి

● జనసేన ఆత్మీయ సమావేశంలో చిల్లపల్లి

తాడేపల్లి టౌన్, మే 4: పవన్‌కల్యాణ్ ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ప్రధానంగా టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి విజయ లక్ష్యంగా సమష్టిగా పని చేయాలని మంగళగిరి నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి చిల్లపల్లి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. శుక్రవారం రాత్రి తాడేపల్లి పట్టణంలోని గౌడ కల్యాణ మండపంలో జరిగిన పట్టణ జనసేన పార్టీ ఆత్మీయ సమావేశంలో చిల్లపల్లి మాట్లాడుతూ బీసీ అంటూ సోదరి లావణ్యను చేనేతవర్గం పావుగా వైసీపీ వాడుకుంటుందని మా సామాజిక వర్గానికి చెందిన వారిని ఇలా వాడుకోవడం సమంజసం కాదంటూ చిల్లపల్లి అన్నారు. ఓటమి తథ్యం కాబట్టే ఎమ్మెల్యే ఆళ్ల పోటీ నుంచి తప్పుకున్నారని, కేవలం విధ్వంసం కోసమే జగన్ ఐదేళ్లు పాలన చేశారని వచ్చే ఎన్నికల్లో టీడీపీ కూటమి ఖచ్చితంగా అధికారంలోకి వస్తుందన్నారు. రాక్షస పాలనకు ప్రజలు ఈ నెల 13న చరమగీతం పాడనున్నారన్నారు.

టీడీపీ హయాంలోనే 30 పడకల ఆస్పత్రి నిర్మాణం

● గత ఎన్నికల ముందు ప్రారంభోత్సవం

● అదే హాస్పిటల్‌ను మళ్ళీ ప్రారంభించి వైసీపీ సర్కార్ కట్టినట్టు నాటకం

● ఐదేళ్లయినా వైద్య సిబ్బంది నియామకం లేదు

● పీహెచ్‌సీకే పరిమితం చేసిన తీరు


తుళ్లూరులో టీడీపీ ప్రభుత్వంలో నిర్మించిన 30 పడకల ఆస్పత్రి భవనం

తుళ్లూరు, మే 4: గత టీడీపీ ప్రభుత్వం తుళ్లూరు మండలంలోని 21 ఊళ్ల ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని 30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని 4.30 కోట్లతో నిర్మించింది. గత ఎన్నికల ముందు నిర్మాణం పూర్తి చేశారు. అప్పటి ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ ప్రారంభించారు. వైద్య సిబ్బందిని నియమించే క్రమంలో ఎన్నికల కోడ్ రావటంతో ఆగిపోయింది. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత తామే 30 పడకల ఆస్పత్రి నిర్మించినట్టు జనాన్ని నమ్మించటానికి వైసీపీ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి, జిల్లా నేతలు మరలా రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఇది జరిగి నాలుగేళ్లయింది. ఇంతవరకు వైద్య సిబ్బందిని నియమించలేదు. దీంతో మెరుగైన వైద్యం అందుబాటులోకి వస్తుందనుకున్న ప్రజలకు నిరాశ ఎదురైంది. 30 పడకల ఆస్పత్రిలో పిల్లల (పీడియాటిక్) గైనకాలజిస్ట్, ఇఎన్‌టీ, జనరల్ సర్జన్, జనరల్ మెడిసిన్ వైద్యులుండాలి. అన్ని టెస్టులు చేసే రక్త పరీక్ష కేంద్రం, పోస్టుమార్టం విభాగం డాక్టర్లు ఉండాలి. 365 డేస్, డే అండ్ నైట్ వైద్యసేవలు ఈ ఆస్పత్రిలో అందుబాటులోకి తేవాలి. కాని వైద్యసిబ్బందిని నియమించకపోవటంతో కోట్ల రూపాయలు ఖర్చు చేసి కట్టిన 30 పడకల ఆస్పత్రి కాస్త ప్రాథమిక ఆరోగ్యకేంద్రం (పీహెచ్‌సీ)కి పరిమితమైంది. ప్రస్తుతం పీహెచ్‌సీ సిబ్బంది ప్రాథమిక వైద్యం అందిస్తున్నారు. తుళ్లూరు లో 30 పడకల ఆస్పత్రికే వైద్య సిబ్బందిని నాలుగేళ్ల నుంచి నియమించలేని వైసీపీ సర్కార్ ఆరోగ్యశ్రీ కింద మెరుగైన వైద్యం అందిస్తామని చెప్పటం శోచనీయమని పలువురు స్థానికులు తెలిపారు.

చంద్రబాబు సీఎం కావాలి - కూటమి గెలవాలి

● రాష్ట్రానికి.. అమరావతికి పట్టిన శని విరగడ కావాలి

● పోలేరమ్మవారి గుడిలో అఖండ దీపం వెలిగించిన మహిళలు


మందడం పోలేరమ్మ అమ్మవారి గుడిలో అఖండ దీపం వెలిగించి బిల్డ్ అమరావతి జై ఆంధ్రప్రదేశ్ అంటూ నినాదాలు చేస్తున్న మహిళలు

తుళ్లూరు, మే 4: అమరావతి ఉద్యమం 1600 రోజులకు చేరుకున్న సందర్భంగా చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని కూటమి గెలవాలని రాష్ట్రానికి అమరావతికి పట్టిన శని విరగడ కావాలని రాజధాని మహిళలు మందడం పోలేరమ్మవారి గుడిలో శనివారం ఉదయం అఖండ దీపం వెలిగించారు. 14 రోజుల పాటు నిరంతరాయంగా ఈ దీపం వెలుగుతుందని పేర్కొన్నారు. అనంతరం దీపాన్ని అమ్మవారికి హారతి రూపం ఇచ్చి దుర్మార్గుల చెర నుంచి ఈ రాష్ట్రాన్ని కాపాడాలని వేడుకుంటామని మహిళలు తెలిపారు. బిల్డ్ అమరావతి, జై ఆంధ్రప్రదేశ్ అంటూ నినాదాలు చేశారు.

వైసీపీని వీడి టీడీపీలోకి భారీ చేరికలు

● కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బూర్ల రామాంజనేయులు


పార్టీలోకి చేరిన వారితో బూర్ల రామాంజనేయులు

గుంటూరు(తూర్పు), మే 4: జిల్లా వైసీపీ సీనియర్ నాయకులు కొలసాని శ్రీనివాసరావు, ఆయన అనుచరులు టీడీపీలోకి చేరారు. శనివారం స్థానిక విద్యానగర్‌లోని ప్రత్తిపాడు టీడీపీ కార్యాలయంలో ఆ నియోజకవర్గ అభ్యర్థి బూర్ల రామాంజనేయులు, క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మద్దిరాల మ్యానీలు పార్టీలోకి చేరిన వారికి కండువాలు కప్పి టీడీపీలోకి ఆహ్వానించారు. అనంతరం బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ కొలసాని చేరికతో టీడీపీ మరింత బలోపేతమైందన్నారు. టీడీపీ విజయంలో కొలసాని కీలక భూమిక వహించాలని కోరారు. మద్దిరాల మ్యాని మాట్లాడుతూ కొలసాని చేరికతో ప్రత్తిపాడు నియోజకవర్గంలో వైసీపీ ఖాళీ అయిందన్నారు. ఓటమి భయంతో ప్రత్తిపాడులో వైసీపీ నాయకులు అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. పార్టీలోకి చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టీడీపీ కార్యకర్తలు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెదనందిపాడు మండలంలో చేరికలు

పెదనందిపాడు, మే 4: మండలపరిధిలోని అన్నపర్రులో శనివారం వైసీపీ నాయకులు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. అన్నపర్రు నుంచి బైకు ర్యాలీగా తరలివెళ్లి గుంటూరులోని నియోజకవర్గ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కార్యాలయంలో బూర్ల రామాంజనేయులు సమక్షంలో టీడీపీలో చేరారు. ఎం వేణుబాబు, హరీష్, బాలాజీ, టి.లక్ష్మణ్, బోస్, ఎస్ పుష్ప, మధు, భాగ్యరాజు, తిరుపతిరెడ్డి, మణికంట మరో 20మంది వైసీపీ నాయకులకు టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షుడు మద్దిరాల ఇమ్మాన్యూయేల్(మ్యానీ), సీనియర్ నాయకులు కొలసాని శ్రీనివాసరావు, కపుల కోటేశ్వరరావు(నాని) తదితరులు పాల్గొన్నారు.

8న సీతారాం ఏచూరి తాడేపల్లి రాక

తాడేపల్లి టౌన్, మే 4: ఇండియా కూటమి ఆధ్వర్యంలో ఈ నెల 8వ తేదీ బుధవారం సాయంత్రం 5 గంటలకు తాడేపల్లి నెహ్రూ బొమ్మ సెంటర్లో బహిరంగ సభ జరుగుతుందని సీపీఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు స్థానిక సీపీఎం కార్యాలయంలో జరిగిన పార్టీ పట్టణ విస్తృత సమావేశం లో వెల్లడించారు. ఈ బహిరంగ సభకు అఖిలభారత సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ముఖ్యఅతిథిగా పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నేతలు వై నేతాజీ, బూరుగ వెంకటేశ్వర్లు, దొంతిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీనివాసకుమారి, కొట్టే కరుణ, గాదె సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రాంగణ ఎంపికల్లో విద్యార్థులకు ఉద్యోగాలు


ప్రాంగణ ఎంపికల్లో ఉద్యోగాలు సాధించిన విద్యార్థులతో కంపెనీ ప్రతినిధులు

తాడికొండ, మే 4: ప్రాంగణ ఎంపికల్లో 33 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ నాదెండ్ల రామారావు తెలిపారు. శనివారం లాం చలపతి ఫార్మసీ కళాశాలలో గ్లాండ్ ఫార్మా కంపెనీ బీఫార్మసీ, ఎంఫార్మసీ విద్యార్థులకు ప్రొడక్షన్ అండ్ ఇన్‌ప్రాసెస్ క్వాలిటీ అస్యూరెన్స్ విభాగంగాలో ఉద్యోగాలకు ప్రాంగణ ఎంపికలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ముందుగా రాత పరీక్ష, టెక్నికల్ రౌండ్‌ను కంపెనీ ప్రతినిధులు నిర్వహించారు. 70మంది విద్యార్థులు ఇంటర్వ్యూలో పాల్గొనగా వారిలో 33 మందికి ఉద్యోగాలు లభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు శాంతి కిరణ్, శ్రీమన్నారాయణ, రాజేంద్ర, వంశీకృష్ణంరాజులు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థులను గెలిపించుకుందాం

● బూర్ల జయమ్మ


సూపర్‌సిక్స్ కరపత్రాలను వివరిస్తున్న జయమ్మ

వట్టిచెరుకూరు, మే 4: రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పనిచేసేందుకే ముందుకు వచ్చిన కూటమి అభ్యర్థులను గెలిపించుకుందామని బూర్ల రామాంజనేయులు సతీమణి బూర్ల జయమ్మ ప్రజలకు పిలుపునిచ్చారు. మండలం పరిధి అనంతవర్పాడు గ్రామంలో శనివారం రాత్రి నిర్వహించిన ప్రచారంలో ఆమె పాల్గొని ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యే అభ్యర్థి బూర్ల రామాంజనేయులును గెలిపించాలని పిలుపునిచ్చారు. ఇంటింటి ప్రచారాన్ని నిర్వహిస్తు సూపర్‌సిక్స్ కరపత్రాలను వివరించారు. ఆమెతో పాటు ప్రచారంలో గ్రామ సర్పంచ్ దారా వెంకట్రావు, తెలుగుమహిళ మండల అధ్యక్షురాలు ఉప్పటూరి సుజాత, మాజీ సర్పంచ్ ముప్పా మోహన మురళీకృష్ణ, గ్రామ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

3వ పేజీ తరువాయి



టీడీపీలో చేరిన మైనార్టీ నేతలతో గల్లా మాధవి

ఓటుతోనే ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోగలం

● పశ్చిమ నియోజకవర్గ కూటమి అభ్యర్థి గల్లా మాధవి

గుంటూరు, మే 4 (ఆంధ్రజ్యోతి) : డబ్బులు, కులాన్ని అడ్డుపెట్టుకొని అక్రమంగా గెలవాలని చూస్తున్న జగన్ రెడ్డికి బుద్ధి చెప్పాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ- బీజేపీ- జనసేన ఉమ్మడి అభ్యర్థి గల్లా మాధవి పిలుపునిచ్చారు. గుంటూరు 42వ డివిజన్ ఎస్‌వీఎన్ కాలనీలో శనివారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించి, స్థానికులతో సమావేశమయ్యారు. ఈసారి ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకొని ఏపీలో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని, ఓటు వేసే ముందు ఓకే క్షణం ఆలోచించి ఓటు వేయాలని, లేకపోతే రాష్ట్రం చాలా నష్టపోతుందని తెలిపారు. గత 5 సంవత్సరాల్లో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందని, అన్ని వర్గాలు నష్టపోయాయని మాధవి గుర్తు చేసారు. రాష్ట్రంలో స్వర్ణయుగం చూడాలంటే టీడీపీని గెలిపించాలని మాధవి కోరారు. కార్యక్రమంలో లంకా ఉదయ్, వేములపల్లి శ్రీరామ్ ప్రసాద్, పెమ్మసాని రవి, నిమ్మల శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

పశ్చిమ మైనారిటీల కోసం ప్రత్యేక డిక్లరేషన్

గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ముస్లింల ఉన్నతే లక్ష్యంగా పని చేస్తానని గళ్ళా మాధవి హామీ ఇచ్చారు. గుంటూరు 20వ డివిజన్ నల్లచెరువులో శనివారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం 19వ డివిజన్ నల్లచెరువులో పర్యటించి ఓటర్లను కలుసుకొని తెలుగుదేశం పార్టీని గెలిపించాలని, సుదీర్ఘ కాలంగా తిష్టవేసిన స్థానిక సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం లోకేష్ బాబు సమక్షంలో టీడీపీలో చేరిన వైసీపీ నేత టెంట్‌హౌస్ బాబు, ఆయన అనుచరులు శనివారం గల్లా మాధవి సమక్షంలో టీడీపీలో చేరారు. వీరందరికి గల్లా మాధవి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా గల్లా మాధవి మాట్లాడుతూ మైనారిటీలకు అండగా ఉంటానని, నియోజకవర్గంలో ముస్లిం మైనారిటీల సంక్షేమం కోసం తాను సొంత మేనిఫెస్టో రూపొందించుకున్నానని చెప్పారు.

గుంటూరు పశ్చిమలో టీడీపీలోకి చేరికలు

గుంటూరు శ్రీనివాసపేటలో మిర్చి యార్డు వైస్ చైర్మన్ ఎస్ఎం సుభానితో పాటు 100 మంది టీడీపీలో చేరారు. వీరందరికి గల్లా మాధవి, మల్లెల రాజేష్ నాయుడు కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. 32 డివిజన్‌కు చెందిన వైసీపీ నేత కోటితో పాటు 50 మంది టీడీపీలో చేరారు.

నల్లకుంటలో మాధవి ప్రచారం

గుంటూరు 28, 29వ డివిజన్‌లోని నల్లకుంటలో గల్లా మాధవి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీసీ నాయకుడు కుమ్మర క్రాంతి ప్రచారంలో పాల్గొని ప్రసంగించారు. గుంటూరు పశ్చిమలో వలస పక్షులకు స్థానం లేదని, బీసీలందరూ గల్లా మాధవి వెంటే వున్నారని, ఆమెను గెలిపించుకుంటామని అన్నారు. గళ్ళా మాధవి మాట్లాడుతూ ఐదేళ్ల వైసీపీ పాలనలో 300 మందికి పైగా బీసీలు దాడులకు గురయ్యారన్నారు. పలువురు బీసీ సోదరులు హత్యకు గురయ్యారని, అందుకే బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం తెచ్చి వారికి అండగా నిలుస్తామని చెప్పారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక బీసీలకు 50 ఏళ్లకే పింఛన్ ఇస్తామని హామీ ఇచ్చారు.



పార్టీలో చేరిన మహిళలతో గల్లా మాధవి

ఎన్‌డీఏ కూటమి విజయంతోనే అభివృద్ధి, సంక్షేమం

● టీడీపీ నేత తాడిశెట్టి మురళీమోహన్

గుంటూరు, మే 4: రానున్న ఎన్నికల్లో ఎన్‌డీఏ కూటమి విజయం సాధిస్తేనే రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం సాధ్యమవుతుందని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి ప్రత్తిపాడు నియోజకవర్గ ఎన్నికల కో ఆర్డినేటర్ తాడిశెట్టి మురళీ మోహన్ స్పష్టం చేశారు. గుంటూరు పట్టాభిపురంలోని తాడిశెట్టి కార్యాలయంలో స్వర్ణభారతి నగర్‌కు చెందిన వైసీపీ నేతలు తమ అనుచరగణంతో తాడిశెట్టి మురళి మోహన్ సమక్షంలో టీడీపీలో చేరారు. వారందరికి పార్టీ కండువాలు కప్పి ఆయన సాదరంగా ఆహ్వానించారు. అనంతరం మురళీ విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు ప్రతి ఒక్కరూ కంకణ బద్ధులై సిద్ధంగా ఉన్నారన్నారు. ఒక్క ఛాన్స్ అని నమ్మబలికి అన్ని వర్గాల ప్రజలకు ప్రత్యక్షపరోక్షంగా నరకం చూపి రాక్షస ఆనందాన్ని పొందిన వైసీపీ నేతలకు తగిన గుణపాఠం చెప్పే సమయం ఆసన్నమైందన్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలో టీడీపీ కూటమి అభ్యర్థి రామాంజనేయులుని భారీ మెజార్టీతో గెలిపించి, రికార్డు సృష్టించాలని మురళి మోహన్ తెలిపారు. టీడీపీలో చేరిన వారిలో వైసీపీ జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి టీ నరసింహారావు, వైసీపీ జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మంగా, పి కోటి, వెంకటేశ్వర్లు, అర్.గోపి, పులి శ్రీను, రాంబాబు, రవి, జోగీ తదితరులు ఉన్నారు.



తాడిశెట్టి మురళీ సమక్షంలో టీడీపీలో చేరిన కార్యకర్తలు

సినీ, రాజకీయ రంగాల్లో తనదైన ముద్ర వేసుకున్న దాసరి

గుంటూరు, మే 4: సినీ, రాజకీయ రంగాల్లో దాసరి నారాయణరావు తనదైన ముద్ర వేసుకున్నారని సినీ దర్శకులు, రచయిత కె.జయకుమార్ అన్నారు. అరండల్‌పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో శనివారం దర్శక దిగ్గజం దాసరి నారాయణరావు జయంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 44 ఏళ్ళ పాటు చిత్ర పరిశ్రమలో కొనసాగిన దాసరి ఎంతో మందికి సినీ జీవితాన్ని ప్రసాదించ టంతో పాటు చిత్ర పరిశ్రమలో కొనసాగార న్నారు. తెలుగు చలన చిత్ర పరిశ్రమలో ఆయన ఓ ధృవతార లాంటి వారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి, అమరాచారి, బిళ్ళా అశోక్, చంద్రయ్య, సాయిబాబు, రాజశేఖర్, సంపత్ తదితరులున్నారు.

ఉరి వేసుకొని వివాహిత మృతి

తుళ్లూరు, మే 4: వివాహిత ఉరివేసుకొని మృతి చెందిన ఘటన తుళ్లూరులో శనివారం రాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పల్నాడు జిల్లా పెదకూరపాడుకు చెందిన కంచర్ల సుష్మా(22) హుస్సేన్ ప్రేమించుకొని నాలుగేళ్ల క్రితం వివాహం చేసుకున్నారు. హుస్సేన్ ఐనవోలు ఓ యూనివర్శిటీలో సెక్యూరిటీ గార్డుగా పని చేస్తున్నాడు. రెండు సంవత్సరాలు పెదపరిమి గ్రామంలో నివాసం ఉన్నారు. ఏడు నెలల క్రితం తుళ్లూరులో ఓ ఇంటిని అద్దెకు తీసుకొని ఉంటున్నారు. శనివారం రాత్రి ఏడు గంటల సమయంలో చుట్టాల ఇంటికెళ్లి వచ్చిన సుష్మ అద్దె ఇంటిలో ఉరివేసుకుంది. అయితే ఓ వ్యక్తి భర్తకు ఫోన్‌చేసి నీ భార్యకు ఏమైందో చూసుకోమని చెప్పాడని భర్త హుస్సేన్ పోలీసులకు చెప్పాడు. హుటా హుటిన ఇంటికొచ్చిన అతను తలుపులు గడియ వేసి ఉండటం గమనించి కిటికీ డోర్ పగలగొట్టి లోనికి వచ్చి చూసేసరికి ఫ్యాన్‌కు చీరతో సుష్మా ఉరి వేసుకొని కనబడటంతో వెంటనే చున్ని తప్పించి చుట్టుపక్కల వారికి తెలిపాడు. వారు అంబులెన్స్‌కు ఫోన్ చేశారు. అప్పటికే సుష్మా మృతి చెందింది. ఘటనా స్థలాన్ని సీఐలు సుభాని, అనురాధలు పరిశీలించి కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

గునపాలకు కూడా భయపడని గుండె ఇది

● గుంటూరు పార్లమెంటు అభ్యర్థి పెమ్మసాని

● ప్రచార రథంపై గులకరాళ్లు విసిరిన అగంతకులు

● అగంతకులకు పెమ్మసాని హెచ్చరికలు

గుంటూరు, మే 4(ఆంధ్రజ్యోతి): 'యథా నాయక.. తథా కార్యకర్త అన్నట్టు ఉంది ఈ వైసీపీ కార్యకర్తల వ్యవహారం. మా మీద గులకరాళ్లు విసిరితే ఏమొస్తుంది బ్రదర్! మీ జగన్ లాగా గులకరాయి వ్యవహారాలు మీరూ మొదలు పెట్టారా? గులకరాయి కాదు గునపాలు ఎదురొచ్చినా భయపడే గుండె కాదు ఇది.. అని గుంటూరు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. ఎన్నికల పర్యటనలో భాగంగా ఆయన నగరంలోని తూర్పు నియోజకవర్గంలో శనివారం ప్రచారం నిర్వహించారు. అసెంబ్లీ అభ్యర్థి మోహమ్మద్ నజీర్‌తో కలిసి వెంకటాద్రిపేట, నెహ్రూనగర్, మోతిలాల్ నగర్, ఇజ్రాయిల్ పేట, గాంధీనగర్, పాత గుంటూరు, వినోబా నగర్, పొన్నూరు రోడ్, లాంచెస్టర్ రోడ్డు, సంగడిగుంట, లాలాపేట, గుంటూరువారితోట, ఓల్డ్ క్లబ్ రోడ్, కొత్తపేట, శనక్కాయల ఫ్యాక్టరీ తదితర ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. ఎండ తీవ్రతను సైతం లెక్కచేయని ప్రజలు కూటమి నాయకులకు స్వాగతం పలికారు.

రోడ్ షోలో భాగంగా ప్రజలను కలుస్తూ, వారి సమస్యలను పెమ్మసాని అడిగి తెలుసుకు న్నారు. ఈ క్రమంలో శనివారం సాయంత్రం పెమ్మసాని వాహనంపై కొందరు ఆగంతకులు గులకరాళ్లు విసిరారు. దాంతో పెమ్మసాని వారికి హెచ్చరికలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను వైఎస్ఆర్ కొడుకును, నాకు ఒక్కసారి అవకాశం ఇవ్వండి అని రాష్ట్రమంతా పర్యటన చేసిన జగన్‌ను నమ్మి ఏపీ ప్రజలు ఓటు వేశా రన్నారు. కూల్చివేతలతో పాలన ప్రారంభించిన జగన్ లాంటి నాయ కున్ని చరిత్రలో తాను ఎప్పుడూ చూడలేదన్నారు. వైసీపీ ప్రభుత్వానికి ఎంతసేపు కక్ష సాధింపు చర్యలే తప్ప వేరే పని లేదన్నారు. ఎప్పుడూ వినని కొత్త, వింత బ్రాండ్లతో మద్యం సీసాలను మార్కెట్లోకి వదిలి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నాడని విమర్శించారు. పరి పాలన చేయమని 151 సీట్లు ఇస్తే ఈ జగన్ ఇంట్లో పడుకొని నిద్రపోతూ, మెలకువ వచ్చినపుడల్లా పన్నులు పెంచి ప్రజలపై భారం మోపుతుంటారన్నారు. 2019కి ముందు, తర్వాత ఉన్న కరెంటు బిల్లులు, బస్ ఛార్జీలు, పెట్రోల్, డీజిల్ ధరలు, తదితరాలను ప్రజలు ఒక్కసారి గుర్తు చేసుకోవాలని కోరారు. పట్టాలు లేని వారికి ఇళ్ల పట్టాలను, ఇల్లు లేని వారికి టిట్కో నివాసాలు అందించేలా కృషి చేస్తానన్నారు.



గుంటూరు ఈస్ట్‌లో రోడ్ షో నిర్వహిస్తున్న పెమ్మసాని, నసీర్

పారిశ్రామికవేత్తల డొనేషన్లు అవినాశ్ పాలు

● గుంటూరు పార్లమెంటు అభ్యర్థి పెమ్మసాని ఆరోపణ

గుంటూరు, మే 4(ఆంధ్రజ్యోతి): కరోనా సమయంలో పరిశ్రమాధిపతులు ఇచ్చిన రూ.240 కోట్లు అవినాశ్‌రెడ్డి పరమయ్యాయని గుంటూరు పార్లమెంటు టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ ఆరోపించారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో అసెంబ్లీ కూటమి అభ్యర్థి మొహమ్మద్ నసీర్‌తో కలిసి శనివారం ఆయన ప్రచారంలో మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో పరిశ్రమాధిపతులు ఇచ్చిన డొనేషన్లు ఎంపీ అవినాశ్‌రెడ్డికి సీఎం జగన్మోహన్‌రెడ్డి ఇప్పించారని విమర్శించారు. అది వాస్తవం కాదని చెప్పే ధైర్యం జగన్మోహన్ రెడ్డికి ఉందా అని ఆయన సవాల్ చేశారు. పేద ప్రజల కోసం పారిశ్రామికవేత్తలు డొనేషన్లు ఇవ్వగా అవినాష్‌రెడ్డి ద్వారా బినామీలకు జగన్ రెడ్డి పంచారన్నారు. ఆ డొనేషన్ల లెక్కలు మొత్తం తమ దగ్గర ఉన్నాయని, తాము అధికారంలోకి వచ్చాక వాటిని ప్రజలకు వివరిస్తామని అన్నారు.

నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న వైసీపీ నాయకులు

● టీడీపీ కార్యకర్తలపై పోలీసుల వేధింపులు

● హోమ్ ఓటర్ల బాక్సులకు సీల్ లేకుండా తాళం

● కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన పెమ్మసాని, రామాంజనేయులు

గుంటూరు(కార్పొరేషన్), మే 4 : ప్రతిపాడు నియోజకవర్గంలో వైసీపీ నాయకులు నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని, అందుకు ఎన్నికల సిబ్బంది, పోలీసులు సహకరిస్తున్నారని, ప్రతిపాడు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి ఆంజనేయులు ఆరోపించారు. గుంటూరు ఎంపీ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్‌తో కలిసి వెళ్లి శనివారం కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డికి రామాంజనే యులు ఫిర్యాదు చేశారు. ఆయన కలెక్టరేట్ వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 85 సంవత్సరాలు నిండిన హోమ్ ఓటర్ల బ్యాలెట్ బాక్స్‌లకు సంబంధించి సీల్ వేయకుండా, కేవలం తాళం మాత్రం వేశారని తెలిపారు. ఆ విధంగా తాళం వేస్తే మరలా తీసి ఆ ఓట్లను ఏ విధంగానైనా మార్చవచ్చు అన్న అనుమానాన్ని ఆయన వ్యక్తం చేశారు. అదేవిధంగా తన నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులపై పోలీసుల వేధింపులు ఎక్కువయ్యాయన్నారు. పార్టీకి సంబంధించిన కరపత్రాలను తీసుకెళ్తున్నప్పటికీ వాహనాలను తనిఖీ చేసి సీజ్ చేస్తున్నారన్నారు. కరపత్రాలు ఎన్నికల ఖర్చులో చూపించడం జరిగిందని, అలాంటప్పుడు మా పార్టీ కార్యకర్తల వాహనాలను ఎందుకు సీజ్ చేస్తున్నారని ప్రశ్నించారు. ముట్లూరు గ్రామానికి చెందిన ఎంపీటీసీ కారును సీజ్ చేశారని, స్క్వాడ్ అధికారి రమాదేవి ఒక నక్సలైట్‌గా చూస్తున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చామన్నారు. వీటన్నిటిపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. ఎంపీ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ అధికారులు ఈ విధంగా వ్యవహరిస్తే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. బ్యాలెట్ బాక్సులకు సీల్ వేయాల్సిందేనని, తాళాలు వేస్తే కుదరదన్నారు. పార్టీ కార్యకర్తల కార్లను సీజ్ చేయొద్దని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామన్నారు.



కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డికి ఫిర్యాదు చేస్తున్న పెమ్మసాని, రామాంజనేయులు తదితరులు

లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించిన వారికి పెన్షన్లు మంజూరు చేయాలి

గుంటూరు(విద్య), మే 4 : ఈ ఏడాది మార్చి, ఏప్రిల్ నెలల్లో లైఫ్ సర్టిఫికెట్లు ఉప ఖజానా కార్యాలయంలో స్వయంగా అందజేసిన పెన్షనర్లకు వేలిముద్రలు పడలేదని సాంకేతిక కారణంతో సీఎఫ్ఎంఎస్‌లో అప్లోడ్ చేయుటకు నిరాకరించారని లైఫ్ సర్టిఫికెట్లు అందజేసిన వారందరికి పెన్షన్లు మంజూరు చేయాలని ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర శాఖ అధ్యక్షుడు శాస్త్రి, ట్రెజరర్ నాగరాజు, ఆర్గనైజింగ్ కార్యదర్శులు లవకుమార్, నారాయణరావు, సుబ్బారావు తదితరులు విజ్ఞప్తి చేశారు. సాంకేతిక కారణాలు చూపి పెన్షన్ నిలిపివేయడం సరికాదన్నారు. ఈ మేరకు విజయవాడలోని ట్రెజరీ శాఖ సంచాలకులు ఎన్.మోహనరావుకు సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు. లైఫ్ సర్టిఫికెట్లు ఇచ్చిన వారందరికీ ఏప్రిల్ నెల పెన్షన్ విడుదలకు అనుమతి మంజూరు చేస్తూ ట్రెజరీ శాఖకు ఆదేశాలు ఇచ్చి బిల్లులు సీఎఫ్ఎంఎస్‌కు పంపడానికి ఆయన సుముఖత వ్యక్తం చేశారని పేర్కొన్నారు.

పోలీస్ కుటుంబసభ్యులకు చెక్కుల అందజేత

గుంటూరు, మే 4: ఇటీవల కాలంలో పోలీసు డిపార్టుమెంట్‌లో పని చేస్తూ అనారోగ్యం కారణంగా మరణించిన పోలీసు కుటుంబసభ్యులకు సుమారు రూ.3 లక్షల 75 వేల రూపాయల చెక్కులను ముగ్గురు కుటుంబ సభ్యులకు అడ్మిన్ అడిషనల్ ఎస్పీ జీవీ రమణమూర్తి అందజేశారు. గుం టూరు ఆర్మ్‌డ్ రిజర్వ్ హెడ్ క్వార్టర్‌లో పనిచేస్తూ అనారోగ్యంతో బాధపడు తూ మార్చి 27న ప్రసాద్‌రావు మృతి చెందారు. ఆయన సతీమణి రమ్య కృష్ణకి రూ.లక్ష చేయూత చెక్కును, విడోఫండ్ 50వేలు, ఫ్లాగ్ ఫండ్ 25 వేలు గల చెక్కులను అందించారు. అలాగే కే శివశంకర్ రావు పెదకాకాని పీఎస్‌లో పనిచేస్తూ గత ఏడాది నవంబరు 17న గుండెపోటుతో మరణిం చారు. ఈ సందర్భంగా లక్ష రూపాయల చేయూత చెక్కును మరణించిన ఏఎస్ఐ కుమార్తె కే జ్యోతికి అందించారు. సీహెచ్ శ్రీనివాసరావు జిల్లా పోలీస్ ఆఫీసు నందు డీసీఆర్బీలో పనిచేస్తూ గత జనవరి 16న గుండె పోటుతో మరణించారు. జిల్లా అడ్మిన్ అడిషనల్ ఎస్పీ జీవీ రమణమూర్తి చేతుల మీదుగా లక్ష రూపాయలు గల అడిషనల్ కార్పస్ ఫండ్ చెక్కును కానిస్టేబుల్ సతీమణి పద్మజాకి అందజేశారు. ఈ కార్యక్రమంలో గుంటూ రు డీపీవో ఏవో వెంకటేశ్వరావు, పి.సెక్షన్ సూపరింటెండెంట్ రమాదేవి, హుస్సేన్ ఇతర ముఖ్యఅధికారులు పాల్గొన్నారు.



చెక్కులు అందుకున్న బాధిత కుటుంబసభ్యులతో అదనపు ఎస్పీ రమణ మూర్తి

అలరించిన శాస్త్రీయ సంగీత కచేరి

గుంటూరు(తూర్పు), మే 4 : స్థానిక లక్ష్మీపురం శ్రీ త్యాగరాజ సాంస్కృతిక సంఘం మాసోత్సవాల్లో భాగంగా శ్రీ త్యాగరాజ స్వామి కళావేదికగా కార్యదర్శి వల్లూరి కృష్ణ కిషోర్ ఆధ్వర్యంలో శ్రీ త్యాగరాజ స్వామి 257వ జయంతి సందర్భంగా శనివారం బ్రహ్మశ్రీ డాక్టర్ తాడేపల్లి లోకనాథ శర్మ, తెనాలి వారి శాస్త్రీయ సంగీత గాత్రకచేరీ వీనుల విందుగా జరిగింది. వీరికి వయోలిన్‌పై గాయత్రీ వరేణ్య, విశాఖపట్నం, మృదంగంపై పెరవలి జయభాస్కర్, హైదరాబాద్ వారు చక్కటి వాయిద్య సహకారాన్ని అందించారు. కళాకారులను ఉపాధ్యక్షులు ఎస్ గిరిజాశంకర్, కోశాధికారి రవీంద్రనాధ్ కార్యదర్శి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.



కచేరిలో పాల్గొన్న కళాకారులు

ఆకట్టుకున్న శ్రీకృష్ణార్జునయుద్ధం నాటకం

గుంటూరు(తూర్పు), మే 4: స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం అన్నమయ్య కళావేదికపై ఈశ్వర వరప్రసాద పరిషత్తు సహకారంతో శ్రీ లక్ష్మీనరసింహ నాట్యమండలి ధర్మపురి ఆధ్వర్యంలో చిలకమర్తి లక్ష్మీనరసింహం పంతులు రచన, డాక్టర్ సంగనభట్ల నరసయ్య దర్శకత్వంలో శ్రీ కృష్ణార్జున యుద్ధం పౌరాణిక పద్య నాటక ప్రదర్శన ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నది. శ్రీకృష్ణుడిగా డాక్టర్ నరసయ్య, అర్జునుడిగా నరహరి శర్మ, గయుడు, సాచ్చకిగా బొజ్జ రాజగోపాల్ శర్మ, నారదుడిగా సంగనభట్ల రామకృష్ణయ్య వారి పాత్రలకు న్యాయం చేశారు. పుడమి గ్రూపు ముత్తవరపు సురేష్, ప్రముఖ రంగస్థల, సినీ నటులు దర్శకుడు వైయస్ కృష్ణేశ్వరరావు ముఖ్య అతిథులుగా పాల్గొని పాత్రదారులను, సాంకేతిక నిపుణులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో దేవస్థానం పాలకమండలి అధ్యక్షుడు సీహెచ్ మస్తానయ్య, సాహితవేత్త మోదుగుల రవికృష్ణ, సెట్లం చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.



నాటకంలోని ఓ సన్నివేశం

గొప్ప పోరాటయోధుడు టిప్పుసుల్తాన్

● టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాడిశెట్టి

గుంటూరు(తూర్పు), మే 4 : బ్రిటీష్ వారితో పోరాడి కదనరంగంలోనే కన్నుమూసిన గొప్పపోరాట యోధుడు టిప్పుసుల్తాన్ అని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాడిశెట్టి మురళిమోహన్ కొనియాడారు. ముస్లిం హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ప్రముఖ చరిత్రకారులు సయ్యద్ నజీర్ అహమద్ రచించిన మైసూరు పులి టిప్పుసుల్తాన్ పుస్తక ఆంగ్ల అనువాదాన్ని శనివారం పట్టాభిపురంలో ఆయన కార్యాలయంలో తాడిశెట్టి మురళీమోహన్ ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముస్లిం హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు షేక్ ఖాజావలీ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా తాడిశెట్టి మురళి మాట్లాడుతూ బ్రిటీషర్లను దేశం నుంచి తరిమి కొట్టడానికి టిప్పు సుల్తాన్ దీర్ఘకాలంగా పోరాడారని గుర్తుచేశారు. అంతేగాక టిప్పుసుల్తాన్ అన్ని మతాలను సమానంగా గౌరవించారని, ఆయన మంత్రివర్గంలో ఎక్కువ శాతం హిందువులు ఉండేవారని వివరించారు. మనదేశానికి చెందిన రాజులు బ్రిటీష్‌వారితో చేతులు కలపడంతో ఆయన పోరాటంలో ఓడిపోయి వీరమరణం పొందారని తెలిపారు. నేటి యువత టిప్పుసుల్తాన్‌లోని దేశభక్తిని అలవరచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు షేక్ బాషా, షేక్ షాకీర్, షేక్ యాసిన్, టీడీపీ సీనియర్ నాయకులు పాలవర్తి రాము త దితరులు పాల్గొన్నారు.



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న తాడిశెట్టి మురళి తదితరులు

వైసీపీ ప్రభుత్వ పాలనతో తిరోగమనంలో అభివృద్ధి

● కాంగ్రెస్ తూర్పు అభ్యర్థి మస్తాన్‌వలి

గుంటూరు, మే 4: వైసీపీ ప్రభుత్వ పాలనతో రాష్ట్రంలో అభివృద్ధి జరగకపోగా తిరుగమనంలోకి వెళ్ళిందని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ తూర్పు నియోజకవర్గ అభ్యర్థి షేక్ మస్తాన్‌వలి విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఆయన పొన్నూరు రోడ్డులోని ఆలీనగర్, బ్రహ్మానందరెడ్డి స్టేడియం ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రత్తయ్య, రామకృష్ణ, షేక్ మౌలాలి పలువురు నాయకులున్నారు.

● పశ్చిమ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ రాచకొండ జాన్‌బాబు విస్తృత ప్రచారం చేస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం అరండల్‌పేట, పొట్టిశ్రీరాములునగర్, భారత్‌పేట, కొండయ్య కాలనీ ప్రాంతాల్లో ఇంటింటికి పర్యటించి కాంగ్రెస్ సంక్షేమ పథకాల కరపత్రాలను అందించారు.

మాయాబజార్ కార్మికులకు తోడుగా ఉంటాం

● తూర్పు నియోజకవర్గ కూటమి అభ్యర్థి మొహమ్మద్ నసీర్

గుంటూరు, మే 4 (ఆంధ్రజ్యోతి): మాయాబజార్ కార్మికులకు అన్ని విధాలా తోడుగా వుంటానని గుంటూరు తూర్పు నియోజకవర్గ కూటమి అభ్యర్థి మొహమ్మద్ నసీర్ భరోసా ఇచ్చారు. మాయాబజార్లో కూటమికు మద్దతుగా ఏర్పాటు చేసిన బేరింగ్ అసోసియేషన్ ఆత్మీయ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే నంబూరు సుభాని, మాజీ డిప్యూటీ మేయర్ గౌస్, హాజీ షౌఖత్, కార్పొరేటర్ మీరావలి, చిస్టీలతో కలిసి ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో నసీర్ మాట్లాడుతూ మాయాబజార్ బేరింగ్ వర్కర్లకు ఎప్పుడు తోడుగా ఉంటానని చెప్పారు. గత ఐదు సంవత్సరాలుగా పనులు లేక ప్రతి ఒక్క కార్మికుడు, వ్యాపారి ఆర్థికంగా నష్టపోయారన్నారు, జగన్మోహన్ రెడ్డి రాక్షస పాలన వల్ల వ్యాపార వ్యవస్థలన్నీ అతలాకుతలమై పోయాయన్నారు. స్థానిక ఎమ్మెల్యే ముస్తఫా తూర్పు నియోజకవర్గానికి, మాయాబజార్ కార్మికులకు చేసిందేమీ లేదన్నారు. గత ఎమ్మెల్యేలు గుంటూరుకు తమ వంతుగా ఏదో ఒకటి చేశారు కానీ ఎమ్మెల్యే ముస్తఫా 10 సంవత్సరాలుగా చేసిందేమీ లేదన్నారు. ఈ విషయం అర్థమయ్యే ఆయన కూతురిని రంగంలోకి దించి ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నాడన్నారు. పది సంవత్సరాలుగా గుంటూరు యువతను నాశనం చేస్తూ గుంటూరును గంజాయి హబ్‌గా మార్చేశారని ఆరోపించారు. వక్ఫ్‌బోర్డు ఆస్తుల్ని కూడా తన అల్లుడికి కట్ట పెట్టడానికి ప్రయత్నించారన్నారు. చాలాకాలంగా ఒక్క రూపాయి కూడా ఫీజు వసూలు చేయకుండా పేద పిల్లలను తీర్చిదిద్దేందుకు నడుపుతున్న అంజుమన్ స్కూల్‌ను తన తమ్ముడుకి కట్టబెట్టి ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరు రానున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్థులైన తనను, పెమ్మసాని చంద్రశేఖర్‌ను సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపియాలని కోరారు. ఈ కార్యక్రమంలో డేగల ప్రభాకర్, వనమా నరేంద్ర, చిట్టాబత్తిన చిట్టిబాబు, వేములకొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కూటమి గెలుపునకు సైనికుల్లా పనిచేయాలి: నసీర్

ఎన్డీఏ కూటమి అభ్యర్థుల గెలుపునకు ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాలని నసీర్ కోరారు. ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్‌తో కలిసి శనివారం ఆయన రోడ్‌షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ పాలనలో జగన్‌రెడ్డి పేదలను పేదలుగానే వుంచుతూ తాను ఆస్తులు పోగేసుకున్నాడని అన్నారు. సంక్షేమ పథకాలకు కోతలు పెడుతూ ఆ సొమ్మును ఆయన బినామీలకు తరలించుకున్నాడన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు అందిస్తామన్నారు.



బేరింగ్ వర్కర్ల సమావేశంలో మాట్లాడుతున్న నసీర్

అధికారులు అప్రమత్తంగా విధులు నిర్వహించాలి

● కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

గుంటూరు(కార్పొరేషన్), మే 4 : ఎన్నికల ప్రక్రియ సజావుగా జరగడంలో ఈవీఎంల కమిషనింగ్‌కి అత్యంత ప్రధానమైన పాత్ర ఉంటుందని, విధులు కేటాయించబడిన అధికారులు అప్రమత్తంగా విధులు నిర్వహించాలని గుంటూరు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. శనివారం గుంటూరు తూర్పు నియోజకవర్గ పరిధిలోని ఈవీఎంల కమిషనింగ్ సెంటర్ అయిన ఏసీ కాలేజిని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కీర్తి చేకూరి, అసిస్టెంట్ కలెక్టర్ పవార్ స్వప్నిల్ జగన్నాధ్, ఐటి నోడల్ అధికారి రఘులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తొలుత ఒక్కో ఈవీఎం కమిషనింగ్‌కు ఎంత సమయం పడుతుంది, ఎంతమంది సిబ్బంది కేటాయించింది తదితర వివరాలను రిటర్నింగ్ అధికారి కీర్తి చేకూరిని అడిగి తెలుసుకొని, మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో ఈవీఎంల కమిషనింగ్ కీలకమని ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా విధులు నిర్వహించాలన్నారు. కమిషనింగ్ చేసిన వాటిని మాక్ పోల్ చేయాలన్నారు. కమిషనింగ్‌లో సమస్య ఎదురైనా వెంటనే టెక్నికల్ సిబ్బంది, మాస్టర్ ట్రైనర్ల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అనంతరం ఎన్నికల ముందు రోజు తూర్పు నియోజకవర్గ పోలింగ్ అధికారులకు ఏసీ కాలేజిలోనే ఈవీఎంలు, ఇతర పోలింగ్ సామగ్రి డిస్ట్రిబ్యూషన్ జరుగుతుందని, డిస్ట్రిబ్యూషన్‌కు సెక్టార్ అధికారుల వారిగా బాధ్యతలు కేటాయించాలని రిటర్నింగ్ అధికారికి సూచించారు.



ఏసీ కళాశాలలో ఈవీఎంల కమిషనింగ్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, పక్కన కమిషనర్ కీర్తి చేకూరి

ప్రచారానికి నిర్ణీత గడువు లోపు అనుమతులు : కలెక్టర్

గుంటూరు, మే 4 (ఆంధ్రజ్యోతి): ప్రింట్, ఎలక్ట్రానిక్ మాధ్యమాల ద్వారా వివిధ రాజకీయ పార్టీలు ప్రచారం చేసుకునేందుకు ప్రీ సర్టిఫికేషన్ కోసం దరఖాస్తు చేసుకున్న వాటిని పరిశీలించి నిర్ణీత గడువులోపు అనుమతులు జారీ చేయాలని జిల్లా కలెక్టర్, మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ చైర్మన్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. కలెక్టర్ ఛాంబర్‌లో శనివారం ఎంసిఎంసి కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రీ సర్టిఫికేషన్‌లు నిర్ణీత సమయంలో పరిశీలించి జారీ చేయాలని కోరారు. పత్రికలలో వచ్చే చెల్లింపు వార్తలపై పరిశీలించి సంబంధిత రిటర్నింగ్ అధికారులకు పంపేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సోషల్ మీడియాలో వచ్చే రాజకీయ ప్రచార కార్యక్రమాలను పరిశీలించాలన్నారు. ఏదైనా అవాస్తవ వార్తలు సోషల్ మీడియాలో వచ్చినట్లయితే వాటిపై తగు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ పవార్ స్వప్నిల్ జగన్నాథ్, కమిటీ సభ్యులు సాంబశివరావు, రమేష్ చంద్ర, రవి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

జూలై 25 నుంచి అంతర్జాతీయ సదస్సు

గుంటూరు(విద్య), మే 4 : యువ నిపుణుల ఆలోచనలతో రూపొందించే నూతన ఆవిష్కరణల కోసం ఆర్వీఆర్ అండ్ జేసీ ఆధ్వర్యంలో జూలై 25 నుంచి 27వ తేదీ వరకు అంతర్జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు కళాశాల కార్యదర్శి రాయపాటి గోపాలకృష్ణ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భారతదేశంలో నిర్వహించే తొలి అంతర్జాతీయ సదస్సు నిర్వహణకు అమెరికాలోని ప్రధాన కార్యాలయం నుంచి తమ కళాశాల ఐఈఈఈ, ఐఈఎస్, స్టూడెంట్ చాప్టర్ కు బాధ్యతలను కేటాయిస్తూ నిధులు అందజేయడం జరిగిందని తెలిపారు. హైదరాబాద్‌లోని బేగంపేటలో గల ప్లాజా హోటల్‌లో జరగనున్నట్లు తెలిపారు. సదస్సుకు సంబంధించి ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ కోసం https://syp.ieee-ies.org అనే వెబ్‌సైట్‌ను ఆవిష్కరించారు. 'గ్రీన్ ఎనర్జీ టెక్నాలజీస్, అవకాశాలు, సవాళ్లు, పరిష్కారాలు' అనే ప్రధాన అంశంపై అంతర్జాతీయ సదస్సు జరగనుందని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్, అకడమిక్ అండ్ ఆర్ అండ్ డి డైరెక్టర్ డాక్టర్ కె.రవీంద్ర, కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్ అండ్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ ఎన్వీ శ్రీనివాసరావు, కార్యక్రమ నిర్వహణ కమిటీ చైర్‌పర్సన్ డాక్టర్ పి. త్రిపుర, ఐఈఎస్ స్టూడెంట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



పోస్టర్స్ ఆవిష్కరిస్తున్న రాయపాటి గోపాలకృష్ణ తదితరులు

కుంకుమ బండ్ల ఊరేగింపు

వట్టిచెరుకూరు, మే 4: వట్టిచెరుకూరు ప్రజల ఆరాధ్య దేవత అద్దంకమ్మ వారి తిరునాళ్లలో భాగంగా శనివారం మంగళవాయిద్యాలు, కనకతప్పెళ్లతో. అలంకరించిన ట్రాక్టర్లతో అమ్మవారికి కుంకుమ సమర్పించుకొన్నారు.

నేడు శిడిమాను మహోత్సవం

అద్దంకమ్మవారి తిరునాళ్లలో చివరి ఘట్టం శిడిమాను మహోత్సవం ఆదివారం నిర్వహించనున్నారు. ఈ మేరకు ఆలయం వద్ద విస్తృత ఏర్పాట్లు చేశారు.

తెనాలి వార్తలు

◆ తెనాలి ◆ పొన్నూరు



కొల్లిపరలో ప్రచారం నిర్వహిస్తున్న అమరావతి రైతు మహిళలు

అమరావతి జేఏసీ ఆధ్వర్యంలో ప్రచారం

కొల్లిపర, మే 4 : మండల కేంద్రం కొల్లిపరలో అమరావతి జేఏసీ ఆధ్వర్యంలో శనివారం ప్రచారం నిర్వహించారు. అమరావతి రైతులు, రైతు మహిళలు దళిత జేఏసీ నాయకులు, ముస్లిం జేఏసీ సమన్వయ కమిటీ సభ్యులు బృందంగా ఏర్పడి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఇంటింటికి తిరుగుతూ రాజధాని ఇక్కడే ఉంటుందని చెప్పి ప్రజలను మోసం చేసినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధే చేసే నాయకుడిని, రాష్ట్ర రాజధాని అమరావతిని నిర్మించే నాయకుడిని ఎన్నుకోవాలని ప్రజలకు తెలియజేశారు. కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

ఈవీఎంల పనితీరు పరిశీలన

పొన్నూరు టౌన్, మే 4: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఈవీఎంల సంసిద్ధత కార్యక్రమం శనివారం జరిగింది. పట్టణంలోని సెయింట్ ఆన్స్ పాఠశాలలో ఈవీఎం తయారీ సంస్థ బీఈఎల్ కంపనీ ఇంజనీర్ల పర్యవేక్షణలో కమిషనింగ్ ఆఫ్ ఈవీఎంస్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారి ఎ లక్ష్మీకుమారి పోటీలో ఉన్న అభ్యర్థుల చీఫ్ ఎలక్షన్ ఏజెంట్లు, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.



ఈవీఎంల పనితీరును పరిశీలిస్తున్న ఎన్నికల అధికారులు

నేటి నుంచి పోస్టల్ బ్యాలెట్ ఓట్లు

తెనాలి అర్బన్, మే 4: తెనాలి నియోజకవర్గంలో పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ఆదివారం నుంచి ఓటు హక్కు కల్పిస్తారు. కొత్తపేటలోని రావి సాంబయ్య మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశాలలో ఇందుకోసం ఏర్పాట్లు చేశారు. 5, 6, 7 తేదీల్లో ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి. తెనాలి నియోజకవర్గంలో పనిచేస్తూ ఓటు కలిగిన ఉద్యోగులు, ఉపాధ్యాయులు 3 వేల మందికి పైగా ఓటు కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ మూడు రోజుల్లో ఎన్నికల విధులు నిర్వహించే ఉద్యోగులు తమ ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలని ఎన్నికల అధికారులు కోరారు.

చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ

తెనాలి, మారీసుపేట మే 4: స్థానిక బోసురోడ్డులోని పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద అన్నదాత సుఖీభవ తెనాలి వారి ఆధ్వర్యంలో చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ చేశారు. శనివారం అన్నదాత సుఖీభవ సభ్యులు జాస్తి శ్రీనివాసరావు, పద్మావతి దంపతులు, గుమ్మడి వెంకటనారాయణ, మాధవి దంపతుల సహకారంతో చల్లని మజ్జిగను పాదచారులకు, పట్టణ ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వీవీ ప్రతాప్, కుర్రా శ్రీనివాసరావు, అబ్దుల్ రజాక్, పోతరాజు, బాలు నాయక్, శ్రీను, సంఘ సభ్యులు పాల్గొన్నారు.



హోమ్ ఓటింగ్ చేయిస్తున్న ఎన్నికల అధికారులు

ఇంటి వద్దే 344 మంది ఓటింగ్

తెనాలి అర్బన్, మే 4: నియోజకవర్గంలో 344మంది హోమ్ ఓటింగ్ హక్కు వినియోగించుకున్నారు. ఎన్నికల కమిషన్ ఈ ఎన్నికల్లో ప్రత్యేకించి పోలింగ్ కేంద్రానికి రాలేని వికలాంగులు, వృద్ధులకు ఇంటి వద్దే ఓటు వేసే అవకాశం కల్పించింది. ఇందుకోసం సెక్టార్ ఆఫీసర్లు తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాల్లో 85 ఏళ్ల వయసు పైబడిన వృద్ధులు, పోలింగ్ కేంద్రానికి రాలేని వికలాంగులను గుర్తించారు. వారి చేత ఓటు వేయించేందుకు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి మూడు బృందాలను ఏర్పాటుచేసి హోమ్ ఓటింగ్ కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం 166 మంది, శనివారం 178 మంది చేత ఓటింగ్ చేయించారు.



దర్శకుడిని సన్మానిస్తున్న దిలీప్‌రాజా తదితరులు

రాష్ట్రంలో సినీ పరిశ్రమ అభివృద్ధి లక్ష్యం కావాలి

● దర్శకుల దినోత్సవంలో సినీ దర్శకులు

తెనాలి అర్బన్, మే 4 : రాష్ట్రంలో సినీ పరిశ్రమ అభివృద్ధే లక్ష్యంగా పెట్టుకోవాలని జాతీయ అవార్డు గ్రహీత, దర్శకుడు సి.ఉమామహేశ్వరరావు చెప్పారు. సుల్తానాబాద్‌లోని రత్నాఫార్చ్యూన్ కల్యాణ మండపంలో శనివారం సినీ దర్శకుల దినోత్సవం నిర్వహించారు. మా ఏపీ వ్యవస్థాపకుడు దిలీప్‌రాజా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో దర్శకరత్న దాసరి నారాయణరావు స్మారక పురస్కారాన్ని అంకురం, మౌనం చిత్రదర్శకుడు అయిన ఉమామహేశ్వరావుకు ప్రదానం చేశారు. 40 సినిమాలకు దర్శకత్వం వహించిన పారేపల్లి భరత్‌కు దాసరి పురస్కారం అందజేశారు. దర్శకులు డాడీ శ్రీనివాస్, ఓంసాయి, సోమసుందరం, చలువాది ప్రసాద్‌లను ఘనంగా సన్మానించారు. ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మేనేజర్ శ్రీనివాసనాయక్ మాట్లాడుతూ, రాష్ట్రంలో చిత్రీకరించే సినిమాలకు లోకేషన్లు ఉచితంగా ఇస్తున్నామన్నారు. వర్ధమాన హీరోయిన్లు దివిజ, మౌనికారెడ్డి, టీనా చౌదరిలను సన్మానించారు. డాక్టర్ శ్యాంప్రసాద్, డాక్టర్ అయినంపూడి శరత్ బాబు, కె.రత్నాకర్, మిలటరి ప్రసాద్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పవన్ పర్యటనను అడ్డుకునే కుట్ర

హెలిప్యాడ్ ధ్వంసంపై వెల్లువెత్తిన నిరసనలు

పొన్నూరుటౌన్, మే4: ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పొన్నూరు పర్యటనకు రానున్న నేపథ్యంలో కొంతమంది హెలిప్యాడ్ ధ్వంసం చేసిన ఘటన సర్వత్రా నిరసనలకు కారణమైంది. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కోసం సజ్జా ఫంక్షన్ హాల్ ఎదురుగా హెలిప్యాడ్‌ను ఏర్పాటు చేశారు. అయితే శుక్రవారం అర్ధరాత్రి 2 గంటల సమయంలో వైసీపీకి చెందిన వ్యక్తులు హెలిప్యాడ్‌ను జేసీబీ సహాయంతో ధ్వంసంచేసి వెళ్లిపోయారు. అదే సమయంలో ఏర్పాట్ల కోసం బారికేడ్లు తీసుకొని అక్కడి వచ్చిన కూలీలు ప్రశ్నించటంతో జేసీబీని లారీపై ఎక్కించుకుని వెళ్లిపోయారు. జేసీబీ, లారీ వైసీపీ అభ్యర్థి అంబటి మురళీకృష్ణ ఫుడ్ కాంట్రాక్ట్ చూస్తున్న వ్యక్తి పేరుతో ఉన్నట్లు టీడీపీ, జనసేన నాయకులు గుర్తించారు. కేవలం పవన్ కళ్యాణ్ పొన్నూరు పర్యటనకు ఆటంకాలు కల్పించి పర్యటనను అడ్డుకునేందుకే హెలిప్యాడ్‌ను ధ్వంసం చేశారని టీడీపీ, జనసేన కూటమి పార్టీల శ్రేణులు ఆరోపించారు.

ఘోరంగా ఓడించి బుద్ధి చెబుతాం..

కాపు సామాజికవర్గ అభ్యున్నతిని ఓర్వలేక హెలిప్యాడ్ ధ్వంసం చేశారని జనసేన సమన్వయ కర్త వడ్రాణం మార్కండేయ బాబు ఆరోపించారు. హెలిప్యాడ్‌ను ధ్వంసం చేసిన ఘటన తెలుసుకున్న జనసైనికులు శనివారం ఆ ప్రాంతానికి చేరుకొని నిరసనకు దిగారు. సమన్వయ కర్త వడ్రాణం మార్కండేయబాబు మాట్లాడుతూ ఇప్పటికే కులాల వారీగా చిచ్చు రగిలించాలని, అంబటి మురళి చేసిన కుట్రలను జనసైనికులు అడ్డుకున్నారని ఆరోపించారు. కాపులంతా తనవైపే ఉన్నారంటూ ప్రగల్భాలు పలికిన మురళి హెలిప్యాడ్ ధ్వంసంపై ఏం సమాధానం చెబుతారని నిలదీశారు. సత్తెనపల్లిలో చేసిన కుట్రలనే ఇక్కడ అమలు చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. తక్షణమే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆదివారం జనసేనాని పర్యటన యథావిధిగా సాగుతుందని పర్యటనకు కూటమి పార్టీల నాయకులు, అభిమానులు పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

మురళిపై వైసీపీలోనూ వ్యతిరేకత

ఇటీవల ఎన్నికల ప్రచారంలో సామాజిక అంశాల ప్రస్తావన తీసుకొచ్చి వివాదస్పద వాఖ్యలను చేసిన అంబటి మురళీ తీరుపై కూటమి పార్టీల అభిమానుల నుంచే కాకుండా వైసీపీ నుంచి కూడా వ్యతిరేకత వ్యక్తం అవుతోంది. పవన్ కళ్యాణ్ పొన్నూరు వస్తే ఘోరమైన ఓటమి తప్పదని భయంతోనే హెలిప్యాడ్ విధ్వంస రచన చేసారని మండిపడుతున్నారు. తొలిసారిగా పొన్నూరు గడ్డపై అడుగుపెట్టనున్న జనసేన అధినేత పవన్



ధ్వంసమైన హెలిప్యాడ్ వద్ద నిరసన తెలుపుతున్న జనసైనికులు

కళ్యాణ్‌ను చూసేందుకు ఇప్పటికే పొన్నూరు, ఇరత ప్రాంతాలకు చెందిన అభిమానులు, జనసైనికులు తదితరులు ఉత్సాహంతో ఉన్నారు. పవన్ కళ్యాణ్ పర్యటనను అడ్డుకునే కుట్రలో భాగంగానే అంబటి ఆదేశాలతో ఇలాంటి చర్యలకు వైసీపీ నాయకులు పూనుకున్నారని జనసైనికులు తీవ్ర వ్యతిరేకతను వ్యక్తం చేస్తున్నారు.

అంబటికి మతిభ్రమించింది: గొట్టిముక్కల

పెదకాకాని, మే 4: పొన్నూరు టీడీపీ అభ్యర్థి ధూళిపాళ్ల నరేంద్రపై గెలవలేక, ముందుగానే ఓడిపోతామని, భరించలేక వైసీపీ అభ్యర్థి అంబటి మురళీకృష్ణకు మతిభ్రమించిందని టీడీపీ కాపు సంఘం నాయకులు గొట్టిముక్కల పూర్ణచంద్రరావు ఆరోపించారు. శనివారం పెదకాకాని మండల టీడీపీ కార్యాలయంలో జరిగిన టీడీపీ కాపు సంఘం నాయకుల విలేకరుల సమావేశంలో పూర్ణచంద్రరావు మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పొన్నూరు రాకతో మీ చరిత్రలు తారుమారవుతాయని, అందుకే ఆయన దిగాల్సిన హెలిప్యాడ్ స్థలాన్ని ధ్వంసం చేయించారని ఆరోపించారు. ఇటువంటి వాటిని పిరికిపంద చర్యలు అంటారన్నారు. ప్రజాస్వామ్యంలో ఇటువంటి చర్యలకు ఆస్కారం లేదన్నారు. వెంకటకృష్ణాపురం సర్పంచ్ ధూళిపాళ్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ రాకతో వైసిపికి డిపాజిట్లు కూడా దక్కవని అన్నారు. ఓటమి భయంతోనే ఇటువంటి చర్యలకు పాల్పడుతున్నారన్నారు. వైసీపీ అభ్యర్థి అంబటి మురళి చర్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కాసుల హరిబాబు, కోటేశ్వరావు, కాపు సంఘం నాయకులు కంకణాల గోపి శంకర్, దంతాల శ్రీనివాసరావు, బండారు రాము, మైల బుజ్జి, మునగ గోపీచంద్, కళ్యాణం శంకర్రావు, బండారు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థులను గెలిపించండి

● డాక్టర్ పెమ్మసాని శ్రీరత్న, నాదెండ్ల ప్రచారం



నందివెలుగు రోడ్డుషోలో అభివాదం చేస్తున్న నాదెండ్ల మనోహర్, చంద్రశేఖర్ సతీమణి శ్రీరత్న

కొల్లిపర, మే 4: ఎన్డీఏ కూటమితోనే రాష్టంలో అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ సతీమణి డాక్టర్ శ్రీరత్న అన్నారు. శనివారం మండల పరిధిలోని అన్నవరం, హనుమాన్‌పాలెం, దావులూరిపాలెం గ్రామాల్లో గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ సతీమణి డాక్టర్ శ్రీరత్న, ఉమ్మడి పార్టీల తెనాలి ఎమ్మెల్యే అభ్యర్థి నాదెండ్ల మనోహర్ సతీమణి డాక్టర్ మనోహరం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న మనోహర్‌కు గాజుగ్లాసు గుర్తుపై, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పెమ్మసాని చంద్రశేఖర్‌కు సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు యర్రు వెంకయ్యనాయుడు, భీమవరపు కిశోర్‌రెడ్డి, కట్టా శ్రీహరిరెడ్డి, కొల్లి కోటిరెడ్డి, దొంతగాని శ్రీను, మొవ్వా వెంకయ్య, దివ్వెల ఏడుకొండలు, పాలడుగు జోగేంద్ర, కొండా కిశోర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డ్‌షోకు విశేష స్పందన

తెనాలి రూరల్, మే 4: మండలంలోని నందివెలుగులో కూటమి అభ్యర్థుల రోడ్డుషోకు ప్రజల నుంచి విశేషస్పందన లభించింది. కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి నాదెండ్ల మనోహర్, ఎంపీ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ సతీమణి శ్రీరత్నలు శనివారం నందివెలుగులో రోడ్డుషోగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల మేనిఫెస్టోను ప్రజలకు వివరించి అభివృద్ధి సంక్షేమం వైపు నడిపించే కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

కఠెవరంలో...

తెనాలి రూరల్, మే 4: విదేశాల్లో వేలకోట్లు ఆస్తి ఉండి ప్రశాంత జీవితాన్ని విడిచిపెట్టి సొంత గడ్డకు సేవచేసి మాతృభూమి రుణం తీర్చుకోవాలన్న మంచి ఆశయంతో డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ రాజకీయాల్లోకి వచ్చారని అవినీతికి తావులేకుండా ప్రాంతాన్ని అభివృద్ధి చేయడంతోపాటు ప్రజలకు మంచి చేస్తాడని టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఎంపీ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ సతీమణి డాక్టర్ శ్రీరత్న చెప్పారు. శనివారం మండలంలోని కఠెవరం గ్రామానికి విచ్చేసిన శ్రీరత్న గ్రామంలో ఉమ్మడి పార్టీ నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల బ్యాలెట్ పేపర్ నమునాను విడుదలచేసి ఆమె ప్రసంగించారు. ఎంపీ అభ్యర్థిగా పోటీచేస్తున్న డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ చిన్నతనం నుంచి ఎన్నో కష్టనష్టాలు చవిచూసి ఇంత స్థాయికి ఎదిగారని చెప్పారు. సొంతగడ్డపై ప్రజలకు మంచి చేయాలన్న తలంపుతో ఇక్కడ పోటీలో నిలుచున్నారని చెప్పారు. చంద్రశేఖర్ ఆశయానికి తాము కూడా మద్దతుగా నిలిచామని ప్రజలందరూ కూడా పెమ్మసానిని రానున్న ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి గుర్తు సైకిల్ గుర్తుకు ఓటువేసి గెలిపించాలని కోరారు. మాజీ స్పీకర్‌గా ఈ ప్రాంతంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసిన మంచి పేరు ఉన్న కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి నాదెండ్ల మనోహర్‌ను గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని శ్రీరత్న విజ్ఞప్తి చేశారు. గ్రామ సర్పంచ్ బండికళ్ళ ప్రసాద్, జెట్టి రేణుక, గ్రామ టీడీపీ అధ్యక్షుడు గిరి, కంచర్ల ఏడుకొండులు, ఎంపీటీసీ భగత్‌సింగ్, రవి కిషోర్, పానకాలు శ్రీనివాసరరావు, కంచర్ల నాగభూషణం, ఆరేపల్లి శ్రీకృష్ణ, మాల కొండమ్మ రాజు, కనపర్తి సుజాత పలువురు ఉమ్మడి పార్టీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



కొల్లిపర మండలం అన్నవరంలో ప్రచారం నిర్వహిస్తున్న డాక్టర్ శ్రీరత్న, డాక్టర్ మనోహరం



గుడివాడలో మహిళలతో మాట్లాడుతున్న డాక్టర్ శ్రీరత్న

గుడివాడలో...

తెనాలి రూరల్, మే 4: ప్రజలందరి అభిష్టం ఒక్కటే.. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించుకోవాలి.. రాజధాని అమరావతి నిర్మాణాన్ని పూర్తిచేసి మన ప్రాంతంలోనే ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపరుచుకోవాలని ఎంపీ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ సతీమణి డాక్టర్ శ్రీరత్న అన్నారు. శనివారం మండలంలోని గుడివాడలో గ్రామస్తులతో కూటమి నాయకులు, కార్యకర్తలతో శ్రీరత్న ఆత్మీయ సమావేశం నిర్వహించారు. రాష్ట్రానికి కూటమి అభ్యర్థుల విజయం ఎంత అవసరమో అన్న విషయాన్ని ప్రజలకు వివరించారు. ఐదేళ్ళ వైసీపీ పాలనలో అభివృద్ధికి నోచుకోని రాజధానిపై ప్రస్తావించారు. భూములు త్యాగం చేసిన రైతులు చేపట్టిన దీక్షలు, మహిళలని కూడా చూడకుండా వారిపై జరిపిన దాడులను గుర్తు చేశారు. రాష్ట్రంలో ఇదే పాలన మరి కొన్ని ఏళ్లు కొనసాగితే ప్రజల స్థితిగతులు కూడా తీవ్రంగా దెబ్బతినే పరిస్థితి ఉందన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యడ్లపాటి రాకేష్, కావూరి చంద్రమోహన్, పలువురు టీడీపీ,జనసేన, బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

30 ఏళ్లనాటి రౌడీయిజాన్ని మళ్లీ తెచ్చారు

● ఎమ్మెల్యే శివకుమార్‌కు ఐతానగర్ వాసి, ఓ న్యాయవాది లేఖ

తెనాలి, మే 4, (ఆంధ్రజ్యోతి): అయ్యా ఎమ్మెల్యే గారూ! తెనాలిలో 30 ఏళ్ల కిందట ఉన్న రౌడీయిజాన్ని మళ్లీ తీసుకువచ్చారు అంటూ ఓ ఐతానగర్ వాసి, న్యాయవాది తెనాలి ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్‌కు శనివారం రాసిన లేఖ చర్చనీయాంశమైంది. గంజాయి పొట్లాల ద్వారా గడప గడపకు పుష్కలంగా అందుతోంది. హత్యలు పెరిగిపోయాయి. సెటిల్‌మెంట్‌లు, పంచాయితీలయితే చెప్పనవసరమేలేదు. చివరకు దారిన వెళ్లేవారికి కూడా రక్షణ లేకుండా పోయింది. ఏదైనా అన్యాయం జరిగితే అదేమని అడిగేలోపే కొట్టేస్తున్నారు. ఈ గడ్డపై ఎందరో మహనుబావులు పుట్టారు. వారిలో మీ తండ్రిగారు కూడా ఒకరు. కానీ మీరు మీ తండ్రి అంతటి పేరు తెచ్చుకోలేకపోయారు. మీకు అంతటి కీర్తి రావాలంటే ఇప్పటికైనా రౌడీయిజం, అరాచకం, అక్రమాలు ఆగిపోయేలా చూడాలంటూ లేఖలో రాశారు. దానిని రిజిస్టర్ పోస్టులో ఆయనకు పంపారు. ఆ ప్రతులను మీడియాకూ పంపారు. లేఖలో పేర్కొన్న వివరాలు... మీరు ఎమ్మెల్యేగా ఎన్నికైన కొత్తలో ఒక మాట చెప్పారు... 'ఎంతో మంది శాసనసభ్యులను చూసి ఉంటారు. అందరూ వేరు... నేను వేరు' అన్నారు. మరోసారి ఐతానగర్‌వాసి గెలిచాడు. మాకు మేలు చేస్తాడని సంతోషపడ్డాం. కానీ ఐతానగర్ పరిస్థితిని చూస్తే దీనికి విరుద్ధంగా ఉంది. హత్యలు, రౌడీయిజం, దౌర్జన్యం, దోపిడీలు, ఆక్రమణలు పెరిగిపోయాయి. 30 ఏళ్ల క్రితం ఇదే పరిస్థితి ఉంటే అంతా భయపడిపోయాం. అప్పటి పాలకులు దీనిని అరికట్టాలని సమర్థులైన అధికారులను తీసుకురావటం, వారు నిష్పక్షపాతంగా చర్యలు తీసుకోవడంతో ప్రశాంతత నెలకొంది. అప్పటి నుంచి ప్రశాంతంగా ఉన్నామనుకుంటే, నాలుగున్నరేళ్లుగా మళ్లీ రౌడీలు పుట్టుకొచ్చి హత్యలు, దౌర్జన్యాలు, దోపిడీలు, సెటిల్‌మెంట్లు చేస్తున్నారు. రోడ్ల వెంట ఆక్రమించి కట్టడాలు కడుతున్నారు. ఇళ్ల ముందుకూడా ఆక్రమించేశారు. బయటకు రావటానికి దారిలేక ఈదర గోవర్ధనరావు ఇంటిముందు కట్టిన విచిత్ర కట్టడాలపై అడిగితే వారి కుమారుడిపై దౌర్జన్యం చేశారు. అన్నీ తెలిసికూడా మీరు మౌనం వహించారు. నన్నపనేని సత్యనారాయణ వీధిలో జరిగిన హత్య భయభ్రాంతులను చేసింది. చిన్న పొట్లాలలో గంజాయి గడపడగపకూ చేరుతోంది. చిన్నపాటి సరఫరాదారులు అరెస్టయితే, అసలు సూత్రదారులు మాత్రం బయట తిరుగుతూ మీ ఫొటోలతో ఊరంతా ఫ్లెక్సీలు వేయించుకుంటున్నారు. దివంగత నాయకులు నన్నపనేని వెంకట్రావు విగ్రహం కనిపించకుండా షాపులు నిర్మించుకున్నారు. నిన్న కాక మొన్న సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌పై దాడిచేసి విచక్షణా రహితంగా కొట్టారు. కొట్టినవారు గంజాయి మత్తులో ఉన్నారని తెలిసినా చర్యలులేవు. రాజధాని కోసం మహిళలంతా పేరంటాళ్లమ్మ గుడి దగ్గర కొబ్బరి కాయలు కొట్టడానికి వస్తే పోలీసులతో నెట్టించారు. కాలం గడిచిపోయినా ఎవరి చరిత్ర ఏంటనేది చరిత్రలో లిఖించబడుతూనే ఉంటుంది. ఎందరో మహనుబావులు ఏలిన గడ్డ ఇది. అందులో మీ తండ్రి లాంటి గొప్పవారూ ఉన్నారు. మీకూ అటువంటి చరిత్ర కావాలంటే అరాచకాలు అదుపుచేసి, మంచి ఎమ్మెల్యేగా నిలిచిపోవాలని ఆశిస్తున్నాం. ఆంధ్రుల కలల రాజధాని ఒక మూర్ఖుడి కారణంగా కరిగిపోతూ ఉంటే, వ్యతిరేకించటంపోయి, సమర్థించటం దారుణం. దీనంతటికీ కారణమయిన ఒక ప్రపంచ ప్రఖ్యాత అవినీతిపరుని అధికారం త్వరలో అంతం కాబోతోంది. ఇకపై ప్రతి సంవత్సరం జూన్ 4 తేదీని రెండో దీపావళిగా జరుపుకోబోతున్నాం అంటూ రాసిన లేఖ చర్చనీయాంశమైంది.



టీడీపీలో చేరిన సుద్ధపల్లి వాసులతో నరేంద్ర కుమార్

ఎన్డీఏ కూటమితోనే రాష్ట్ర ప్రగతి: ధూళిపాళ్ల

పొన్నూరు టౌన్, మే 4: ఎన్డీఏ కూటమితోనే రాష్ట్ర ప్రగతి ముడిపడి ఉందని మాజీ ఎమ్మెల్యే, సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ అన్నారు. శనివారం చేబ్రోలు మండలం సుద్ధపల్లి గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు బత్తుల వెంటేష్, బత్తుల పెద్దరంగా, నారిశెట్టి రాఘవరావు తదితరులు నరేంద్ర కుమార్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. అలాగే చింతలపూడి గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు చిగురుపాటి సుబ్బారావు, అయన అనుచరులు తెలుగు దేశం పార్టీలో చేరారు. మాచవరం గ్రామానికి చెందిన బత్తుల కుమార్‌బాబు, వేపూరి మధుబాబు, వీర్నపు నాగరాజు, మిక్కిలి సాంబశివరావు, కట్టుపల్లి యాకోబు, వడ్రాణం రామారావు తదితరులు టీడీపీలో నరేంద్ర కుమార్ సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా నరేంద్ర కుమార్ మాట్లాడుతూ ఐదేళ్ల వైసీపీ అరాచక పాలనతో ప్రజలు విసుగు చెందారన్నారు. రానున్న ఎన్నికలో రాష్ట్ర భవిష్యత్తు కోసం కూటమి విజయానికి పాటుపడాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



వీరనాయకునిపాలెంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ధూళిపాళ్ళ నాగసాయి వైదీప్తి

చంద్రబాబుతోనే రాష్ట్ర భవిష్యత్తు

● ధూళిపాళ్ళ నాగసాయి వైదీప్తి

చేబ్రోలు, మే 4: చంద్రబాబుతోనే రాష్ట్రానికి భవిష్యత్తు ఉందని ధూళిపాళ్ళ నాగసాయి వైదీప్తి అన్నారు. మండల పరిధిలోని వీరనాయకునిపాలెంలో శనివారం కూటమి అభ్యర్థుల విజయానికి వైదీప్తి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రజలను కలుసుకుని మ్యానిఫెస్టో కరపత్రాలను పంచిపెట్టారు. కూటమి అభ్యర్థులైన ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్‌ను ఎమ్మెల్యేగా, డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్‌ను ఎంపీగా గెలిపించాలని విజ్ఞప్తిచేశారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కుల, మత, రాజకీయాలకు అతీతంగా అందరికీ మేలు చేస్తా

● ఎన్నికల పర్యటనలో నాదెండ్ల మనోహర్

తెనాలి రూరల్, మే 4: కుల, మత, రాజకీయాలకు అతీతంగా ప్రజలందరికీ మంచి జరిగేలా పాలన సాగిస్తామని జనసేన పీఏసీ చైర్మన్, కూటమి తెనాలి ఎమ్మెల్యే అభ్యర్థి నాదెండ్ల మనోహర్ అన్నారు. తెలుగుజన చైతన్య పాదయాత్రలో భాగంగా మనోహర్ పట్టణంలోని 32వ వార్డు ఎడ్ల లింగయ్య కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడప గడపకు తిరుగుతూ వార్డు ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి యోగక్షేమాలను విచారించారు. ఎడ్ల లింగయ్య కాలనీలో వైసీపీ ఐదేళ్లపాలనలో జరిగిన అభివృద్ధి ఏమీ లేదని శానిటేషన్ కూడా సక్రమంగా చేయడంలేదని, దోమలు వృద్ధి చెంది అనారోగ్య సమస్యలతో సతమతమయ్యే పసరిస్థితి నెలకొందన్నారు. రాజకీయ కక్షతో పింఛన్లు, రేషన్ కార్డులు, ఇతర సంక్షేమ పథకాలను సైతం తొలగించారని పలువురు వార్డుప్రజలు ఆరోపిస్తూ మనోహర్ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం మనోహర్ మాట్లాడుతూ యడ్ల లింగయ్య కాలనీ నిర్మాణానికి తాను చేసిన కృషిని ప్రజలు ఇప్పటికీ గుర్తుపెట్టుకుని ఘన స్వాగతం పలకడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. కాలనీలో ప్రజలు ప్రశాంత జీవనం గడిపేలా ఆ నాడు తాను అధికారంలో ఉండగా పక్కా ఇల్లు కట్టించి వారికి అండగా నిలిచారని వైసీపీ ప్రభుత్వం కనీసం శానిటేషన్ పనులు కూడా విధిగా చేపట్టకపోవడంపై ఆవేధన వ్యక్తం చేశారు. మరికొందరు మహిళలు తాము కూలీలమైనా పిల్లలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దుకున్నామని కాని వారికి ఉద్యోగాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారని కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే కాలనీలో మౌలిక సదుపాయాలు, హెల్త్ క్యాంపులు కూడా నిర్వహించడంతోపాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేలా చర్యలు చేపడతామని మనోహర్ తెలిపారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తున్న మనోహర్‌ను గాజుగ్లాసు గుర్తుపై, ఎంపీగా పోటీచేస్తున్న డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్‌ను సైకిల్ గుర్తుపై ఓటువేసి అభివృద్ధి, సంక్షేమానికి పట్టం కట్టాలని మనోహర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తొలుత వార్డు పర్యటనకు వస్తున్న మనోహర్‌ను ఆ వార్డు మహిళలు దిష్టి తీసి ముందుకు నడపగా కూటమి నాయకులు మనోహర్‌ను దుశాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నాదెండ్ల మిథుల్ ప్రచారం

కొల్లిపర, మే 4 : కూటమి అభ్యర్థులను గెలిపించాలని కూటమి పార్టీల తెనాలి ఎమ్మెల్యే అభ్యర్థి నాదెండ్ల మనోహర్ కుమారుడు మిథుల్ అన్నారు. శనివారం మండల పరిధిలోని తూములూరులో ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి నాదెండ్ల మనోహర్, ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్‌ల గెలుపు కోసం ఆ పార్టీ శ్రేణులతో కలిసి మిథుల్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న మనోహర్‌కు గాజుగ్లాసు గుర్తుపై, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పెమ్మసాని చంద్రశేఖర్‌కు సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు యర్రు వెంకయ్యనాయుడు, కట్టా శ్రీహరిరెడ్డి, కొల్లి కోటిరెడ్డి, దివ్వెల ఏడుకొండలు, పాలడుగు జోగేంద్ర, కొండా కిశోర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



తూములూరులో ప్రచారం నిర్వహిస్తున్న నాదెండ్ల మనోహర్ కుమారుడు మిథుల్

చెంచుపేటలో...

తెనాలి, రూరల్ మే 4: రానున్న ఎన్నికల్లో కూటమి పార్టీల అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ నాదెండ్ల మనోహర్ కుమారుడు మిథుల్ ఉమ్మడి పార్టీ శ్రేణులతో కలిసి ప్రచారం నిర్వహించారు. శనివారం పట్టణంలోని చెంచుపేటలో ఉమ్మడి పార్టీ శ్రేణులతో కలిసి ఆ ప్రాంత వాసులకు గాజుగ్లాసు చూపుతూ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తున్న నాదెండ్ల మనోహర్‌ను గాజు గ్లాసు గుర్తుపై ఓటువేసి గెలిపించాలని కోరారు. ఎంపీ అభ్యర్థిగా పోటీచేస్తున్న డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్‌ను సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. తెనాలి ప్రాంతాన్ని ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా అభివృద్ధి చేయగలిగిన నాయకుడు మనోహర్, చంద్రశేఖర్‌లని చెప్పారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ ప్రలోభాలకు లొంగకుండా అభివృద్ధి, సంక్షేమం అందించే ఉమ్మడి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రావి సూర్యకిరణ్ తేజ, కోగంటి వెంకటేశ్వరరావు, పరుచూరి ప్రసాద్, రావిపాటి శ్రీను, షేక్ ఇస్మాయిల్, రావి సుబ్బారావు, చౌదరి తదితరులు పాల్గొన్నారు.



వార్డు పర్యటనలో వృద్ధురాలి సమస్యలు తెలుసుకుంటున్న నాదెండ్ల మనోహర్